ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శుక్రవారం | 31-01- 2025 సంపుటి: 15 ,సంచిక: 302 నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

## బడ్జెట్‌పై మధ్య తరగతి
# గంపెడాశలు



- బడ్జెట్2025-26
- నిర్మలమ్మ మురిపిస్తారా? మాయ చేస్తారా?
- పన్ను పోటు తగ్గితేనే జీడీపీకి ఊతం

న్యూఢిల్లీ : కేంద్ర బడ్జెట్ దగ్గర పడుతోంది. శనివారమే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎనిమిదోసారి కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంట్‌లో సమర్పించబోతున్నారు. ధరల పోటుతో మధ్య తరగతి ఆదాయాలు కుంగిపోతున్నాయి. ధరలు పెరిగినంత వేగంగా ప్రజల ఆదాయాలు పెరగడం లేదు. ఐటీతో సహా అనేక రంగాల్లో ఉద్యోగ నియామకాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఈ నేపథ్యంలో శనివారం కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టే సుమారు రూ.50 లక్షల కోట్ల బడ్జెట్ ఎలా ఉండే అవకాశం ఉంది? ఎలా ఉంటే బాగుంటుంది? పారిశ్రామిక, వాణిజ్య వర్గాలు, వ్యక్తిగత ఆదాయ పన్ను చెల్లింపుదారుల కోరికల చిట్టాపై ఒక లుక్కేద్దాం.

దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన మధ్య తరగతి చితికిపోతోంది. ఖర్చులు ఎంత తగ్గించుకున్నా, వీరి ఆర్థిక భారం తీరడం లేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు త్రైమాసిక జీడీపీ వృద్ధి రేటూ గణనీయంగా తగ్గింది. గత ఏడు త్రైమాసికాల్లో ఎన్నడూ లేని విధంగా 5.4 శాతానికి పడిపోయింది. దీంతో ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) మొత్తానికి జీడీపీ వృద్ధి రేటు 6 శాతం మించడం కూడా కష్టంగానే కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను శనివారం కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్, ఆమె టీమ్ ప్రవేశపెట్టే రూ.50 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్‌పై అటు మధ్య తరగతితో పాటు పారిశ్రామిక, వాణిజ్య వర్గాలూ గంపెడాశలు పెట్టుకున్నాయి.

**పన్ను మినహాయింపు పరిమితి పెంచాలి**

గత ఏడాది ప్రవేశపెట్టిన కొత్త ఆదాయ పన్ను విధానం కింద రూ.3 లక్షల వార్షికాదాయం వరకు పన్ను పోటు లేదు. అదే పాత విధానాన్ని ఎంచుకుంటే ఈ పరిమితి రూ.2.5 లక్షలు మాత్రమే. దీన్ని 2014లో నిర్ణయించారు. గత ఐదేళ్లలో ధరల సెగ ఏటా సగటున 5.7 శాతం చొప్పున పెరిగింది. ఈ లెక్కన చూస్తే ఎప్పుడో 2014లో నిర్ణయించిన రూ.2.5 లక్షల విలువ ప్రస్తుతం రూ.1.4 లక్షలు మాత్రమే. 2014 నాటి జీవన ప్రమాణాలతో నివసించాలంటే వచ్చే బడ్జెట్‌లో అయినా కేంద్ర ఆర్థిక మంత్రి ఈ పరిమితిని రూ.5.7 లక్షలకు పెంచాలి. దీనికితోడు ప్రస్తుతం రూ.15 లక్షలకు మించిన

తరువాయి 2వ పేజీలో...

## పథకాలపై బీఆర్ఎస్‌ది
# తప్పుడు ప్రచారం

- ఇంత మంచి పాలన నేనింత వరకు చూడలేదు
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి


హైదరాబాద్, జనవరి 30 (ప్రజాకలం ప్రతినిధి): "నా 30 ఏళ్ల రాజకీయ అనుభవంతో చెబుతున్నా... ఇంతకంటే మంచి పాలన నేనింత వరకు చూడలేదు. ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలు అందరికీ అందేలా చూస్తాం. పథకాలపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోంది" అని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. అమల్లో ఉన్న పథకాలేవీ ఆగే ప్రసక్తే లేదని, బీఆర్ఎస్ తప్పుడు ప్రచారంతో ఎవరూ ఆందోళన చెందరాదని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నీటిపారుదలశాఖ అ?ధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. కాగా, ఎస్సీ వర్గీకరణ కాంగ్రెస్ మూల సిద్ధాంతమని, తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కచ్చితంగా చేస్తుందని ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విషయంలో మంద కృష్ణమాదిగ ఎలాంటి ఆందోళన చేయొద్దని సూచించారు. ఈ మేరకు గురువారం సంపత్‌కుమార్ గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడారు. కమిటీల పేరుతో బీఆర్ఎస్ చేసే శవ రాజకీయాలకు రైతాంగం మోసపోయే పరిస్థితిలో లేదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. నేడు ఇందిరమ్మ రాజ్యంలో దేశ చరిత్రలోనే నిలిచిపోయేలా ఏకకాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2లక్షల రుణమాఫీ చేసిందన్నారు. తన ప్యాలెస్ నుంచి సీఎం



రేవంత్ పాలన చేస్తున్నారనే బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామరామ్మోహన్ రెడ్డి విమర్శించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్, సీఎం నివాసం నుంచి సమీక్ష చేస్తే తప్పేమిటని ఓ ప్రకటనలో ఆయన ప్రశ్నించారు. గతంలో ఉన్న ఐఏఎస్ అధికారుల నివాస సముదాయాలను కూల్చి కేసీఆర్ ప్యాలెస్ కట్టుకున్నారని, ప్యాలెస్ సీఎం ఎవరు? అంటే ప్రజలందరికీ తెలుసన్నారు. కాంగ్రెస్ హామీలు అమలు చేయలేదని బీఆర్ఎస్ నాయకులు ధర్నాకు పిలుపునివ్వడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా తప్పుడు ప్రచారం ప్రజలకు తెలిసిపోయిందని టీపీసీసీ సోషల్ మీడియా కన్వీనర్ మన్నేసతీశ్ పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఉప ఎన్నికలపై
# కౌంటర్ దాఖలు చేస్తాం

**హైకోర్టుకు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వం - పాత పిటిషన్‌పై విచారణ**




హైదరాబాద్, జనవరి 30 : వివిధ కారణాలతో ఖాళీగా ఉన్న జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచి, వార్డు సభ్యుల పదవులకు ఉపఎన్నికలు నిర్వహించే అంశంపై కౌంటర్ దాఖలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. ఖాళీగా ఉన్న స్థానిక సంస్థల పదవులకు పంచాయతీరాజ్ శాఖ ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం లేదని పేర్కొంటూ 2023 మార్చి 6న హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. తాజాగా ఈ పిటిషన్ తాత్కాలిక చీఫ్ జస్టిస్ ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. కౌంటర్ దాఖలు చేయడానికి పంచాయతీరాజ్ శాఖ తరఫు న్యాయవాది మరో మూడువారాలు సమయం ఇవ్వాలని కోరారు. దీంతో విచారణ మార్చి 5కు వాయిదా పడింది. మొత్తం స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు తీరిపోవడంతో ప్రస్తుతం ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుండటం గమనార్హం. రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగాల్సి ఉంది.

# కేరళ లిక్కర్ స్కామ్‌లో.. కవిత!

**ఒయాసిస్ కంపెనీకి లైసెన్స్ జారీలో ఆమె పాత్ర - కేరళ ప్రభుత్వ పెద్దలతో కవిత సంప్రదింపులు**
**పినరయి విజయన్ ఏకపక్ష నిర్ణయం - విపక్ష నేత సతీశన్ ఆరోపణ.. ఖండించిన కవిత**

మలప్పురం, జనవరి 30: ఢిల్లీ మాదిరిగా కేరళలోనూ లిక్కర్ స్కామ్ జరిగిందని.. దీని వెనక తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక పాత్ర పోషించారని అసెంబ్లీలో విపక్ష కాంగ్రెస్ నేత వీడీ సతీశన్ ఆరోపించారు. గురువారం ఆయన మలప్పురంలోని ఎడవన్నలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలు వివరాలను వెల్లడించారు. 2023లో ఈ కుంభకోణం జరిగిందని పేర్కొన్నారు. "అప్పట్లో పాలక్కడ్‌లోని ఎలపల్లి పంచాయతీలో ఒయాసిస్ కమర్షియల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పేరిట భూములను కొనుగోలు చేశారు. అనూహ్యంగా ఆ తర్వాత మద్యం విధానంలో సవరణలు చేసి, ఆ కంపెనీకి మద్యం తయారీ లైసెన్స్ ఇచ్చారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి పినరయి విజయన్, ఎక్సైజ్ మంత్రి ఎంబీ రాజేశ్ ఏ శాఖను సంప్రదించకుండా ఏకపక్షంగా అనుమతులిచ్చారు. ఈ వ్యవహారాన్ని నడిపించింది కల్వకుంట్ల కవిత. ఆమె కేరళకు వచ్చి, ప్రభుత్వ పెద్దలతో మంతనాలు జరిపారు" అని ఆయన వివరించారు. తమ ఆరోపణలకు క్యాబినెట్ నోటే ఆధారమని చెప్పారు. తాము మీడియాకు విడుదల చేసిన కేబినెట్ నోట్ నకిలీది అని మంత్రి ఖండించలేదని గుర్తు చేశారు. ఒయాసిస్ కోసం మద్యం పాలసీని సవరించారని, ఆ తర్వాత దుకాణాల కేటాయింపు విషయాలు కూడా ఎవరికీ తెలియదని ప్రతిపక్షాలు మండిపడుతున్న విషయాన్ని ప్రస్తావించారు. ఒయాసిస్ కంపెనీకి లైసెన్స్ వచ్చిన విషయం పాలక్కడ్‌లోని డిస్టిలరీలకు కూడా తెలియదన్నారు. 2023 పాలసీని ఆమోదించిన వెంటనే.. ఒయాసిస్ కంపెనీకి మద్యం తయారీ



యూనిట్ నిర్వహణకు అనుమతులు లభించాయన్నారు. ఈ వ్యవహారంలో కవిత పాత్ర, ఆమె కేరళలో ఎక్కడ బస చేశారు? అనే వివరాలను పరిశోధించాల్సి ఉందన్నారు.


**కంపెనీపై పంజాబ్‌లో కేసులు!**

మధ్యప్రదేశ్, పంజాబ్ కేంద్రాలుగా ఒయాసిస్ కంపెనీ కార్యకలాపాలను నిర్వహిస్తున్నట్లు సతీశన్ తెలిపారు. పంజాబ్‌లో భూగర్భ జలాలను కలుషితం చేస్తోందంటూ ఆ కంపెనీపై కేసులున్నట్లు చెప్పారు. తాను చేస్తున్న ఆరోపణలపై కంపెనీ నుంచి ప్రతిస్పందన లేదని, మంత్రి రాజేశ్ కంపెనీ ప్రతినిధి మాదిరిగా ప్రకటనలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. "నేను ఎంపీగా ఉన్నప్పుడు పాలక్కడ్‌లో నీటి కొరత కారణంగా ఎన్నో ప్రాజెక్టులను వదులుకోవాల్సి వచ్చింది. అలాంటిది 8 కోట్ల లీటర్ల నీటిని వినియోగించే ఒయాసిసకు ఎలా అనుమతి నిచ్చారు?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. కాగా.. సతీశన్ చేసిన ఆరోపణలను ఎమ్మెల్సీ కవిత తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ నీచ రాజకీయాలకు ఈ ఆరోపణలు నిదర్శనమని మండిపడ్డారు. దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తేల్చిచెప్పారు.

# వచ్చే నెల సూర్యాపేటకు రాహుల్

**దేశంలో కుల గణన చరిత్రాత్మకం - రెండు రోజుల్లో ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు**
**హైదరాబాద్‌లో పార్టీ బలోపేతంపై దృష్టి: మహేశ్‌గౌడ్**

హైదరాబాద్, జనవరి 30 (ప్రజాకలం ప్రతినిధి): ఏఐసీసీ పిలుపు మేరకు జైబాపు.. జైభీం.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి రెండో వారంలో సూర్యాపేట జిల్లాలో సంవిధాన్ బచావో ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించనున్నామని, ఇందులో రాహుల్‌గాంధీ పాల్గొంటారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. గాంధీభవన్‌లో గురువారం విలేకరుల ఇష్టాగోష్ఠిలో మహేషకుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో నిర్వహించిన కుల గణన సర్వే.. స్వతంత్ర భారతదేశంలోనే చరిత్రాత్మకమని అభివర్ణించారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు కులగణనను అడ్డుకోవాలని చూసినా విజయవంతంగా పూర్తి చేసినట్టు తెలిపారు. ఫిబ్రవరి 5న కులగణన నివేదిక మంత్రి మండలికి అందనుందని చెప్పారు. రిజర్వేషన్ పెంపుపై క్యాబినెట్‌లో చర్చించిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం



నిర్ణయం తీసుకుంటుందన్నారు. రాజధాని హైదరాబాద్‌లో కాంగ్రెస్ బలోపేతంపై దృష్టి సారించినట్టు చెప్పారు. జీహెచ్ఎంసీలో అత్యధిక సీట్లు గెలిచి.. మేయర్ పీఠం కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ సమావేశం సందర్భంగా బీజేపీ కార్పొరేటర్లు భిక్షాటన చేస్తూ నిరసన తెలపడం విడ్డూరమన్నారు. రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి తెచ్చిన నిధులు ఎన్ని?.. ప్రాజెక్టులు ఎన్ని? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ మాదిరిగా హామీలు అమలు చేయకుండా వదిలి వేయమని, ఆలస్యమైనా ఒక్కొక్కటీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి ముగ్గురి పేర్లతో అధిష్ఠానానికి నివేదిక పంపామని, రెండు, మూడు రోజుల్లోనే అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు. సమయాన్ని దృష్టిలో పెట్టుకొని కమాండ్ కంట్రోల్ సెంటర్, సొంత నివాసంలో సీఎం సమీక్షలు చేస్తున్నారని, ఇందులో తప్పేం ఉందని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు, మంత్రుల అధికారిక నివాసంలో సీఎం, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ఖర్గే ఫోటోలు పెట్టుకోవాలని సూచిస్తున్నట్టు తెలిపారు. వైఎసఆర్‌కు ఉన్నంత మంది అభిమానులు మరెవ్వరికీ ఉండరన్నారు. పదేళ్లలో కేసీఆర్ చేసిన రుణమాఫీ సొమ్ము ఎంత? రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేసిన రుణమాఫీ సొమ్ము ఎంత? తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. రాజకీయ అస్థిత్వం కోసమే కేటీఆర్, హరీశ్‌రావు, కవిత విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్
# అభ్యర్థిగా నరేందర్‌రెడ్డి?

- జీవన్‌రెడ్డి పోటీలో లేరన్న మంత్రి శ్రీధర్‌బాబు
- ఒకటి రెండురోజుల్లో అభ్యర్థిని ప్రకటించే అవకాశం

కరీంనగర్, జనవరి 30 : కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డిని అభ్యర్థిగా నిలపాలని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఒకటి రెండురోజుల్లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి అధికారికంగా అభ్యర్థిని ప్రకటించే అవకాశమున్నట్టు తెలిసింది. గురువారం కరీంనగర్‌లో మంత్రి దుద్దిళ్ల శ్రీదర్‌బాబు మీడియాతో మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సిటింగ్ ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి పోటీ చేయడంలేదని, అభ్యర్థి ఎవరనేది ఒకటి రెండు రోజుల్లో ప్రకటిస్తామన్నారు. టీపీసీసీ నుంచి ఈ స్థానానికి జీవన్‌రెడ్డి పేరునే పంపారు. జీవన్‌రెడ్డి తాను పోటీలో ఉండబోనని ఏఐసీసీకి తెలిపారని శ్రీధర్‌బాబు పేర్కొనడంతో నరేందర్‌రెడ్డి అభ్యర్థిత్వానికి లైన్‌క్లియర్ అయినట్లు భావిస్తున్నారు. జీవన్‌రెడ్డిపై ఉన్న గౌరవభావంతోనే ఆయన పేరును టీపీసీసీ... ఏఐసీసీకి పంపింది. అభ్యర్థిత్వం విషయంలో నరేందర్‌రెడ్డి, ప్రసన్న హరికృష్ణ పేర్లను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో సమాచారాన్ని సేకరించి ఈ నియోజకవర్గ పరిధిలోకి వచ్చే 42 అసెంబ్లీ స్థానాల్లో పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, పార్టీ ఎంపీల అభిప్రాయాలు తీసుకుని నరేందర్‌రెడ్డి పేరును ఖరారు చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 3.47 లక్షల ఓట్లు నమోదు కాగా అందులో సగానికిపైగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందినవే. దీంతో ఈ జిల్లావాసినే అభ్యర్థిగా నిలిపితే గెలుపు సాధించవచ్చని పార్టీ భావిస్తున్నట్లు సమాచారం. నరేందర్‌రెడ్డి అందరి కన్నా ఎక్కువ ఓట్లు నమోదు చేయించుకు



న్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని నరేందర్‌రెడ్డి ఇప్పటికే రెండుసార్లు కలిశారు. జిల్లాలో పలు సమావేశాల్లో నరేందర్‌రెడ్డి కాంగ్రెస్ నేతలతో కలిసి వేదిక పంచుకోవడంతో ఆయన అభ్యర్థిత్వం ఖరారైనట్లేనని భావిస్తున్నారు.

**బీఆర్ఎస్ అభ్యర్థిగా సర్దార్ రవీందర్‌సింగ్?**

కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా కరీంనగర్ మాజీ మేయర్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్‌ను నిలపాలని ఆ పార్టీ అధినేత కేసీఆర్ భావిస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ అభ్యర్థి పేరు వెల్లడి కాగానే తమ అభ్యర్థిని ప్రకటించాలని బీఆర్ఎస్ నాయకత్వం వేచిచూస్తున్నట్టు సమాచారం.

## బడ్జెట్‌పై మధ్య తరగతి

# గంపెడాశలు

మొదటి పేజీ తరువాయి...

వార్షికాదాయం ఉన్న వారు 30 శాతం పన్ను శ్లాబులోకి వస్తున్నారు. కనీసం వచ్చే బడ్జెట్‌లో అయినా ఆర్థిక మంత్రి ఈ శ్లాబులోకి వచ్చే వార్షిక ఆదాయ పరిమితిని రూ.20 లక్షలకు పెంచాలని కోరుతున్నారు.

**పొదుపు ఖాతా వడ్డీ పరిమితి పెంచాలి**

ప్రస్తుతం బ్యాంకు పొదుపు ఖాతాలోని మొత్తాలపై వచ్చే వార్షిక వడ్డీ రూ.10,000 మించితే పన్ను పోటు తప్పదు. ఈ మొత్తాన్ని 2013లో నిర్ణయించారు. ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే ప్రస్తుతం దీని విలువ రూ.5,000 మాత్రమే. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ పరిమితిని కనీసం రూ.20,000కైనా పెంచాలని వ్యక్తిగత ఆదాయ పన్ను చెల్లింపుదారులు కోరుతున్నారు. దీనికి తోడు ప్రజల్లో దీర్ఘకాలిక పొదుపును ప్రోత్సహించేందుకు మూడేళ్లకు మించిన కాలపరిమితి ఉండే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వచ్చే వడ్డీ ఆదాయాన్ని దీర్ఘకాలిక మూలధన లాభాల కింద పరిగణించి 12.5 శాతం, అంత కంటే తక్కువ కాలపరిమితి ఉండే డిపాజిట్లపై వచ్చే వడ్డీ ఆదాయంపై ఆయా వ్యక్తుల ఆదాయ శ్లాబుల ప్రకారం పన్ను పోటు ఉండాలని ట్యాక్స్ నిపుణులు సూచిస్తున్నారు.

**80 సీ పరిమితి చాలదు**

మధ్య తరగతి ప్రజలు, వేతన జీవులకు ప్రధాన ఊరట ఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోని సెక్షన్ 80సీ కింద లభించే మినహాయింపులే. ప్రస్తుతం పాత పన్ను విధానాన్ని ఎంచుకునే వారికి ఈ సెక్షన్ కింద వివిధ ఖర్చులు, పెట్టుబడులకు రూ.1.5 లక్షల వరకు మినహాయింపు ఇస్తున్నారు. ఈ మొత్తాన్ని కూడా ఎప్పుడో 2015లో సవరించారు. ప్రస్తుత ధరల ప్రకారం చూస్తే ఇది కనీసం రూ.2.5 లక్షల నుంచి రూ.3 లక్షలైనా ఉండాలని మధ్య తరగతి పన్ను చెల్లింపుదారులు కోరుతున్నారు. దీనికి తోడు ఈ సెక్షన్ కింద మరో సబ్ సెక్షన్ చేర్చి పిల్లల చదువుల కోసం చెల్లించే ట్యూషన్ ఫీజుపై రూ.50,000 వరకు, గృహ రుణాలపై చెల్లించే అసలుకు రూ.50,000 వరకు ప్రత్యేక మినహాయింపు ఇవ్వాలని మధ్య తరగతి ప్రజానీకం కోరుతోంది.

**రియల్టీ పరిశ్రమ**

ప్రస్తుతం దేశంలో రియల్టీ పరిశ్రమ పరిస్థితి కూడా ఏమంత బాగోలేదు. రూ.కోటి కంటే ఎక్కువ ధర ఉండే లగ్జరీ నివాసాలకు తప్ప, మిగతా వాటికి పెద్దగా గిరాకీ లేదు. నిజానికి గత ఏడాది దేశంలోని తొమ్మిది ప్రధాన నగరాల్లో రూ.కోటి కంటే తక్కువ ధర ఉండే నివాస గృహాల అమ్మకాలు 36 శాతం పడిపోయాయి. హైదరాబాద్‌లో అయితే ఈ పతనం మరింత ఎక్కువగా 69 శాతం వరకు ఉంది. ఆదాయాలు పడిపోవటం, ఇళ్ల ధరలు పెరగడమే ఇందుకు ప్రధాన కారణం. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని అయినా కనీసం బడ్జెట్‌లో తమ గోడు పట్టించుకోవాలని స్థిరాస్తి రంగం కోరుతోంది. ఎప్పటి నుంచో కోరుతున్న మౌలిక పరిశ్రమ హోదా, ఇళ్ల కొనుగోలుదారులకు మరిన్ని పన్ను రాయితీలు, మినహాయింపులు ఇవ్వాలని ఆర్థిక మంత్రిని కోరుతోంది.

**నేడు ఆర్థిక సర్వే**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం 2024-25 ఆర్థిక సర్వేను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. ఏటా కేంద్ర బడ్జెట్‌కు ముందు రోజు ఆర్థిక మంత్రి ఈ సర్వేను పార్లమెంట్‌కు సమర్పించటం ఆనవాయితీ. ఈ సర్వేను కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనలకు సూచికగా భావిస్తారు. డాలర్‌తో రూపాయి మారకం రేటు పడిపోవటం, జీడీపీ వృద్ధి రేటు, డిమాండ్ మందగించిన నేపథ్యంలో శుక్రవారం ప్రవేశపెట్టే ఆర్థిక సర్వేకు మరింత ప్రాధాన్యత ఏర్పడింది.

**బీమా ప్రీమియం**

ప్రస్తుతం పాత పన్ను చెల్లింపు విధానాన్ని ఎంచుకునే 60 ఏళ్ల లోపు వ్యక్తిగత ఐటీ చెల్లింపుదారులకు ఏటా ఆరోగ్య బీమా కోసం చెల్లించే ప్రీమియంపై రూ.25,000 వరకే ఆదాయ పన్ను మినహాయింపు లభిస్తోంది. సీనియర్ సిటిజన్లు తమ ఆదాయాల నుంచి చెల్లిస్తే రూ.50,000 వరకు, అదే వారి పిల్లలు చెల్లిస్తే రూ.75,000 వరకు పన్ను మినహాయింపు లభిస్తోంది. ప్రస్తుత ధరల సెగ ప్రకారం చూస్తే ఇది ఏ మాత్రం చాలదు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యక్తిగత ఆరోగ్య బీమా ప్రీమియం మినహాయింపు పరిమితిని రూ.50,000కు, సీనియర్ సిటిజన్లు చెల్లించే ప్రీమియం మినహాయింపు పరిమితిని రూ.75,000కు, తల్లిదండ్రులైన సీనియర్ సిటిజన్ల ఆరోగ్య బీమా కోసం వారి పిల్లలు చెల్లించే ప్రీమియం పరిమితిని రూ.లక్షకు పెంచాలనే డిమాండ్ వినిపిస్తోంది.

**పారిశ్రామిక రంగం కోరికల చిట్టా**

ద్రవ్యలోటును కట్టడి చేస్తూనే జీడీపీ వృద్ధి రేటు పెంపు, ఉపాధి కల్పన, డిమాండ్ పెంపు చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని పరిశ్రమ వర్గాలు కోరుతున్నాయి. ముఖ్యంగా ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని రూ.5 లక్షలకు పెంచి కీలకమైన మధ్య తరగతి చేతిలో మిగులు ఆదాయం పెంచాలని కోరింది. లేకపోతే వినియోగ ఆధారితమైన మన ఆర్థిక వ్యవస్థ జీడీపీ వృద్ధి రేటు గాడినపడటం కష్టమని స్పష్టం చేసింది. సెప్టెంబరు త్రైమాసికంలో జీడీపీ వృద్ధి రేటు 7 త్రైమాసికాల కనిష్ఠ స్థాయికి పడిపోవటానికి వినియోగ డిమాండ్ నీరసించటమే ప్రధాన కారణమనే విషయాన్ని పారిశ్రామిక వర్గాలు గుర్తు చేస్తున్నాయి. మరోవైపు చైనా నుంచి చౌకగా వచ్చిపడుతున్న దిగుమతులను కట్టడి చేయాలని కోరింది.

## బిఆర్ఎస్ ప్రభుత్వం లో రైతు ఆత్మహత్యలు లేవు : మాజీ ఎమ్మెల్యే చల్లా



హనుమకొండ జనవరి 30 ప్రజా కలం ప్రతినిధి

సంగెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతు ఆత్మహత్యలు లేవని కాంగ్రెస్ అదికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే సుమారు 420 మందికి పైగా రైతు ఆత్మహత్యలు జరిగాయని రైతులకు భరోసా కల్పించాలనే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. సంగెం మండలంలోని పల్లారుగూడ గ్రామంలో అప్పుల భాదతో ఆత్మహత్య చేసుకున్న రైతు బానోతు తిరుపతి కుటుంబాన్ని నేడు కమిటీ సభ్యులు,మాజీ మంత్రి తన్నీరు హరీష్ పర్యటన జరిగితే మండలంలో కాంగ్రెస్ కనుమరుగు అవుతుందని బయపడి పొలిసు అధికారులపై ఒత్తిడి తెచ్చి పర్యటనకు ఎన్నికలకోడ్ అనే సాకుతో అనుమతి నిరాకరించారని

రైతులకు భరోసా కల్పించేందుకు ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని కుట్రలు చేసి రద్దు చేసిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిది దిక్కుమాలిన చర్య అని మీరు ఎన్నికల్లో ప్రజలకు ఇస్తానన్న హామీలు ఎక్కడా అని అడిగితేనే కాంగ్రెస్ నాయకులు ఉలిక్కి పడుతున్నారని ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేక,బిఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ఆధరణ చూసి కాంగ్రెస్ కు భయం పట్టుకుందని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి దేశంలోనే ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమానికి కృషి చేసిన ఘనత కేసీఆర్ ది రైతాంగానికి ఒక కొత్త ఒరవడి తెచ్చి రైతన్నలకు దన్నుగా నిలిచారు కేసీఆర్

రైతుభీమా,రైతుబంధు,పంటపెట్టుబడి,అందుబాటులో ఎరువులు,నకిలీ విత్తనాలను అరికట్టి,నాణ్యమైన 24 గంటల ఉచిత విధ్యుత్ ఇచ్చి,పండిన పంటలకు మద్దతు ధర కేటాయించి కొనుగోలుచేసిన ఘనత దేశంలోనే కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వానిదని

కేసీఆర్ లాంటి మహోన్నతమైన వ్యక్తిని నీ ఆనవాళ్లు లేకుండా చేస్తా అన్న రేవంత్ రెడ్డి ఆనవాళ్లే లేకుండా అయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయి.రాష్ట్ర ప్రజలు అదే పనిలో ఉన్నారన్నారు.

దేశానికె వెన్నుముక రైతులు నేడు అదే రైతుల నడ్డి విరిచి మోసం చేసింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు జరగున్న మీటింగ్ లు ఆపొచ్చు..బిఆర్ఎస్ పార్టీ రైతులపక్షాన పోరాటం చేస్తూనే ఉంటదని మీ కుట్రలకు భయపడేవారు ఎవరులేరిక్కడ..ఇదే మీటింగ్ నిర్వహించేందుకు కోర్టును ఆశ్రయించి పరిమిషన్ తెచ్చి ఫిబ్రవరి ఒకటిన సమావేశం నిర్వహిస్తాం..రైతులకు భరోసా కల్పిస్తాం..నీ ప్రభుత్వానికి నీ అధికారులు,పోలీసులు సహకరిస్తారు కావొచ్చు..కానీ మాకు ప్రజల మద్దతుంది.ప్రజలంతా మావైపే ఉన్నారు.అది గుర్తుంచుకోండి.ప్రజలు అంతా గమనిస్తున్నారు.మీరు ఇచ్చిన 420 దొంగ హామీలు.. చేస్తున్న మోసాలు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరు పాల్గొన్నారు.

## డయల్ 100 ద్వారా వచ్చే ఫిర్యాదులపై

# వేగంగా స్పందించాలి

### - ఆర్గనైజన్, హెూంగార్డ్స్ అడిషినల్ డీజీపీ స్వాతి లాక్రా




హనుమకొండ జనవరి 30 ప్రజా కలం ప్రతినిధి

డయల్ 100 నుండి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు,సిబ్బంది తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని ఆర్గనైజన్,హెూంగార్డ్స్ అడిషినల్ డీజీపీ అధికారులకు సూచించారు. వార్షిక తనీఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ తనీఖీకై ఈ రోజు ఉదయం పోలీస్ అతిథి గృహానికి చేరుకున్న అడిషినల్ డీజీపీకి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు గౌరవవందనం చేసారు. ఈ తనీఖీలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ అధికారులతో సమావేశమయిన అడిషినల్ డీజీపీ ముందుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగం పనీతీరును,శాంతి భద్రత నియంత్రయణలో భాగంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అడిషినల్ డీజీపీ వివరించారు.ఈ సందర్బంగా పోలీస్ డీజీపీ మాట్లాడుతూ మహిళలకు సంబంధించి ఫిర్యాదులకు అధిక ప్రధాన్యత ఇవ్వాల్సి వుంటుందని, మహిళ రక్షణకై ఏర్పాటయిన షీ టీం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు,షీ టీంలో ఇచ్చే ఫిర్యాదుల విషయం అధికారులు సున్నితం వ్యహహరించాల్సి వుంటుందని. బాధితులకు న్యాయం కల్పించడంతో పాటు నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తప్పక కేసు నమోదు చేయాలని,రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని,స్టేషన్ అధికారులకు భరోసా కేంద్రం పనితీరు తెలిసే విధంగా భరోసా కేంద్రాన్ని సందర్శించి కేంద్రం కార్యాకలపాలను తెలుసుకోవాలని, ప్రధానంగా విద్యార్థుల్లో ట్రాఫిక్, మత్తుపదార్థాలు,సైబర్ నేరాలు, ర్యాగింగ్‌లపై అవగాహన కల్పించేందుకు ప్రతి కళాశాల్లో సేఫ్టీ వుమెన్,యాంటీ డ్రగ్స్,స్టేఫ్టీ ట్రాఫిక్,యాంటీ ర్యాగింగ్ క్లబ్స్‌ను ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, వీటీపై పోలీస్ జాగృతి కళాబృందం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించాలని,బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలకోసం నిరంతరం తనీఖీలు కోనసాగించాలని అడిషినల్ డీజీపీ తెలిపారు. అనంతరం కమినరేట్ కార్యాలయములోని డాగ్ స్కాడ్, ఆర్మూడ్ రిజర్వ్‌లోని ఆయుధగారంతో పాటు నూతనంగా నిర్మిస్తున్న కమిషనరేట్ భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు షేక్ సలీమా,రవీందర్,రాజమహేంద్రనాయక్, ఏ.ఎస్పీలు చేతన్,మనాన్ భట్, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు,ఆర్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## రసాభసాగా గ్రేటర్ కౌన్సిల్ మీటింగ్



హైదరాబాద్, జనవరి 30 : టర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశాలు రసాభాసగా మారాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య సభలో వాగ్వాదం చోటు చేసుకుంది. సభ ప్రారంభం కాగానే బడ్జెట్‌పై మాట్లాడాలని మేయర్ విజయలక్ష్మి కోరారు. అయితే ప్రశ్నోత్తరాల కోసం పట్టుబట్టిన బీఆర్ఎస్ సభ్యులు మేయర్‌కి వ్యతిరేకంగా ఆందోళనకు దిగారు. పోడియం దగ్గరకు దూసుకెళ్లి.. పేపర్లు చించి మేయర్‌పైకి విసిరారు. వారిని అడ్డుకునేందుకు కాంగ్రెస్ సభ్యులు ప్రయత్నించడంతో తీవ్ర గందరగోళం ఏర్పడింది. ఆ గందరగోళం మధ్యే జీహెచ్ఎంసీ వార్షిక బడ్జెట్‌ను ఆమోదిస్తున్నట్లు మేయర్ గద్వాల విజయలక్ష్మి ప్రకటించారు.బడ్జెట్ ఆమోదం తర్వాత ప్రశ్నోత్తరాలను మేయర్ ప్రారంభించారు. ప్రశ్నోత్తరాల్లోనూ బీఆర్ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది. మేయర్ పోడియంను చుట్టుముట్టి బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేశారు. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై మేయర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతకీ బీఆర్ఎస్ సభ్యులు అడ్డుపడటంతో జీహెచ్ఎంసీ సెక్షన్ 89/1 ప్రకారం బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేశారు. సభ నుంచి బయటకు పంపడంతో జీహెచ్ఎంసీ ఆఫీస్ ముందు బీఆర్ఎస్ ధర్నాకు దిగిందిప్రజల పక్షాన మాట్లాడితే సభ నుంచి బయటకు పంపుతారా.. అంటూ బీఆర్ఎస్ సభ్యులు నిలదీశారు. రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన నడుస్తోందన్నారు ఎమ్మెల్యే వివేకానందగౌడ్. చర్చ జరగకుండా బడ్జెట్ ఆమోదించడం ప్రజాస్వామిక విధానం కాదన్నారు. సభను అడ్డుకోవాలనే లక్ష్యంతోనే బీఆర్ఎస్ కార్పొరేటర్లు సమావేశానికి వచ్చారని అధికారపక్షం విమర్శిస్తోంది. సభలో అలా వ్యవహరించడం సరికాదని మండిపడుతున్నా కాంగ్రెస్ కార్పొరేటర్లు. బీఆర్ఎస్, కాంగ్రెస్ సభ్యులు కావాలనే సభలో గందరగోళం సృష్టించారని అంటున్నారు ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి. బడ్జెట్‌పై చర్చ జరగకుండా.. ఆ రెండు పార్టీలు కావాలనే గొడవ చేశాయని ఆయన అన్నారు.

**ప్రతిపక్షాల గొంతు నొక్కుతారా**

హైదరాబాద్లో నిర్వహించిన జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం ఉద్రిక్తతలకు దారితీసింది. సమావేశంలో బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు ఆందోళన చేపట్టారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను మేయర్ విజయలక్ష్మి బడ్జెట్ ప్రవేశపెట్టారు. రూ.8,440 కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. అయితే బడ్జెట్ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. బడ్జెట్పై ఎలాంటి చర్చ లేకుండా ఏకపక్షంగా ఎలా ఆమోదిస్తారని ప్రశ్నించారు. ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ క్రమంలోనే మేయర్ పోడియాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించారు. అయితే వీరిని అడ్డుకునేందుకు కాంగ్రెస్ కార్పొరేటర్లు కూడా యత్నించడంతో కౌన్సిల్ సమావేశంలో రసాభాసగా సాగింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు బీజేపీ కార్పొరేటర్లు వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. పలువురు కార్పొరేటర్లు భిక్షాటన చేస్తూ జీహెచ్ఎంసీ కార్యాలయంకు చేరుకున్నారు. జీహెచ్ఎంసీ పరిస్థితి దారుణంగా ఉందని విమర్శించారు. తమ డివిజన్లకు నిధులు కేటాయించటం లేదని ఆరోపించారు.

ఇప్పటికైనా తమ డివిజన్లను నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని డిమాండ్ చేశారుబీఆర్ఎస్ కార్పొరేటర్లు అక్కడే ఆందోళనకు దిగారు. ఎవరి ఆమోదంతో బడ్జెట్ను ప్రవేశపెట్టారని ప్రశ్నించారు. హైదరాబాద్ నగ రాభివృద్ధిని పట్టించుకోవడం లేదని ఆరోపించా రు. పోలీసులు సర్దిచెప్పే ప్రయత్నం చేసిపప్పటికీ వినలేదు. పరిస్థితులు తీవ్రతరం అవుతుండడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. తమ పార్టీ కార్పొరేటర్లను అరెస్ట్ చేయడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. హైదరాబాద్ నగరాన్ని పట్టించు కోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టినందుకు తమ కార్పొరేటర్లను అరెస్టు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ మోసాన్ని అడ్డుకున్నందుకు ప్రజాప్రతినిధుల గొంతు నొక్కుతారా అని ప్రశ్నించారు.కేటీఆర్ మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత హైదరాబాద్ నగరానికి నిధులు ఇవ్వడం లేదని కోటి మంది నగర ప్రజల తరఫున ప్రశ్నిస్తే బయటకి గెంటెస్తారా? గత సంవత్సరం పెట్టిన బడ్జెట్ నిధులను కనీసం ఖర్చు చేయకుండా.. మరోసారి అవే కాగితాలపై అంకెలు మార్చి గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ మోసాన్ని అడ్డుకున్నం దుకు మా ప్రజా ప్రతినిధుల గొంతు నొక్కుతారా? పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి కనీస ప్రజా సౌకర్యాలను కూడా సరిగ్గా నిర్వహించలేని జీహెచ్ఎంసీ అసమర్థ తీరును ప్రశ్నిస్తే కూడా ఈ ప్రభుత్వం జీర్ణించుకోవడం లేదు' అని అన్నారు. హైదరాబాద్ నగర ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే పూర్తి చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అప్పటిదాకా రాష్ట్ర ప్రభుత్వా న్ని, పురపాలక శాఖకు బాధ్యత వహిస్తున్న ముఖ్య మంత్రిని నిలదీస్తూనే ఉంటామని వెల్లడించారు. అరెస్ట చేసిన కార్పొరేటర్లను, పార్టీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలి..

### - హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య




హనుమకొండ జనవరి 30 ప్రజా కలం ప్రతినిధి

కుష్టు వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి సమిష్టిగా కృషి చేయాలని హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య అన్నారు.జాతీయ కుష్టు నిర్మూలన దినం సంధర్భంగా ఈ రోజు ఫాదర్ కొలంబో నర్సింగ్ కాలేజీ ఆవరణలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆద్వర్యంలో అడిష్ నల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి.మదన్ మోహన్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం 2 నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగింది.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధిగ్రస్తులకు సేవలందించిన మహాత్మా గాంధీ వర్ధంతి అయిన జనవరి 30 న జాతీయ కుష్టు నివారణ దినం జరుపుకుంటున్నామని అలాగే ఈనెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 13 వరకు కుష్టు వ్యాధిపై ప్రజలకు అవగాహన కలిగించడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేశారు. కుష్టు వ్యాధి నిర్మూలనలో ప్రభుత్వ విభగాలతో పాటు స్వచ్ఛంధ సంస్థలు విశిష్టమైన సేవలు అందించడం వల్ల ప్రేవలెన్స్ రేటు ఒకప్పుడు 10000 జనాభాకు 80 నుండి 100 కేసులు ఉండగా ప్రస్తుతం 10000 జనాభాకు ఒకటి కంటే తక్కువగా నమోదు అవుతున్నాయన్నారు. తొలి దశలోనే గుర్తించి బహుళ ఔషధీ చికిత్స ద్వారా 6-12 నెలలపాటు తగిన చికిత్స అందించినట్లయితే పూర్తిగా నయమవుతుందని ఎలాంటి అంగవైకల్యానికి గురికాకుండా కాపాడవచ్చునన్నారు. ఈ సందర్భంగా సర్వ ప్రేమ సొసైటి మరియు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యులను అభినంధించారు.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లేప్రాసి విభాగంలో పని చేసి రెటైర్ అయిన పారా మెడికల్ అధికారుల సంఘం గురు ప్రకాష్ అధ్వర్యంలో వ్యాధిగ్రస్తులకు దుప్పట్లు,స్టీల్ ప్లేట్లు, గ్లాసులు,సెల్ఫ్ కేర్ కిట్స్ అందించడం జరిగింది. ప్రతి సంవత్సర%శీ% జనవరి 30 వ తేదీన తాము పని చేసిన సేవలకు కొనసాగింపుగా ఒక్కో సంవత్సర%శీ% ఒక్కో ప్రాంతంలో ఈ కార్యక్రమంలో పాల్గొంటూ తమ వంతు సహకారం అందిస్తున్నామన్నారన్నారు. వీరిని ఇద్దరు డిఎంహెచ్ఓ లు అభినందించారు.వరంగల్ డిఎంహెచ్వో డాక్టర్ బి. సాంబశివ రావు మాట్లాడుతూ జాతీయ కుష్ఠి నిర్మూలన కార్యక్రమంలో పని చేసిన సిబ్బంది ఎన్నో ప్రతి కూల పరిస్థితులలో లేప్రాసి అంటే ఒక సామాజిక సమస్యగా ఉన్న నేపథ్యంలో చాలా కష్టపడి పని చేశారన్నారు. పాఠశాల విద్యార్థులకు కూడా అవగాహన కలిగించాలని అలాగే కుష్టు వ్యాధి పట్ల ప్రజలకు ఉన్న అపోహలను తొలగించాలని ఆయన కోరారు. ప్రజలు కూడా శరీరంపై పాలిపోయిన రాగి రంగు మచ్చలు ఉండడం, అలాగే స్పర్శ లేకపోవడం గమనించినట్లయితే ఆరోగ్య సిబ్బందికి గాని డాక్టర్ గాని చూపించాలన్నారు. అడిష్ నల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. మదన్ మోహన్ రావు జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరిస్తూ ప్రస్తుతం జిల్లాలో పిబి కేసులు 17 మల్టీ బ్యాసిల్లై కేసులు 21 ఉన్నాయని అలాగే గ్రేడ్ 2 పాత కేసులు అంగ వైకల్యంతో బాధపడుతున్న 86 మందికి ఎంసిఆర్ చెప్పులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ రోజు ఉదయం వైద్య ఆరోగ్య సిబ్బండి, సర్వ ప్రేమ సొసైటి సభ్యులు, ఫాదర్ కొలంబొ నర్సింగ్ కాలేజీ విధ్యార్థులతో మదర్ తెరిస్సా విగ్రహం నుండి సమావేశ ప్రాంగహమ్ నుండి నిర్వహించిన ర్యాలీ ని అడిష్ నల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. మదన్ మోహన్ రావు గారు జెండా ఊపి ప్రారంభించారు. అలాగే ఫాతిమా జంక్షన్ లో మానవ హారం నిర్వహించడం జరిగింది.

ఉత్తమ సేవలు అంధించిన జిల్లా హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీ సందేల శ్రీనివాస్, డిపిఎంఓ లు సతీష్ రెడ్డి, రవీందర్ లకు ప్రశంస పాత్రలు అంద చేయడం జరిగింది.

సమావేశం అనంతరం కుష్టు వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరు కలసి కట్టుగా పనిచేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిష్ నల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. మదన్ మోహన్ రావు గారు, ఫాదర్ కొలంబొ నర్సింగ్ కాలేజీ డైరెక్టర్ ఫాదర్ సంపత్ కుమార్, ప్రిన్సిపల్ మాధవి, జిల్లా టిబి నియంత్రణ అధికారి డాక్టర్ హిమ బిందు, ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇఫ్తాకర్ అహ్మద్,బోడగుట్ట వైద్యాధికారి డాక్టర్ సృజన,జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి,ఫిజిఒథెరపిస్ట్ నరసింహ రెడ్డి,సర్వ ప్రేమ సొసైటి నుండి డాక్టర్ సత్యానారాయణ,సభ్యులు భాస్కర్ రెడ్డి, ప్రభాకర్,రిటైర్డ్ డిపిఎంఓ ప్రభాకర్ రెడ్డి,డిపిఎంఓ లు సతీష్ రెడ్డి, రవీందర్, అనుపమ,ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లేప్రాసి విభాగంలో పని చేసి రెటైర్ అయిన పారా మెడికల్ అధికారుల సంఘం సభ్యులు,ఆశా లు,ఏఎన్ఎం లు తదితరులు పాల్గొన్నారు.



**గళం మీద కలం మాది**

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, పోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

శుక్రవారం, జనవరి 31, 2025




## మహ కళ సభను విజయవంతం చేయండి



రుద్రంగి, జనవరి 30, (ప్రజాకలం ప్రతినిధి) హాలో మాదిగ చలో హైదరాబాద్ లక్షల డప్పులు.. వేయిల గొంతుకలు.. సభను విజయవంతం చేయాలని ఎంఎస్పి రాష్ట్ర కోఆర్డినేటర్, ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఎలగందుల బిక్షపతి మాదిగ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘంలో ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు దయ్యాల నారాయణ ఆద్వర్యంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశంజరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి రాష్ట్ర కోఆర్డినేటర్, ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఎలగందుల బిక్షపతి మాదిగ, రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజ%శీ% వెంకటస్వామి హాజరై మాట్లాడుతూ.. ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్షలడప్పులు – వేయిలగొంతుకలు మహా కళ ప్రదర్శనను విజయవంతం చేయాలని ఏబిసిడి వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నుంచి వెలువడిన తీర్పును గౌరవిస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పి మోసం చేస్తున్నందుకు హైదరాబాదులో జరిగే మహా కళ విజయవంతం చేసుకోవడం కొరకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ పెద్ద మనుషులు మునీందర్, రమేష్, శంకర్, నర్సయ్య, లక్ష్మణ్, వినోద్, గంగరాం, మల్లయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య అమరులకు ఘన నివాళి

### -అదనపు కలెక్టర్ డి.వేణు



పెద్దపల్లి,జనవరి 30:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) మన దేశ స్వాతంత్ర్యం సాధన కోసం పోరాడిన సమరయోధులు,అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించినట్లు అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు.గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అమరుల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జనవరి 30న అమరుల దినోత్సవంగా నిర్వహిస్తున్నామని, మన దేశ స్వాతంత్రం కోసం వీరోచితంగా పోరాడి ప్రాణాలు కోల్పోయిన అనేక మంది అమర వీరులను స్మరిస్తూ 2 నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగిందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరిండెంట్ బండి ప్రకాష్,ఎడి మైన్స్ శ్రీనివాస్,డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అన్న ప్రసన్న కుమారి,డివైఎస్ ఓ సురేష్,డివిహెచ్ ఓ శంకర్,బీసీ వెల్ఫేర్ అధికారి రంగారెడ్డి,జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నిఖిల్ భారత్ కాన్వెంట్ కరస్పాండెంట్ విబి మహర్షి

### - స్వతంత్ర సమరయోధులకు ఘన నివాళి



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 30 (ప్రజా కలం)స్వతంత్ర సమరయోధుల త్యాగాలు స్ఫూర్తిదాయకమని నిఖిల్ భరత్ కాన్వెంట్ కరస్పాండెంట్ విబి మహర్షి తెలిపారు. గురువారం మహాత్మాగాంధీ వర్ధంతి పురస్కరించుకొని వేడుకలను పట్టణంలోని నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణం త్యాగం చేసిన జాతి పిత మహాత్మాగాంధీ, సుభాష్ చంద్ర బోస్, ఆజాద్ చంద్రశేకర్, భగత్ సింగ్, రాణి ఝాన్సీ లక్ష్మీబాయి మొదలగు స్వాతంత్ర్య సమరయెదులకు నివాళు లర్పించారు. మన స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమర వీరులు మనకు స్ఫూర్తిదాయకం, వారు అందించిన స్వాతంత్ర్యన్ని వారి బాటలో నడిచి దేశం కోసం మనవంతు కృషి చెయ్యాలంటే పట్టుదలతో ప్రతి విద్యార్థి చదివి దేశభక్తి తో దేశాభివృద్ధిలో పాలు పంచుకోవాలని కరెస్పాండంట్ వి బి మహర్షి అన్నారు.సత్యం, ధర్మం, అహింస ద్వార స్వాతంత్ర్యన్ని సాదించిన మహాత్మాగాంధీ కి నివాళులు అర్పించారు, విద్యార్థులు ఉపాద్యాయులు భజన కార్యక్రమం లో పాల్గొని జాతిపిత గాంధీజీ కి జోహార్లు సమర్పించారు. ఇట్టి కార్యక్రమం లో కరెస్పాండంట్ మహర్షి, ప్రధాన ఉపాద్యాయురాలు అనిత, రాధ, స్వరూప, రజిత, సమత, సంతోష్, నరేష్, శ్రీనివాస్, స్వామి, రాజ్ కుమార్, ప్రశాంత్, సంజీవ్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎన్నికల నిర్వహణకు అధికారులు

# సన్నద్ధంగా ఉండాలి

### - స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,జనవరి 30:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రాబోయే గ్రామ పంచాయతీ,స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత పై అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ,డి.వేణు లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్రంలో పంచాయతీ స్థానిక సంస్థ ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలోఎంపీటీసీ పరిధి చెక్ చేసుకోవాలని,ఎంపిడీఓ లు ఈ అంశం పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మండల స్థాయిలో అందుబాటులో ఉన్న సిబ్బంది ఎన్నికల సమయంలో ఏ బాధ్యతలను నిర్వర్తించాలో స్పష్టమైన ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అవసరమైన బ్యాలెట్ పత్రాలు,బాక్సులు స్ట్రాంగ్ రూమ్ లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఎన్నికలు వస్తే చేయాల్సిన పనులను మండల పంచాయతీ అధికారి,ఎంపిడిఓ కలిసి లిస్ట్ ఔట్ చేసుకోవాలని,ప్రతి పనికి ఒక అధికారికి బాధ్యతలు అప్పగించాలని,అవసరమైన సిబ్బంది,మెటీరియల్ వివరాలు అందించాలని కలెక్టర్ సూచించారు.అసెంబ్లీ ఎన్నికలు,పార్లమెంట్ ఎన్నికలు,స్థానిక సంస్థ ఎన్నికలు వేరువేరుగా ఉంటాయని,స్థానికత పరిస్థితుల ఆధారంగా పోలింగ్ కేంద్రాలను విభజించాలని,క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ ప్రణాళికలు చేసుకోవాలని,ఎన్నికల సమయంలో బ్యాలెట్ బాక్స్ ల తరలింపుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు,ఎన్నికల వ్యయ పరిశీలనకు అవసరమైన బృందాలు ఏర్పాటు చేసుకునే సన్నద్ధంగా ఉండాలని అన్నారు.అనంతరం జనవరి 29న మృతి చెందిన అంతర్గాం ఎంపీడీవో అలీముద్దీన్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కలెక్టర్,ఎంపీడీవోలు,ఇతర అధికారులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.ఈ సమావేశంలో డిపిఓ వీర బుచ్చయ్య,జడ్పీ సీఈవో నరేందర్,హౌసింగ్ ఈ ఈ రాజేశ్వర్,ఎన్నికల నోడల్ అధికారులు,డి ఎల్ పి ఓ లు,ఎంపీడీవో లు మరియు ఎంపీవోలు సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మెగా కంపెనీ నిర్మించబోయే షెడ్డు టాయిలెట్లు కు భూమి పూజ లో పాల్గొన్న ప్రభుత్వ విప్

### - భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ పోనుగోటి శ్రీనివాసరావు



ఎండపల్లి, జనవరి 30 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామంలో గురువారం రోజున ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రానున్న శివరాత్రి సందర్భంగా కోటిలింగాల గ్రామం లోని కోటేశ్వర ఆలయా నికి వచ్చే భక్తుల సౌకర్యార్థం మెగా కంపెనీ నిర్మించబోయే బట్టలు మార్చుకునే షేడ్, టాయిలెట్లు ఇతర నిర్మాణాల కు సంబంధించిన భూమి పూజ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోనుగోటి శ్రీనివాస్ రావు మాజీ సింగిల్ విండో ఛైర్మెన్ మద్దుల గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శైలెందర్ రెడ్డి మండల నాయకులతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మెగా కంపెనీ వారు దేవాల యానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా టాయి లెట్లు బట్టలు మార్చుకునే షేడ్ నిర్మిస్తున్నందుకు వారిని అభినందిస్తున్నమని దానికి ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న మేము సహకరిస్తామని సాధారణంగా ఏ ప్రాంతంలోనైనా ఒక ప్రాజెక్ట్ నిర్మాణం చేపడితే సిఎస్ఆర్ నిధులను ఆ ప్రాంత అభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పనను కేటాయించాలని సిఎస్ఆర్ నిధులను మెగా కంపెనీ యాజమాన్యానికి కూడా ధర్మపురి లక్ష్మి నరసింహ స్వామి కోటిలింగా ల కోటేశ్వర స్వామి ఆలయ క్షేత్రల అభివృద్ధికి కేటాయించాలని కోరుతు న్నామని ప్రభుత్వ సహకా రంతో ఈ ప్రాంత అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ తెలిపారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు గొలుసు ను మేర్పిస్తానని,

# ముక్కలు చేసిన మోసగాడు



ఎండపల్లి, జనవరి 30 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం పాతగూడూరు గ్రామం లో ఓ వ్యక్తి బంగారం వెండి ఇత్తడి ఆభరణాలు పాతబడిన వాటికి (రసాయనంలో కడిగి) కొత్త వాటిలా మెరిపిస్తనని స్థానిక ఓ మహిళను బురిడీ కొట్టించిన ఘటన పాతగూడూరు లో చోటుచేసుకుంది స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం గ్రామం లోని బౌతు అమ్మాయి అనే మహిళ ఇంటి పరిసల ప్రాంతాల్లో బంగారం వెండి ఇత్తడి వస్తువు లను పాతబడిన వాటికి కొత్త వాటిలా మెరిపిస్తామని తిరుగు తున్న వ్యక్తిని పిలిచి అడగగా అమ్మ మీ ఇంట్లో ఉన్న ఎలాంటి లోహపు వస్తువులనైన పాత వాటిని కొత్తవాటిలా మెరిపిస్తానని అనడంతో అమ్మాయి అనే మహిళ ఇంట్లో ఉన్న ఇత్తడి మాణిక్యాలను తీసుకువచ్చి ఆ వ్యక్తికి ఇవ్వగా ఏదో రసాయనం పూసి మెరిపి వ్వడంతో సదరు మహిళ నమ్మి కాలికి ఉన్న పట్ట గొలుసులను సైతం అతనికి ఇవ్వడంతో వాటిని కూడా మెరిపించాడు మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడును కూడా కొత్తవాటిల మెరిపిస్తానని అనడంతో ఆ మహిళ అతని నమ్మి మెడలో ఉన్న రెండున్నర తులాల బంగారు పుస్తెలతాడును అతనికి ఇవ్వగా వేడినీటితో కలిపి రసాయనంతో కడగగానే ఆ పుస్తెలతాడు ముక్కలు ముక్కలు గా విరిగిపోయింది ఇది గమనించి న ఆ మహిళ లబోదిబో అని అరవడంతో ఇది గమనించిన ఓ యువకుడు అక్కడికి వచ్చి కొన్ని వీడియోలు తీసి వెంటనే సదరు గ్రామ గ్రూపులో పంపించి అందరిని పిలిచాడు. హుటాహుటిన ఈ విషయాన్ని స్థానికులు పోలీసుల కు తెలియపరచగా అక్కడకు వచ్చి నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు, ఈ సందర్భంగా ఉమ్మడి వెల్గటూర్ మండల పోలీసులు మాట్లాడు తూ ఇలాంటి వ్యక్తులు నమ్మకూడదని ఎక్కడ కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఇలాంటి వారిని ఎవరు నమ్మకూడదని పోలీసులు వివరించారు.

## సకాలంలో వాహన పన్నును చెల్లించాలి

### - జిల్లా రవాణా అధికారి రంగారావు




పెద్దపల్లి,జనవరి 30: (ప్రజాకలం జిల్లాప్రతినిధి) జిల్లాలోని వాణిజ్య, వాణిజ్యేతర వాహనదారులు సకాలంలో వాహన పన్నును చెల్లించాలని జిల్లా రవాణా అధికారి రంగారావు ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో సుమారు 3 వేల 120 వాహనాలు పన్ను చెల్లించకుండా తిరుగుచున్నాయని, వాహనమునకు సంబంధించిన ధ్రువపత్రములైన ఫిట్నెస్,పర్మిట్,వాహన బీమా,పొల్యూషన్ సర్టిఫికెట్,డ్రైవింగ్ లైసెన్సులు చెల్లుబాటులో ఉంచుకొవాలని సూచించారు.వాహన పన్నులు సకాలంలో చెల్లించని యెడల వాహన తనిఖీలలో భాగంగా పట్టుకుంటే చెల్లించాల్సిన వాహన పన్నుపై అపరాధ రుసుము మొదటి నెల 50 శాతం,రెండవ నెల 100 శాతం,మూడవ నెల 200 శాతం అదనంగా వసూలు చేయబడుతుందన్నారు.వాహన దారులు వాహనము పన్నును సకాలంలో చెల్లించి వాహన ధ్రువపత్రములు చెల్లుబాటులో ఉంచగలరని జిల్లా రవాణా అధికారి రంగారావు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అహింసతోనే స్వాతంత్రాన్ని సాధించిన మహాత్ముడు గాంధీజీ

### - గాంధీ వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్లో మౌనం పాటించిన జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్




జగిత్యాల జనవరి 30( ప్రజా కలం జిల్లా ప్రతినిధి ):

అహింస, సత్యాగ్రహాలే ఆయుధాలుగా అఖండ భారతావనికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ప్రసాదించిన మహా నాయకుడు, సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రబోధించిన మన జాతిపిత మహాత్మా గాంధీ అని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వారికి జిల్లా కలెక్టరేట్ సమావేశా మందిరంలో కలెక్టరేట్ అన్ని శాఖల సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ పాటు అదనపు కలెక్టర్ బి ,ఎస్ లత గౌతమ్ రెడ్డి కలసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో, జిల్లా కలెక్టరేట్ అన్ని శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## టీబీ రహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యత

### - టీబి యూనిట్ సీనియర్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి



పెద్దపల్లి,డిసెంబర్ 17:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) టీబీ రహిత సమాజం నిర్మాణం ప్రజలందరి బాధ్యత అని టీబి యూనిట్ సీనియర్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి అన్నారు.మండలం లోని రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిచే కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నిక్షయ్ శిబిర్ కార్యక్రమాన్ని డాక్టర్ అన్న ప్రసన్న కుమారి ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని తిలక్ నగర్,కమ్మరివాడలో వైద్య శిబిరాన్ని ఎర్పాటు చేశారు.జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ కె.వి సుధాకరరెడ్డి వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి స్క్రీనింగ్ పరీక్షలు,అనుమానిత లక్షణాలున్న వారికి పరీక్షలు నిర్వహించి వారి నుండి కఫాన్ని సేకరించి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు.ఈ సందర్బంగా టీబి యూనిట్ సీనియర్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి మాట్లాడుతూ దేశంలో టీబీని పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం పైలట్ కార్యక్రమం కింద నిక్షయ్ శిబిర్ 100 రోజుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు.వ్యాధి నిర్ధారణమైన వారికి ప్రభుత్వం ఉచితంగా ఆరు నెలల మందులను పంపిణీ చేస్తామన్నారు. టీబీ నియంత్రణ,నివారణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి.ఎస్ మమత,నోడల్ పర్సన్ లక్ష్మి,ఏ.ఎన్.ఎం సంతోష,ఆశలు శ్రీమతి మాలతి,వాణి,తిలక్ నగర్,కమ్మరి వాడ ప్రజలు పాల్గొన్నారు.

## మాష్టి సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా చిన్న స్వామి

### మొదటి సారిగా రాష్ట్ర మాష్టి-45 కుల సంఘం ఏర్పాటు

పెద్దపల్లి,జనవరి 30:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) రాష్ట్ర మాష్టి-45 కుల సంఘం అధ్యక్షునిగా పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన దంతనపల్లి చిన స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.హైదరాబాద్ ఉప్పల ఫంక్షన్ లో గురువారం రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన సభ్యులతో జరిగిన సమావేశంలో ఎన్నిక నిర్వహించారు. మొదటి సారిగా మాష్ఠి సంఘాన్ని ఏర్పాటు చేస్తూ కార్యవర్గాన్ని ఎన్నిక చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నామని రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన చిన్నస్వామి తెలిపారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దర్శనం వెంకటయ్య,ఉపాధ్యక్షులుగా మహేందర్,సారయ్య,స్వామి,సురేష్,రవి ఎన్నికైనట్లు పేర్కొన్నారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సభ్యులు పూల మాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం రాష్ట్ర అధ్యక్షులు చిన్న స్వామి మాట్లాడుతూ మాష్టీ కుల హక్కుల సాధనకు సంఘం సభ్యుల సహకారంతో పోరాడుతామని హామీ ఇచ్చారు.



# ఇండియా... ఇప్పుడు సూపర్ పవర్

భారతదేశం ఇప్పుడు ప్రపంచంలోనే అగ్రరాజ్యాంగా ఎదుగుతోంది. దీంతో పాటే.. భారత రక్షణ సామర్థ్యాలు కూడా భారీగా పెరుగుతున్నాయి. భారత్ అమ్ములపొదిలో కొత్త కొత్త ఆయుధాలు వచ్చి చేరుతున్నాయి. ముఖ్యంగా, ఆత్మనిర్భర్ భారత్ తన సొంత టెక్నాలజీతో ప్రపంచం ఉలిక్కిపడే ఆయుధాలను తయారు చేస్తోంది. ఇందులో భాగంగానే.. ఈ రిపబ్లిక్ డే పెరేడ్‌లో రెండు కీలక ఆయుధాలను దేశానికి పరిచయం చేయబోతున్నారు. శత్రు దేశాల వెన్నులో వణుకుపుట్టించే ఈ క్షిపణులు 75 ఏళ్ల గణతంత్ర దినోత్సవ వేడుకలో మరింత ప్రత్యేకంగా నిలిచాయిభారత్ అంటేనే ఇప్పుడు ప్రపంచమంతా అలెర్ట్ అవుతోంది. అంతర్జాతీయంగా భారతదేశ పరపతి అగ్రదేశాలకు దాదాపు సమానమయ్యింది. ముఖ్యంగా, రక్షణ రంగంలో భారత్ తన సత్తా ఏంటో ప్రపంచానికి చూపిస్తోంది. "ఎప్పుడొచ్చామన్నది కాదు.. బుల్లెట్ దిగిందా.. లేదా" అనే లెవల్లో? ఒకప్పుడు, కాస్త వీక్‌గా ఉన్న భారత రక్షణ రంగం? ఇప్పుడు సగర్వంగా ఛాతి చూపి నిలుస్తోంది. జబ్బ చరిచి కమాన్ అనే స్థాయికి వెళ్లింది. బంగ్లాదేశ్ లాంటి తోక ఊపుళ్లకే కాదు.. ఆగర్భ శత్రువు పాకిస్తాన్‌తో పాటు.. చారిత్రక ఎనిమీ చైనాలకు కూడా చెమటలు పట్టించేంతగా భారత్ రక్షణ సామర్థ్యం పెరిగింది.ఇప్పుడు, అగ్ర రాజ్యాలను సైతం కించింతైనా కేర్ చేయని స్థాయిలో భారత్ త్రివధ దళాలు బలం పుంజుకున్నాయి. ఒకప్పుడు, దిగుమతులపై ఆధారపడిన భారత్ రక్షణ రంగం.. 75 ఏళ్ల గణతంత్రం జరుపుకునే నాటికి ప్రపంచానికి సరికొత్త ఆయుధాలను పరిచయం చేస్తోంది. ఫ్రాన్స్ లాంటి అగ్రదేశాలు కూడా భారత్ ఆయుధాలపై ఆసక్తి చూపుతున్నాయి. దటీజ్ భారత్ అనే విధంగా భారతదేశం తన వెపనరీని అభివృద్ధి చేసుకుంది. అందులో, సరికొత్తగా రెండు కీలకమైన ఆయుధాలను ఈ రిపబ్లిక్ డేలో ప్రదర్శిస్తున్నారు.శత్రుదేశాల కుతంత్రాలను ధీటుగా ఎదుర్కోవాలంటే రక్షణ రంగంలో మెరుగైన ఆయుధ సంపత్తి అవసరం. అందుకే భారత్ కొన్నేళ్లుగా దీనిపై దృష్టి సారించింది. అనేక స్వదేశీ ఆయుధాలను సిద్ధం కూడా చేసింది. అందులో అత్యంత ముఖ్యమైంది పినాక. భారత భూభాగంపై కన్నేసిన చైనాకు షాకిచ్చే విధంగా భారత తన సొంత టెక్నలజీతో ఈ కొత్త వెపన్‌ను తయారుచేసింది. ఇటీవల కాలంలో అభివృద్ధి చేసిన ఈ పినాక ఎంకే-1ను భారత్ ఈ గణతంత్ర దినోత్సవంలో ప్రదర్శించనుంది. భారీ లక్ష్యాలను సైతం ఛేదించగల పినాక మల్టీ బ్యారెల్ రాకెట్ లాంచర్, ప్రత్యర్థి తేరుకునేలోపే టార్గెట్‌ను బూడిదగా మార్చేస్తుంది.సాయుధ బలగాల కార్యచరణ సంసిద్ధతను మెరుగుపరచడంలో భాగంగా.. చైనా, పాకిస్తాన్ సరిహద్దుల్లో పినాక రెజిమెంట్‌లను మొహరిస్తున్నారు. పినాక మార్క్-1 కు 45 కి.మీ., మార్క్-2 కు 65 కి.మీ. పరిధి ఉంది. పినాక వ్యవస్థ 44 సెకండ్లలో 12 హై ఎక్స్‌ప్లోజివ్ రాకెట్లను పేల్చగలదు. ఈ వ్యవస్థ తేలిగ్గా రవాణా చెయ్యగలిగేలా, టాటా ట్రక్కుపై మోహరించి ఉంటుంది. ఇది మొదట కార్గిల్ యుద్ధంలో పాల్గొంది. పర్వతాలపై ఉన్న శత్రు దళాలను విజయవంతంగా నిర్వీర్యం చేసింది. తర్వాత, దీన్ని భారత సైన్యంలో పెద్ద సంఖ్యలో చేర్చుకున్నారు.2014 నాటికి, ఏటా 5,000 పినాక రాకెట్లు ఉత్పత్తిలో ఉన్నాయి. ఎక్కువ పరిధి, అధిక కచ్చితత్వం కలిగిన మెరుగైన పినాక అభివృద్ధి దశలో ఉంది. ఈ పినాక వ్యవస్థ ధర రూ.2.3 కోట్లు. పినాక ఒక సంపూర్ణ రాకెట్ వ్యవస్థ. ఒక్కో పినాక బ్యాటరీలో? ఒక్కో దానిలో 12 రాకెట్లు కలిగిన 6 లాంచరు వాహనాలు, 3 రాకెట్ సరఫరా వాహనాలు, ఫైర్ కంట్రోల్ కంప్యూటర్ ఉన్న 2 కమాండ్ పోస్ట్ వాహనాలు ఉంటాయి. ఇందులో ఒక డిజికోరా మెట్ రాడార్ వ్యవస్థ కూడా ఉంటుంది. 6 లాంచర్లు కలిగిన ఈ బ్యాటరీ.. 1000 మీ విస్తీర్ణంలోని ప్రాంతాన్ని నిర్వీర్యం చెయ్యగల సార్థ్యంతో పనిచేస్తుంది. ఇలాంటి, 72 రాకెట్లు కలిగిన బ్యాటరీని సైన్యం మోహరిస్తుంది.ఈ రాకెట్లన్నిటినీ 44 సెకండ్లలో పేల్చొచ్చు. ఇక, ప్రస్తుత ప్రపంచ ఉద్రిక్తతల మధ్య చాలా దేశాలు మల్టీ బ్యారెల్ రాకెట్ లాంచర్ల పట్ల ఆసక్తిని కనబరుస్తున్న తరుణంలో.. పినాక రాకెట్‌ను ఆర్మేనియాకు కూడా సరఫరా చేయడం ప్రారంభించింది. అత్యంత శక్తివంతమైన ఈ స్వదేశీ పినాక రాకెట్‌పై ఇటీవల ఆగ్నేయాసియా, యూరప్‌లోని అనేక దేశాలు కూడా ఆసక్తి చూపిస్తున్నాయి. అంతెందుకు, ప్రపంచంలోని అతి శక్తిమంతమైన దేశాల్లో ఒకటైన ఫ్రాన్స్? ఓ51 జలాంతర్గాములు, రాఫెల్ యుద్ధవిమానాలు, లుక్‌లెహ్ శతఘ్నుల వంటి అధునాతన ఆయుధ వ్యవస్థలు ఉన్నప్పటికీ?భారత్‌కు చెందిన పినాకను కావాలనుకుంటోంది. ఇందులో భాగంగా, గతేడాది నవంబర్ నుండి ఫ్రెంచ్ ఆర్మీ అధికారులు భారత్‌తో చర్చలు జరుపుతున్నారు.ఇక, మరో అత్యద్భుతమైన ఆయుధాన్ని కూడా ఈ రిపబ్లిక్ డేలో భారత్ ప్రదర్శిస్తోంది. మొట్టమొదటిసారిగా పరేడ్‌లో ప్రళయ్ మిస్సైల్ కన్పించనుంది. ఇది శత్రువులకు సవాలుగా మారే అత్యాధునిక ఆయుధం. డీఆర్డీవో అభివృద్ధి చేసిన ఈ మిస్సైల్ భారత్ శక్తి సామర్థ్యాలకు ఓ మచ్చుతునక. సరిహద్దు రక్షణలో ప్రళయ్ మిస్సైల్ కీలకంగా మారుతుంది. చైనా, పాక్‌లకు చెక్ పెట్టడానికి, ప్రత్యేకంగా ప్రళయ్‌ను ఎల్ఐసీ, ఎల్ఓసీ వెంట మొహరించేందుకు రూపకల్పన జరిగింది.శత్రువుల వ్యూహాల్ని ఇది ధ్వంసం చేయగలదు. ఇతర మిస్సైల్స్‌తో పోలిక ప్రళయ్ మిస్సైల్‌ను చైనాకు చెందిన డోంగ్ ఫెంగ్ 12, రష్యాకు చెందిన ఇస్కాండర్ మిస్సైల్‌కు సమానమని తెలుస్తోంది. ఈ మిస్సైల్ యుద్ధ మైదానంలో శత్రువులకు దీటైన సమాధానం చెబుతుంది. ప్రళయ్ మిస్సైల్ సాంకేతిక ప్రత్యేకతలు ఈ మిస్సైల్ 350 కిలో మీటర్ల నుండి 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదించగలదు. అలాగే, 500 నుండి 1000 కిలోల వరకూ పేలోడ్ తీసుకెళ్లగలదు. లక్ష్యాన్ని కచ్చితంగా ఛేదించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ-ఆఖీఊా అభివృద్ధి చేసిన ఈ వార్ వెపన్.. భూ ఉపరితలం నుండి ఉపరితలం నుండి ప్రయోగించగలిగిన స్వల్ప-శ్రేణి బాలిస్టిక్ క్షిపణి. అత్యంత కచ్చితత్వంతో ఛేజ్ చేయగలిగిన ఈ మిస్సైల్‌ను మొబైల్ లాంచర్లతో ప్రయోగించొచ్చు. వీటిని క్వాసీ బాలిస్టిక్ మిస్సైల్స్‌గా పిలుస్తారు. ఇవి బాలిస్టిక్, క్రూయిజ్ మిస్సైల్స్ రెండింటి లాగా పనిచేస్తాయి. భారత రక్షణ రంగ వ్యూహంలో భాగంగా దేశ ఉత్తర సరిహద్దులను బలోపేతం చేయడానికి ప్రళయ్ క్షిపణి సేవలను వినియోగిస్తున్నారు.ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో ఉపయోగించిన 'ప్రలే' క్షిపణి, చైనా 'డాంగ్ ఫెంగ్ 12', రష్యా 'ఇస్కాండర్', దక్షిణ కొరియా హ్యూన్మూ-2తో పోల్చదగని ప్రళయ్‌ను ఇప్పుడు భారత్‌లోనే భారీ ఎత్తున ఉత్పత్తి చేస్తున్నారు. ఇప్పటికే, ఇండియన్ ఆర్మీ, ఎయిర్ ఫోర్స్‌ల కోసం దాదాపు 500 వందల ప్రళయ్ క్షిపణులు ఆర్డర్‌లో ఉన్నాయి.ఇక, భారత సైన్యం, నిఘా సామర్థ్యాలను ఆధునీకరించే దిశగా భారత్ కీలక వ్యవస్థలను కూడా రూపొందిస్తోంది. తాజాగా, భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ న్యూఢిల్లీలో ఓ యుద్ధభూమి నిఘా వ్యవస్థను ప్రారంభించారు. సంజయ్ అనే పేరుతో ఉన్న ఈ అధునాతన ఆటోమేటెడ్ సిస్టమ్.. గ్రౌండ్, ఏరియల్ సెన్సార్‌ల నుండి డేటాను సేకరిస్తుంది. ఈ ఇన్‌పుట్‌లు ఆర్మీ డేటా నెట్‌వర్క్, శాటిలైట్ కమ్యూనికేషన్ నెట్‌వర్క్ ద్వారా సేకరించిన సమాచారాన్ని ఏకికృతం చేసి, కచ్చితత్వాన్ని నిర్ధారిస్తాయి. ఈ వ్యవస్థ యుద్ధభూమిలో ఏం జరుగుతుందో.. అద్దంలా చూపిస్తుంది.దీని ద్వారా, ఆర్మీ కమాండ్, హెడ్‌క్వార్టర్స్‌కు కేంద్రీకృత వెబ్ అప్లికేషన్‌తో నిర్ణయం తీసుకోవడానికి అవసరమయ్యే ఖచ్చితమైన, రియల్-టైమ్ సమచారాన్ని అందిస్తుంది. అత్యాధునిక సెన్సార్‌లు, అత్యాధునిక విశ్లేషణలతో రూపొందించిన 'సంజయ్' భారత భూ సరిహద్దులను పర్యవేక్షించడం, చొరబాట్లను నిరోధించడం, అనుమానమున్న పరిస్థితులపై అవగాహన కల్పించే విధంగా పనిచేస్తుంది. ఇది, ఇంటెలిజెన్స్, నిఘా కార్యకలాపాలలో కీలకంగా ఉంటుంది. ఇది భవిష్యత్ యుద్ధభూమిలో విప్లవాత్మక ఫలితాలను అందిస్తుందిభారత్ యుద్ధ సామర్థ్యం మామూలుగా లేదు. ప్రపంచంలోనే అతి పెద్ద సైన్యం కలిగిన మూడో దేశంగా ఉన్న భారత్‌ను ఎదుర్కోవాలంటే మూడు చెరువుల నీళ్లు తాగాల్సిందే. ఇండియాన్ ఆర్మీ పవర్ తెలిపే ఒక మాట ఇక్కడ చెప్పాలి. "ఒక సైన్యంలో.. బ్రిటీష్ ఆఫీసర్, అమెరికన్ వెపన్స్, భారత సైన్యం ఉంటే? దాన్ని ఎవ్వరూ ఓడించలేరంట". ఈ పాత కాలం నాటి నానుడికి ఇప్పుడు సరికొత్త మార్పు తోడయ్యింది. లేటెస్ట్ టాక్ ఏంటంటే.. "ఇండియన్ ఆఫీసర్, ఇండియన్ సైన్యం, ఇండియా వెపన్స్ ఉంటే.." ఎవ్వరైనా అడుగు ముందుకెయ్యాలంటే హడలిపోవాల్సిందే! ఎందుకంటే, అలాంటి అత్యాధునిక ఆయుధాలు ఇప్పుడు భారత్ సొంతం.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వినూత్న నిరసన



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 30 (ప్రజా కలం) మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం కొరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో నాయకులు వినూత్న నిరసన చేపట్టారు. ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల అమలు చేయని అసమర్ధ ప్రభుత్వం కళ్ళు తెరవాలని మెట్ పల్లి లోని సాయి కృష్ణ థియేటర్ ఎదురుగా ఉన్న గాంధీజీ విగ్రహం వద్ద ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహనానికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## బుద్ధ మందిరాలు బౌద్ధులకే అప్పగించండి




మెట్ పల్లి: ప్రతినిధి జనవరి30 (ప్రజా కలం) భారతదేశంలో ఉన్న అన్ని కులాలను మతాలను గౌరవిస్తున్న మన భారతదేశం అటువంటి భారత దేశంలో బుద్ధ భగవాన్ సంపూర్ణ జ్ఞానం పొందిన బోధి వృక్షం బుద్ధ మందిరాల వద్ద బౌద్ధ బిక్షులకు అన్యాయం చేస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బిటి బౌద్ధ టెంపుల్ 1949 చట్టం చేసి బౌద్ధ వృక్షం వద్ద హిందువులను సభ్యులుగా చేస్తూన్నారని, మనదేశంలో ఉన్న అన్ని మతాల దేవాలయాల్లో మతాలకు సంబంధించిన వ్యక్తులె ఉన్నారు కానీ, బౌద్ధ వృక్షం వద్ద బౌద్ధులు లేకుండా చేస్తున్నారని బౌద్ధులకు అన్యాయం జరుగుతోందని తక్షణమే ఆ బిటి చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా నిరసనలు చేస్తున్న బౌద్ధ బిక్షలు బీహార్ నలంద బుద్ధగయ నుండి వచ్చిన బంతే సత్య బోధి, బుద్ధ రతన్ మెట్ పల్లి పట్టణంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నవయన్ బుద్ధిస్ట్ సొసైటీ సభ్యులు, ఎస్సీ ఎస్టీ జేఏసీ కోరుట్ల నియోజకవర్గ సభ్యులు దయ రఘు, గోరుమంతుల సురేందర్, బర్ల సాయన్న, నిరటి రాజేందర్, బడే లక్ష్మణ్, సోమిడి శ్యామ్, కుర్మదేవయ్య, అంబటి రాజేందర్, పుల్ల కృష్ణ గౌడ్, భూరం దిలీప్ పాల్గొన్నారు..

## మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



ఎండపల్లి, ధర్మారం జనవరి 30 : ( ప్రజా కలం ప్రతినిధి ) ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రం లో లయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం ప్రెసిడెంట్ తలమక్కి రవీందర్ శెట్టి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సంద ర్భంగా ధర్మారం గాంధీ చౌక్ దగ్గర గాంధీ విగ్రహానికి పూలమాల వేసి గాంధీ గారిని వారి అనుభూతిని కొనియాడడం జరిగింది ఈ సమా వేశానికి లయన్ క్లబ్ అధ్యక్షులు తలమక్కి రవీందర్ శెట్టి రీజన్ చైర్మన్ తన్నీర రాజేందర్ ట్రెజరర్ కట్ట రమేష్ విపి (1) ఇప్ప మల్లేశం చంద్రకాంత్ రెడ్డి రాజన్న ఆకెనపల్లి చంద్రయ్య మిట్ట రవి డాక్టర్ కుమార్ మల్లేశం (వైస్) ఈగం ప్రసాద్ పలువురు సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరైనట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు తలమక్కి రవీందర్ శెట్టి తెలిపారు.

## నేటి యువతకు గాంధీజీ మార్గదర్శనం




గోదావరిఖని, జనవరి 30: (ప్రజా కలం ప్రతినిధి)

గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని 'షహీద్ దివస్' జరిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. జై కిషన్ ఓఝూ కళాశాల ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన గాంధీజీ విగ్రహానికి పూల మాల వేసి ఘనమైన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్. ఎస్. ఎస్. వాలుంటీర్లు ఎన్. సీ. సీ. కాడేట్స్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. గాంధీజీ యొక్క నిస్వార్ధపూరితమైన జీవన విధానం, సత్యాగ్రహాన్ని నడిపించిన తీరు, క్విట్ ఇండియా ఉద్యమాన్ని నడిపించిన తీరు, దండి సత్యాగ్రహాన్ని ముందుకు తీసుకుపోయిన తీరు నేటి యువత ఎంతైనా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గాంధీజీ యొక్క సాదా సీదా జీవన విధానం ఎంతైనా అనుసరణియం అన్నారు. ప్రతిష్టమైన గాంధీజీ నాయకత్వం అసంఖ్యాకమైన శిస్యఘణాన్ని ఏర్పరచిందని అన్నారు. ఈ దేశ సమైక్యత కోసం గాంధీజీ చివరి శ్వాస వరకు జీవించారని వీరి త్యాగ పూరితమైన జీవితాన్ని విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకొని ఈ దేశాన్ని ముందుకు తీసుకుపోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లో ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు ఏ. సాంబశివ రావు, డా. కిరణ్మయి, ఎన్. సి. సి ఏ. ఎన్. ఓ లెఫ్టినెంట్ తిరుపతి, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా. సుబ్బారావు, సీనియర్ అధ్యాపకులు సవిత, డా. శారద, శ్రీదేవి, డా. శంకరయ్య, డా. సురేష్, ఆంజనేయులు, డా. రామకృష్ణ, డా. స్రవంతి, డా. పి ఉషా రాణి, వి. నరేష్, డా. రవీందర్, సమత, అరుణ , బి. నరేష్, కిరణ్ కుమార్ తదితరులు, ఎన్. ఎస్. ఎస్. వాలంటీర్లు, ఎన్. సి. సి కాడేడ్స్ పాల్గొన్నారు.


## అంబేద్కర్ స్టేడియంలో చెత్త తొలగింపు



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 30 (ప్రజా కలం)జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ బుధవారం నాడు మెట్ పల్లి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియాన్ని పరిశీలించగా అక్కడ ఉన్న చెత్తచెదారాన్ని తొలగించాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. దీంతో గురువారం నాడు మున్సిపల్ కమిషనర్ టి మోహన్ వెంటనే స్పందించి అంబేద్కర్ స్టేడియంలో పిచ్చి మొక్కలను, చెత్తాచెదారాన్ని జెసిబి , ట్రాక్టర్లలో తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మోహన్ మాట్లాడుతూ అంబేద్కర్ స్టేడియాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సందర్శకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు వర్ధన్ రెడ్డి, ముజీబ్, వి నరేష్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పోరేషన్ విధులను పకడ్బందీగా నిర్వహించాలి..


- మార్చి చివరి నాటికి పూర్తి స్థాయిలో ఆస్తిపన్ను వసూలు చేయాలి
- నగర పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి
- రామగుండం కార్పొరేషన్ పని తీరు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



గోదావరిఖని, జనవరి 30: (ప్రజా కలం ప్రతినిధి)

రామగుండం కార్పొరేషన్ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం పురపాలక కార్యాలయంలో కార్పొరేషన్ పనితీరుపై పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యూ.ఎఫ్.ఐ.డి.సి) నిధుల ద్వారా చేపట్టిన నగరాభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, ఆస్తి పన్ను వసూలు, టౌన్ ప్లానింగ్, తదితర అంశాలను కలెక్టర్ అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. నగరంలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, వరద నియంత్రణ పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ వచ్చే వర్షాకాలం నాటికి పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఆస్తి పన్ను రాబోయే 2 నెలల కాలంలో మార్చి చివరి నాటికి వసూలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం నూతనంగా కొనుగోలు చేసిన ఆటోలు, ట్రాక్టర్ లు పూర్తి స్థాయిలో వినియోగించాలని, నగరంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్త సేకరణ సంబంధించి నిర్దేశిత షెడ్యూల్ ఫాలో కావాలని , రోడ్లపై ఎక్కడ చెత్త లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కార్పొరేషన్లు టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, అనుమతి లేకుండా ఎక్కడైనా నిర్మాణాలు జరిగితే వెంటనే తొలగించాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ శాంతి నగర్ లోని సెంటర్ డ్రై రీసెర్చ్ సెంటర్ , మేడిపల్లి డంప్ యార్డ్ ను పరిశీలించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ రామలింగు, ఎస్ఈ శివానందం, ఈఈ రామణ్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అవుట్సోర్సింగ్ ఎంప్లాయి స్థానంలో వారి బంధువుకు అవకాశం కల్పించాలి



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 30 (ప్రజా కలం) మున్సిపల్ లో పని చేస్తూ మరణించిన మారంపల్లి రాజం అనే కార్మికుడి స్థానంలో ఇతని కుటుంబానికి పెద్ద దిక్కు అయిన మేనల్లుడు మ్యాత కళ్యాణ్ కు ఉపాధి కల్పించాలని మెట్ పల్లి మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్ మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.మెట్ పల్లిలో మారంపల్లి రాజం గత 30 ఏళ్ల నుండి అవుట్సోర్సింగ్ కార్మికునిగా విధులు నిర్వహిస్తున్నాడన్నారు.దురదృష్టవశాత్తు 9న మృతిచెందాడని తెలిపారు.ఇతని భార్య, పిల్లలు అందరు మరణించడం జరిగింది, కాని రాజం తల్లి మాత్రమే జీవించి ఉన్నదన్నారు. మారంపల్లి రాజం తల్లి భాగోగులు కేవలం మారంపల్లి రాజం వేనల్లుడు అయిన మ్యాత కళ్యాణ్ మాత్రవే చూస్తున్నాడన్నారు.ఆర్థికంగా ఎలాంటి ఆదాయం లేనందున మ్యాత కళ్యాణ్ కు ఉద్యోగం కల్పించిన మారంపల్లి రాజం భాద్యతలు మ్యాత కళ్యాణ్ నిర్వహించగలడన్నారు. ఉపాధ్యక్షులు సంజీవ్, మహేశ్, శ్రీకాంత్, సుమన్, శ్రీను వాజిత్, రమేశ్, రాజ్ గోపాల్, ఇబ్రహీం, రాకేశ్ సదత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నివారణ పై అవగాహన

### - ప్రతిజ్ఞ చేయించిన డాక్టర్ పి లవ కుమార్



ఎండపల్లి, జనవరి 30 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామంలో ప్రపంచ కుష్టి వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని వెల్గటూర్, అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ( న్యూ పిహెచ్ సి ) ల లో వైద్యాధికారి డాక్టర్ పి. లవకుమార్ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి నివారణ పై అవగాహన కల్పించి, కుష్టివ్యాధిగ్రస్తులపై ఎలాంటి వివక్ష చూపకుండా వారి ఆత్మగౌరాన్ని కాపాడుతామని అలాగే రాబోయే కాలంలో కుష్టు వ్యాధి రహిత భారతదేశ నిర్మాణంలో భాగస్వాములమవుతామని మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సిబ్బంది ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వరూప డాక్టర్ రీతురెడ్డి, ఆరోగ్య పర్యవేక్షకులు మనోరమ, జగన్నాథం శ్రీనివాస్ చంద్రలీల, ఎం ఎల్ హెచ్ పి గణేష్ నర్సింగ్ ఆఫీసర్ సరోజన, విజయ, ఫార్మసిస్ట్ నజియా, తిరుపతి, ఎం పి హెచ్ ఎ శ్రీనివాస్, ప్రసన్నలు పాల్గొనగా, అంబారిపేట ఉపకేంద్రం ఆవరణ లో చేయించిన ప్రతిజ్ఞలో ఏఎన్ఎం కె. బుచ్చమ్మ, ఆశా కార్యకర్త లు జాడి లక్ష్మి, గుమ్మడి విజయ మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గంగారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 30 (ప్రజా కలం) కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన తీపి రెడ్డి గంగారెడ్డి సోమవారం మృతిచెందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు గ్రామంలోని మృతుడి స్వగృహంలో కుటుంబసభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాటుపల్లి ప్రదీప్ రెడ్డి మండలకాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్ కనకట్టు రాజశేఖర్ మగ్గిడి భూమారెడ్డి మాదం చిన్న రాజం తీపి రెడ్డి జీవన్ రెడ్డి మాదం గంగారెడ్డి లింగారెడ్డి పసుల సుమన్ లక్కం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు



# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

శుక్రవారం, జనవరి 31, 2025

కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి




## మార్కండేయ జయంతి వేడుకలు నిర్వహించుకోవాలి

### ఇబ్రహింపట్నం మండల పద్మశాలి సంఘ అధ్యక్షులు చాట్ల గణేష్




ఇబ్రహీంపట్నం జనవరి 30 (ప్రజా కలం ప్రతినిధి ) ఫిబ్రవరి 1 మండల కేంద్రం తో పాటు మండలం లోని గ్రామాలలో శనివారం ఫిబ్రవరి1వ తేదీ రోజున పద్మశాలి సంఘల సభ్యులు మార్కండేయ జయంతి సందర్భంగా మార్కండేయ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల పద్మశాలి సంఘ అధ్యక్షులు చాట్ల గణేష్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పద్మశాలి ఐక్యతకు నిదర్శనం మార్కండేయ జయంతి అని, జయంతి ని ఘనంగా నిర్వహించాలని సుచించారు. మండల గ్రామాల్లో పద్మశాలి ఐక్యతను చాటాలని అయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గం సభ్యులు కంఠం రాజ్ కుమార్, బుస రమేష్ , ఉడుత రాజు, గంగాధర్, మారుతి, శ్రీధర్ ,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఘన నివాళి



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 30(ప్రజా కలం) పట్టణంలోని టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు నివాసంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,కోరుట్ల నియోజకవర్గ ఎన్ ఎస్ యూ ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,తోగిటి నాగరాజు,రాకేశ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుంటుబనికి ఉదయం ఫౌండేషన్ చేయుత..



ఇబ్రహీంపట్నం జనవరి 30 (ప్రజా కలం ప్రతినిధి ) మండలం లోని వేములకుర్తి గ్రామానికి చెందిన కమల ప్రవళిక (30) అనే మహిళ గత నాలుగు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతు చేతిలో ఉన్న డబ్బులు ఖర్చు చేసి ప్రతిరోజు నిత్యం మెడిసిన్ కు ఉపయోగించడంతో ప్రస్తుతానికి బెడ్ రెస్ట్ లో ఉండగా, ఇద్దరు పిల్లల చదువులకు, భర్త కమల సాయికృష్ణా చిన్నపాటి హెూటల్ నిర్వహించడంతో వచ్చిన సంపాదన భార్య వైద్య ఖర్చులకు సరిపోవడం లేక గత కొన్ని రోజులుగా నిత్య అవసర సరుకులు లేక ఉదయం ఫౌండేషన్ ని సంప్రదించాగా గురువారం ప్రవళిక కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యంతో పాటు 15 రకాల నిత్యవసర వస్తువులు, రూపాయలు 1 వేయ్యి నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పంచతి బాలరాజ్, దొంతి మధు, పంచతి రాజేష్, పంచతి వేణుగోపాల్, బొల్లెం నరేష్, నాయకులు దేశేట్టి రాజరెడ్డి,కోటగిరి వెంకటస్వామి, గుడ్ల నాగరాజు పుప్పాల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కళాబృందం చే అవగాహన సదస్సు




మల్లాపూర్ జనవరి 30 ( ప్రజా కలం ప్రతి నిధి) జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు మల్లాపూర్ మండల ఎస్సై కొసన రాజు ఆధ్వర్యంలో మండలంలోని స్థానిక జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్లో పోలీస్ యొక్క చట్టాల పైన సైబర్ నేరాలు, గంజాయి నిర్మూలనపై, షీ టీం పై, ట్రాఫిక్ అవేర్నెస్, అనేక పలు పోలీస్ చట్టాల పైన, పోలీస్ కళాబృందం చే, పాటలు పాడి విద్యార్థులను చైతన్యం చేసినారు, ఇట్టి కార్యక్రమంలో స్థానిక ఎస్సై కొసన రాజు స ముఖ్య అతిథిగా హాజరై ఉన్నత చదువుల పట్ల జ్ఞానాన్ని పెంచుకొని కన్నవాళ్ళకి ఉన్న ఊరికి మంచి పేరు తెస్తారని పోలీస్ యొక్క చట్టాల్ని వివరించి చెప్పినారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, పోలీస్ కళాబృందం జగిత్యాల కళాకారులు పాల్గొన్నారు.

## మౌనం పాటించిన ఆర్జీ-1 ఉద్యోగులు..

గోదావరిఖని, జనవరి 30 : (ప్రజా కలం ప్రతినిధి)

సింగరేణి రామగుండం ఏరియా-1 జీఎం కార్యాలయ ఆవరణలో భారత ప్రభుత్వ హెూం వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆదేశానుసారం భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలను త్యాగం చేసిన వారి జ్ఞాపకార్థం పర్సనల్ మేనేజర్ రవీందర్రెడ్డి అధ్యక్షతనలో గురువారం అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఉదయం 11 గంటలకు ఉద్యోగులతో మౌనం పాటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలు అర్పించిన వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం అన్ని గనులు, కార్యాలయాలలో నిర్వహించడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి సాయిప్రసాద్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, సిఎంఓఐ ఇంచార్జ్ క్రాంతి, జియం ఆఫీస్ ఇంచార్జ్ రాజు, ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్రావు, ఎన్విరాన్మెంట్ డిజియం ఆంజనేయప్రసాద్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ బంగారు సారంగపాణి, శ్రావణ్ కుమార్, హన్మంతరావు, బీమా, వసంత్ కుమార్,వీరారెడ్డి, ఉమేష్, అక్బర్అలీ ఇతర అధికారులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.



## ఆదివాసి ఎరుకల సమస్యలను పరిష్కరించాలి

### - జిల్లా అధ్యక్షుడు అంగడి కుమారస్వామి

పెద్దపల్లి,జనవరి 30:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ఆదివాసి ఎరుకల సమస్యలను పరిష్కరించాలని జిల్లా అధ్యక్షుడు అంగడి కుమారస్వామి కోరారు. గురువారం జిల్లా కేంద్రంలో నియోజకవర్గ స్థాయి సమావేశం మానుపాటి ఎల్లయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు అంగడి కుమారస్వామి హాజరై మాట్లాడుతూ జిల్లాలో ఆదివాసి ఎరుకల ప్రజలు విద్య,ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ఆర్థికంగా,సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని ఆవేదన చెందారు. చాలా కుటుంబాలు పందుల పైన ఆధారపడి జీవిస్తున్నారని,వాటి పైన ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు శాస్త్రీయ పద్ధతిలో పెంపకానికి ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా చదువుకున్న పలువురు విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి లేక చాలా వెనుకబడి ఉన్నారని పేర్కొన్నారు. శాసనసభ్యులు విజయ రమణారావు ఆదివాసి ఎరుకల విద్యార్థినీ,విద్యార్థులను గుర్తించి పెద్దపల్లి మున్సిపాలిటీలో అవుట్ సోర్స్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి



చేశారు. అనంతరం పెద్దపల్లి మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు. తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమారస్వామి ప్రదాన కార్యదర్శి రాజేశం అధ్వర్యంలో పెద్దపల్లి మండల కమిటీ వేశారు. అధ్యక్షునిగా మానుపాటి యెల్లయ్య, ప్రదాన కార్యదర్శిగా కుర్ర శంకర్, ఉపాధ్యక్షునిగా మానుపాటి కనుకయ్య,సహాయ కార్యదర్శిగా సార్ల సాయిలు,కోశాధికారిగా మానుపాటి వెంకటేష్,ప్రచార కార్యదర్శిగా కేతిరి తిరుపతి,సలహదారులుగా మానుపాటి బొందయాలు,కార్యదర్శి రాయమల్లు,కార్య వర్గసభ్యులుగా మానుపాటి సమ్మక్క,సార్ల రాజేశ్వరి, మానుపాటి కనుకమ్మలను ఎన్నుకున్నారు.

## రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

### ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు - చివరి ఆయకట్టుకు ఎస్ఆర్ఎస్పి నీరు

### - డి 83,ఎస్ ఆర్ ఎస్ పి కాలువ 22 ఆర్ నుంచి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు

కాల్వశ్రీరాంపూర్,జనవరి30:(ప్రజా కలం ప్రతినిధి) చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మండలంలోని పెద్దరాత్ పల్లి గ్రామంలో గురువారం అర్ధరాత్రి ఎస్సారెస్పీ కాలువ నీటిని స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ అధికారంలో ఉండగా ఎస్సారెస్పీ కాలువల్లో పూడిక తీయకపోవడంతో చివరి ఆయికట్టుకు సాగునీరు అందలేదు అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి,కూనరం,ఎదులాపూర్,పెద్ద రాత్ పెల్లి,చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు సుమారు 50 లక్షల ఖర్చు చేసి కాల్వల్లో పూడిక తీయించడం జరిగిందన్నారు. పూడిక తీయించడంలో మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్య గౌడ్ తో పాటు మా కాంగ్రెస్ బృందం కష్టపడి పని చేసిందన్నారు. దీంతో చివరి ఆయకట్టువరకు సాగునీరు అంది ఈ వేసవిలో వరి పంటకు పుష్కలంగా ఎస్సారెస్పీ నీరు అందుతుంది అన్నారు. దీంతోపాటు ఈ కాలువల ద్వారా చెరువులు కుంటల్లోకి కూడా నీళ్లు వస్తున్నాయి అన్నారు. గత పదిహేళ్లుగా ఎన్నడు కూడా



ఎస్సారెస్పీ నీళ్ల చూడలేదని రైతులే స్వయంగా చెప్పుతున్నారని,సాగునీరు అందించి రైతుల పంటలు కాపాడడమే నా లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి,మాజీ జడ్పీటీసీ లంక సదయ్య,మండల అధ్యక్షులు గజనవేన సదయ్య,సింగిల్ విండోచైర్మన్ చదువు రాంచంధర్ రెడ్డి,సబ్బానీ రాజమల్లు,తుల మనోహర్ రావు,ఎండి మునీర్,పులి ఇంద్రకరణ్ రెడ్డి,సోనాయిటెంకం శివ,సునీల్ రావు,మాదాసు సతీష్,మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## అంత్యక్రియలలో పాల్గొన్న అంతర్గాం తహశీల్దార్

### - అంతర్గాం మండల ప్రజా పరిషత్ అధికారి మహమ్మద్ అబ్దుల్ ఆలీం అకాలమరణం

### - అంత్యక్రియలలో పాల్గొన్న తహశీల్దార్ తూము రవీందర్

గోదావరిఖని, జనవరి 30: (ప్రజా కలం ప్రతినిధి)

రామగుండం నియోజకవర్గం లోని అంతర్గాం మండలం ప్రజా పరిషత్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న అధికారి మహమ్మద్ అబ్దుల్ అలీమ్ బుధవారం గుండె నొప్పితో మరణించడంతో అతని ని సొంత గ్రామమైనటువంటి సిర్పూర్ కాగజ్ నగర్ లో గురువారం దహన సంస్కారాలు చేయగా ఎంపీడీవో కు చాలా దగ్గరి ఆత్మీయుడు, సన్నిహితుడు అయినటువంటి అంతర్గాం తహశీల్దార్, తెలంగాణ గెజిటెడ్



అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ దాహన సంస్కారాల్లో పాల్గొని పూలమాలవేసి ఘన నివాళులర్పించి, డోల మోయడం జరిగింది. అనంతరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ అంతిమయాత్రలో అంతర్గాం మండల ప్రజా పరిషత్ సూపరిండెంట్ కర్ణాకర్, రామగుండం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్, ఏపీఎం రమేష్, పెద్దపల్లి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యులు, ఆసిఫాబాద్ జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యులు, అంతర్గాం మండల ప్రజా పరిషత్ అధికారులు, సిబ్బంది, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

### ఎన్టీపీసీ స్టేజ్-2 ప్లాంట్ విస్తరణలో..

## ప్రభావిత ప్రాంతాల ప్రజల సమస్యలు పరిష్కరించాలి

### - స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

### - మాజీ ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు చందర్

గోదావరిఖని, జనవరి 30: (ప్రజా కలం ప్రతినిధి)

ఎన్టీపీసీ స్టేజ్-2 ప్లాంట్ విస్తరణలో ప్రభావిత ప్రాంతాల ప్రజల సమస్యలు



పరిష్కరించాలని, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటే చందర్ కోరారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వినతి పత్రం అందించారు. అనంతరం కోరుకంటి చందర్ మీడియాతో మాట్లాడారు. ఎన్టీపీసీ ప్రాజెక్టు ఏర్పాటు కోసం గతంలో 10 వేల ఎకరాలు సేకరించిందని, మళ్ళీ 600 ఎకరాలు భూసేకరణ చేస్తున్నదన్నారు. గత పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు ఇప్పుడు తేడా ఉందని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పోలీస్ పహారా నడుమ ప్రజా అభిప్రాయ సేకరణ నడుస్తుందన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ అంటే ప్రజల నుండి అభిప్రాయాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కుమ్మరి శ్రీనివాస్, నారాయణదాసు మారుతి, నూతి తిరుపతి, ఇరుగురాళ్ల శ్రావణ్, వడ్లకొండ మహేందర్ పాల్గొన్నారు.

## గాంధీ ఆశయాలను నిర్వీర్యం చేస్తున్న రేవంత్ సర్కార్

### - కాంగ్రెస్ 420 హామీలపై బీఆర్ఎస్ ఆగ్రహం - గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేత

### - మానీఫెస్టో కమిటీ చైర్మన్‌గా ప్రజలకు సమాధానం చెప్పాలే

### - అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసమే పని చేస్తా - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని,జనవరి 30:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

అధికారం కోసం ఆరు గ్యారెంటీలు,420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ఆ హామీలను అమలు చేయకుండా 420 రోజులు గడిపేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపులో బాగంగా మోసపూరిత మాటలతో పాలన చేస్తున్న రేవంత్ సర్కార్‌కు కళ్లు తెరిపించాలని కోరుతూ గురువారం మంథని పట్టణంలోని మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మాట్లాడుతూ ఆనాడే మహాత్మాగాంధీ స్థాపించిన కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఉండవద్దని చెప్పారని,కాంగ్రెస్ పార్టీ భవిష్యత్‌కార్యాచరణ గాంధీకి ముందే తెలుసని అన్నారు. ఇవ్వాల గాంధీల పేరు పెట్టుకుని ప్రజలను మోసం చేస్తూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కార్మికులు,కర్షకులు,రైతులు ఎవరూ బాగా లేరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గాంధీ పేరు చెప్పుకుంటూ ఆయన ఆశయాలను నిర్వీర్యం చేస్తున్నారని,ఈనాడు రాష్ట్ర ప్రజలు ఒక విచిత్రమైన పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అంటే ఒక నమ్మకం ఉండాలని, ముఖ్యమంత్రి అంటే ఒక ధైర్యం ఉండాలని,కానీ రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తూ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న రేవంత్ సర్కార్‌కు ఒక్కరోజు పరిపాలించే నైతిక హక్కు లేదన్నారు. నాడు ముఖ్యమంత్రి మాట్లాడితే ఏదో మేలు,అభివృద్ధి జరుగుతుందనే నమ్మకంలో ప్రజలు ఉండేవాళ్లని,కానీ ఈనాడు ముఖ్యమంత్రి మాట్లాడితే నవ్వుకునే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన విమర్శించారు. మానీఫెస్టో కమిటి చైర్మన్‌గా ప్రజలను నమ్మించి 420 హామీలకు రూపకల్పన చేసిన మంథని ఎమ్మెల్యే గడ్డ మీద నుంచే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కళ్లు తెరిపించాలని గాంధీని వేడుకుంటున్నానని అన్నారు. 1885 డిసెంబర్ 28న కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం అయిందని,స్వాతంత్ర్యం తీసుకువచ్చిన పార్టీ ఆవిర్బావం రోజున గత ఏడాది డిసెంబర్ 28న రైతులకు రైతు భరోసా వేస్తామని సీఎం ప్రకటించారని కానీ అమలు చేయలేదన్నారు. పథకాల పేర్లకు మాత్రం కొదవలేదు కానీ ఆచరణలో మాత్రం శూన్యమని ఆయన ఎద్దేవా చేశారు. అలాగే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరున రైతుకూలీలకు రూ. 12 వేలు అందిస్తామని చెప్పి మళ్లీ మోసం చేసిండ్లన్నారు. ఈనాడు ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలో వచ్చి ఇందిరమ్మను,పార్టీ ఆవిర్బావ దినోత్సవాన్ని,రాజ్యాంగాన్ని గౌరవించని పార్టీ దేశంలో ఎక్కడైనా ఉందా అంటే అది తెలంగాణ రాష్ట్రంలోని రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీనేనని ఆయన అన్నారు. ఉన్నత చదువులు చదువుకున్నా మీ కష్టాలు సోనియమ్మకు చెప్పి తీర్చుతానని,మానీఫెస్టోను తానే తయారు




చేస్తున్నానని గొప్పలు చెప్పిన మంథని ఎమ్మెల్యే మానీఫెస్టోలో పొందుపర్చిన 420 పథకాలపై సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మాయమాటలు,సాధ్యం కాని పథకాలను చెప్పి ప్రజలను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. పదేళ్ల పాటు ఆత్మహత్యలు లేని తెలంగాణగా తీర్చిదిద్దుకుంటే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆత్మహత్యల తెలంగాణగా మార్చారని,420 హామీల పుణ్యాన 410 మంది రైతులు,వంద మంది ఆటో డ్రైవర్లు 35 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకోగా 55మంది గురుకుల విద్యార్థులు ప్రభుత్వ నిర్లక్ష్య పాలనలో ప్రాణాలు కోల్పోయారని ఆయన వాపోయారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం,కేసీఆర్ నాయకత్వంలో ఆరులక్షలకు పైగా రేషన్‌కార్డులు ఇచ్చాయని,రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియను చేశామన్నారు. ఆనాడు తాము రేషన్ కార్డులు ఇచ్చామని ఏనాడు గొప్పలు చెప్పుకోలేదన్నారు. కనీసం సీలింగ్ కూడా విధించలేదని,రేషన్ కార్డు కల్గిన కుటుంబంలో ఎంత మంది ఉన్నా 20 కిలోల బియ్యం ఇచ్చేవారని,కానీ తాము మాత్రం కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమందికి ఐదు కిలోల చొప్పున ఇచ్చాయని తెలిపారు. అలాగే ఈనాడు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో పెట్టిన పథకంలో లబ్దిదారు కనీసం 20రోజులు ఉపాధి హమీ పనికి వెళ్లాలని నిబంధనలు పెట్టి గ్రామానికి 20 నుంచి 30 మందిని మాత్రమే ఎంపిక చేయడం విడ్డూరంగా ఉందనిఅన్నారు. ఓట్ల కోసం నోట్ల కట్టలతో వచ్చే మంథని ఎమ్మెల్యే నీతిని సమాజం, ప్రజలు గమనించాలని,మానీఫెస్టో కమిటి చైర్మన్‌గా అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని అన్నారు. తాము అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసమే పోరాటం చేస్తామని,ఎన్ని కుట్రలు,కేసులు పెట్టినా తాము వెనుకడుగు వేసేప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తగరం శంకర్ లాల్,ఏగోలపు శంకర్ గౌడ్,అరేపల్లి కుమార్,కాయిత సమ్మయ్య,కనవేన శ్రీనివాస్,పెగడ శ్రీనివాస్, పుప్పాల తిరుపతితోపాటు పార్టీ కార్యకర్తులు,తదితరులు పాల్గొన్నారు.

## విష పురుగు కుట్టి చికిత్స పొందుతూ పాఠశాల స్వీపర్ మృతి

కాల్వశ్రీరాంపూర్,జనవరి 30:(ప్రజాకలం ప్రతినిధి)పాఠశాలలో పనిచేసే స్వీపర్ కు విషపురుగు కుట్టి మృతి చెందిన సంఘటన మండలంలోని కిష్టంపేట గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన బండి మదనయ్య అనే అతను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పార్ట్ టైం స్వీపర్ గా పనిచేస్తున్నాడు.ఈనెల 26న గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలు ముగించుకొని సాయంత్రం జెండాను కిందికి దింపి స్టోర్ రూమ్ లో భద్రపరుస్తుండగా విషపురుగు కరిచింది.దాంతో ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులకు తెలుపగా మరుసటి రోజు కరీంనగర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించారు.పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తీసుకువెళ్లారు.చికిత్స పొందుతూ మదనయ్య మృతి చెందాడు.కుమారుడు బండి సతీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ పేర్కొన్నారు.



## అంతర్జాతీయ పోటీలకు పల్లవి విద్యార్థులు

పెద్దపల్లి,జనవరి 30:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి పల్లవి స్కూల్ 4వ విద్యార్థిని ఎస్.శ్రీ ఆధ్య,5వ తరగతికి చెందిన ఎస్.విహాన్ ఎస్ఓపి సెకండ్ లెవల్ అంతర్జాతీయ



గణిత ఒలంపియాడ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ శోభారాణి తెలిపారు.ఫిబ్రవరి 9న కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించే పోటీలకు హాజరవుతారని పేర్కొన్నారు.పోటీలకు ఎంపికైన విద్యార్థులకు గురువారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ శోభారాణి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవంతి,షాజియా,సంతోష్,విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ రాజశేఖర్ ను పరామర్శించిన మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్



కాల్వశ్రీరాంపూర్,జనవరి30:(ప్రజాకలం ప్రతినిధి)మండలంలోని చిన్నరాతుపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ బందెల రాజశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పిటల్లో చికిత్స పొంది ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు ఇట్టి విషయం తెలుసుకోన్న జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పుట్ట మధూకర్ జర్నలిస్ట్ శేఖర్ నివాసానికి వెళ్లి పరామర్శించరు.దైర్యం చెప్పి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శేఖర్ సోదరుడు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## నూతన కార్యాలయం వద్ద అవసరమైన వసతులు ఏర్పాటు చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,జనవరి 30:(ప్రజాకలం ప్రతినిధి)నూతన ఎంపిడిఓ కార్యాలయం వద్ద అవసరమైన వసతులు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి రైల్వే స్టేషన్ రోడ్



సమీపం లోని భవనంలోకి నూతనంగా తరలించిన ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పెద్దపల్లి ఆర్టిసి బస్సు డిపో కు ఎంపీడీవో కార్యాలయ భూమి ని అప్పగించినందున,ఎంపిడిఓ కార్యాలయాన్ని రైల్వే స్టేషన్ రోడ్డు లోని నూతన భవనంలోకి మార్చడం జరిగిందని అన్నారు.నూతన కార్యాలయం ముందు ఉన్న ఓపెన్ ప్లేస్ ను కూడా వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.నూతన కార్యాలయం వద్ద అవసరమైన వసతులు కల్పనకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ అధికారులకు పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థలు,పంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎంపిడిఓ కార్యాలయం పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పి సీఈఓ నరేందర్,ఎంపీడీవో శ్రీనివాస్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి ధర తగ్గింపుపై రైతుల ఆందోళన

పెద్ధపల్లి,జనవరి 30:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలంటూ పెద్దపల్లి వ్యవసాయం మార్కెట్లో గురువారం పత్తి రైతులు ఆందోళనకు దిగారు.గత మూడు రోజుల క్రితం రూపాయలు 7వేల నుంచి 7.500 వరకు పత్తి ధర ఉండగా గురువారం 5.500 మాత్రమే పెడుతూ రైతులను మోసం చేస్తున్నారని ఆగ్రహించిన రైతులు వ్యవసాయం మార్కెట్ ముందు రాజీవ్ రహదారిపై బైఠాయించి రస్తారోకోకు దిగారు.దీంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి.సీసీ అధికారులు మద్దతు ధరతో పత్తిని కొనుగోలు చేసే వరకు రాస్తారోకో చేస్తామని మద్దతు ధర కల్పించాలని రైతులు డిమాండ్ చేశారు.రైతుబంధు,రూ.2 లక్షల రుణమాఫీ వర్తించక ఇప్పటికే ఇబ్బందులు పడుతున్నామని,పత్తి ధర తగ్గడంతో ఆర్థికంగా నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తంచేశారు.పెట్టుబడులు,కూలీల ధరలు బాగా పెరిగాయని,అకాల వర్షాలతో దిగుబడులు తగ్గాయని,ధర తగ్గడంతో తమ పరిస్థితి మరింత అధ్వానంగా తయారైందని అన్నారు.సీసీఐ అధికారులు పత్తి ధర తగ్గించకుండా చూడాలని రైతులు కోరారు.విషయం తెలుసుకున్న సీఐ ప్రవీణ్ కుమార్,ట్రాఫిక్ సీఐ అనీల్ కుమార్,ఎస్సై లక్ష్మణ్ రావులు ఘటనా స్థలానికి చేరుకుని రైతులను శాంతిపజేసి,ట్రాఫిక్ ని క్రమబద్ధీకరించి వాహనదారుల రాకపోకలు కొనసాగేలా చేశారు.



# ప్రజా సేవకునిగా అభివృద్ధికి వారధిగా ఎల్లవేళలా ప్రజలకు అండగా ఉంటా

## - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



కాల్వశ్రీరాంపూర్,జనవరి30:(ప్రజాకలం ప్రతినిధి)తనపై నమ్మకంతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా అభివృద్ధి వారధిగా ఎల్లవేళలా అండగా ఉంటానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని కెజిన్ ఫంక్షన్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల,కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా హాజరై నాయకులకు,కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ.రైతుల పొలాలు తడిస్తే నా కడుపు నిండినంత సంతోషం అవుతుందని అందుకే టేలాండ్ ప్రాంతాలకు శాశ్వతంగా తాగునీరు అందించేందుకు పత్తిపాక రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కూడా పత్తిపాక రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం సానుకూలంగా ఉందని.కాల్వ శ్రీరాంపూర్ హుస్సేన్ మియా వాగుకు నిరంతరం సాగునీరు అందిస్తాను అన్నారు.అదేవిధంగా పెద్దపెల్లి బస్సు డిపో ఏర్పాటుకు సహకరించిన సిఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పెద్దపల్లి లో 50 పడకల ఆసుపత్రి ని 100 పడకలు చేయడం జరిగింది అన్నారు.ఎం. ఆర్. ఐ,ఇతర సేవలు త్వరలో ఈ ఆసుపత్రి లో జరుగుతాయన్నారు.కాల్వశ్రీరాంపూర్ నుంచి పొత్కపల్లి,గుంపుల,తనుగుల రోడ్ పనులకు నిధులు మంజూరు కాగా పనులు నడుస్తున్నాయి అన్నారు.వెన్నంపల్లి రింగ్ రోడ్డుకు 7 కోట్లు మంజూరు చేశానని త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.హుస్సేన్ మియా వాగు ద్వారా రైతులకు సాగునీరు అందించేందుకు నాతోపాటు సారయ్య గౌడ్ కూడా అహర్నిశలు కృషి చేస్తున్నారు అన్నారు.కాల్వ శ్రీరాంపూర్ లో గతంలో 30 పడకల ఆసుపత్రి ఉండగా బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆరు పడకలుగా మారిందని ఈ విషయంపై సీఎం దృష్టికి తీసుకు పోయానని త్వరలో 30 పడకల ఆసుపత్రి అవుతుంది అన్నారు. కిష్టంపేట లో మానేరు పై బ్రిడ్జి కట్టేందుకు కూడా సీఎం రేవంత్ రెడ్డిని కలవడం జరిగిందని,బ్రిడ్జి మంజూరుకు నిధులు తప్పకుండా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మానేరులో గుంటి మడుగు లో చెక్ డ్యామ్ కట్టాలని రైతుల ఆకాంక్షను గత 30 ఏళ్లుగా చూస్తున్నానని,అప్పటి ఐడీసీ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి గుంటిమడుగు ఎత్తిపోతల పథకం కు నిధులు మంజూరి చేయించే దశలోనే అప్పటి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అడ్డుపడ్డాడని ఈద శంకర్ రెడ్డి నాకు స్వయంగా చెప్పడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు.గుంటి మడుగు ప్రాజెక్టు కోసం తప్పకుండా కృషి చేస్తాను అన్నారు.14 రోజులు 280 కిలోమీటర్లు ఈ నియోజకవర్గంలో పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నానని ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం 13 నెలలోనే 1000 కోట్ల నిధులు సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో తీసుకు రావడం జరిగింది అన్నారు.

కార్యకర్తలు ఒక్కతాటిపై ఉండి కాంగ్రెస్ పెట్టిన పలు పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్లు మినిపల ప్రకాష్ రావు,రామిడి తిరుపతి రెడ్డి,ఈర్ల స్వరూప,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,మాజీ జడ్పీటీసీ లంక సదయ్య, మండల అధ్యక్షులు గజనవేన సదయ్య, సింగిల్ విండోచైర్మన్ చదువు రాంచంధర్ రెడ్డి, సబ్బానీ రాజమల్లు,తుల మనోహర్ రావు,ఎం డి మునీర్,పులి ఇంద్రకరణ్ రెడ్డి,బంగారి రమేష్,సోనాయిటెంకం శివ,సునీల్ రావు,మాదాసు సతీష్,మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## రాజ్యాధికారం లేకపోవడం తో బీసీ డాక్టర్లకు అన్యాయం జరుగుతుంది

### - ఉమ్మడి వరంగల్ జిల్లా డాక్టర్ అసోసియేషన్ బీసీ ఇంటలెచువల్ ఫోరం ఆధ్వర్యంలో బీసీ రాజకీయ యుద్ధభేరికి మద్దతు

### - హలో బిసి చలో వరంగల్ పోస్టర్ రిలీజ్ చేసిన డాక్టర్ అసోసియేషన్ సభ్యులు



హనుమకొండ జనవరి 30 ప్రజా కలం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో బీసీ డాక్టర్లకు అనేక అన్యాయాలు జరుగుతున్నాయని,బిసి నేత,టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి కూడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. హనుమకొండలోని ఆఫీసర్స్ క్లబ్ లో జరిగిన సమావేశం ఉమ్మడి వరంగల్ జిల్లా డాక్టర్స్ అసోసియేషన్ బిసి ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కూడా మాజీ చైర్మన్ సుందర్ రాజు యాదవ్ హాజరై మాట్లాడుతూ.. 76 సంవత్సరాల స్వతంత్ర దేశంలో ఇప్పటికి బీసీలకు అధికారం రావడం లేదంటే విభజించి పాలించిన రాజకీయ నాయకులు అనే కారణం ఇప్పటికీ బీసీలందరూ ఒకటయ్యాం. ప్రతి గల్లీ గల్లీలో వాడవాడలో మండల మండలంలో గ్రామాన బీసీలకు జరుగుతున్న అన్యాయం ఎస్పెషల్ గా ఈడబ్ల్యూఎస్ పైన జరుగుతున్న అన్యాయం పైన ప్రతిరోజు చర్చించాలన్నారు . ఎన్ని కుట్రలు చేసినా ఎన్ని కుతంత్రాలు చేసినా ఫిబ్రవరి 2 న బీసీ రాజకీయ యుద్ధభేరి జరిగే తీరుతుందన్నారు . లక్ష మందితో కాదు లక్షలాది మందితో యుద్ధభేరి జరగబోతుందన్నారు. ఈ యుద్ధ భేరి సభ లో డాక్టర్లు ముఖ్యపాత్ర పోషించాలన్నారు.ఎందుకంటే ప్రత్యక్షంగానో పరోక్షంగా ప్రతిరోజు కొన్ని వందల మందిని కలిసే డాక్టర్లు వాళ్ళ కులం ఆధారంగా వాళ్లు చైతన్య పరచడం లో ముందుండాలని కోరుతున్నాం. అనంతరం కూరపాటి రమేష్ మాట్లాడుతు.. తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో సుందర్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిసి రాజకీయ యుద్ధభేరి జరగబోతుందన్నారు. మా డాక్టర్ల తరఫున అందరం పూర్తి మద్దతుగా ఉండబోతున్నాం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న చీఫ్ రాష్ట్ర అధ్యక్షులు మాదం రజనీ కుమార్ యాదవ్,డాక్టర్ అసోసియేషన్ సభ్యులు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కూరపాటి రమేష్ డాక్టర్లు కూరపాటి రాధిక, లక్ష్మీనారాయణ,ఎర్రం శ్రీధర్ రాజు, అంబటి అజయ్,రోహిణి,లక్ష్మణ్,వరుణ్ బాబు,కల్పగిరి సుధాకర్, డాక్టర్ దీప, డాక్టర్ మూర్తి డాక్టర్ రవి,కొత్తగట్టు శ్రీనివాస్,రాము వడిదల,నాగేంద్రబాబు శిరీష్ ,ఫిరిష్మా తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండ డిఐఓ కు వినతి పత్రమిచ్చిన ప్రవేట్ జూనియర్ కాలేజీ యాజమాన్యం

### - ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో సీసీ కెమెరాలను రద్దు చేయాలి

హనుమకొండ జనవరి 30 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ డిఐఓ కార్యాలయం లో హనుమకొండ డిఐఓ గోపాల్ కి వరంగల్ ప్రైవేట్ జూనియర్ కాలేజ్ యాజమాన్యం కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఫిబ్రవరి 3 నుండి జరిగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు సీసీ కెమెరాలు పర్యవేక్షణలో జరపాలని ఇంటర్ బోర్డు కొత్త నిబంధనలు పెట్టడం జరిగిందని,దీని వలన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు వ్రాసే విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతారని అన్నారు. ఇంజనీరింగ్, మెడికల్,డిగ్రీ మరియు పీజీ ప్రాక్టికల్లో సీసీ కెమెరాల నిబంధన లేదని, కేవలం ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలో సీసీ కెమెరాలు పెట్టడం ద్వారా విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని, కావున ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో సీసీ కెమెరా నిబంధన ఎత్తివేయాలని హనుమకొండ డిఐఓ గోపాల్ గారికి ప్రైవేట్ జూనియర్ కాలేజీ యాజమాన్య ప్రతినిధులు



బృందం వివరించారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రైవేట్ జూనియర్ కాలేజి అసోసియేషన్ అధ్యక్షులు వద్దిరాజు సత్యనారాయణ రెడ్డి,సభ్యులు షైన్ కుమార్,వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, పెంతల అశోక్ రెడ్డి,జక్కుల రాజు, లెక్కల రాజిరెడ్డి, సురేందర్ రెడ్డి, జనగాం శివ,కందకట్ల నరేందర్,ఐలి కర్ణాకర్, సందీప్,జయపాల్ రెడ్డి డబ్బటా మహేష్,వెంకట్,కనకరాజు, బిక్షపతి,శ్రీరామ్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ఇంద్రసేన రెడ్డి,రుక్మాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీడీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డికి అభినందన వెల్లువ

పాలేరుజనవరి 30( ప్రజా కలం న్యూస్ ) చెరుకు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా కూసుమంచి మండలం ఈశ్వరమాదారం తాజా మాజీ సర్పంచ్ యర్రబోలు సూర్యనారాయణ రెడ్డి ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని పాలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీడీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డిని క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఆయన్ను అభినందించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సన్మానించి, స్వీట్లు పెట్టి అభినందించారు. సూర్యకు సీడీసీ చైర్మన్ గా ఎంపిక చేసినందుకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



నాయకులు ఎండీ.హాఫీజుద్దిన్, యడవల్లి రాంరెడ్డి, పెండ్ర అంజయ్య, ఎండీ ఖలీమ్, కేశవరెడ్డి, మొక్క ఉపేందర్, కొండా శ్రీనివాస్ రావు, మునుగంటి రాములు, మీరా, సైదులు, అంజిరెడ్డి, బెజవాడ శ్రీకాంత్, చిన్నం సంగయ్య, అంతోటి వెంకన్న, మాలే రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య...

మల్లాపూర్ జనవరి 30 ( ప్రజా కలం ప్రతినిధి)

ఎలుకల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలం లోని సిర్ పూర్ గ్రామం లో చోటు చేసుకుంది.ఎస్సై కొసన రాజు తెలిపిన వివరాల ప్రకారం మహ్మహాద్ ఖలీల్ పాషా అను అతను గత నాలుగు సంవత్సరాలుగా గల్ఫ్ దేశానికి వెళుతూ అక్కడ పని సరిగా లేకపోవడం తో తిరిగి స్వగ్రామానికి వచ్చాడు.గల్ఫ్ దేశానికి వెళ్లడానికి చేసిన అప్పులు ఎక్కువ కావడం తో బాధతో మనస్థాపానికి గురై బుధవారం మధ్యాహ్నం సిర్ పూర్ గ్రామం శివారు లో ఎల్లమ్మ గుడి దగ్గర ఎలుకల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న స్థానికులు హాస్పిటల్ తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మరణించాడని మృతుడి భార్య మహమ్మద్ రేష్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై కొసన రాజు తెలిపారు.

## వ్యవసాయ పంటల పరిశీలన కు వెళ్లిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులు



ఎండపల్లి, జనవరి 30 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామం లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులను వ్యవసాయ పంటల పరిశీలన కొరకు క్షేత్రస్థాయి పర్యటనకై విద్యార్థులను తీసుకువెళ్లినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి తెలిపారు మన భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశమని ఎక్కువమంది ప్రజలు వ్యవసాయం ఆధారిత రంగాలలో ఉపాధి పొందుతారని వివిధ శీతోష్ణస్థితులలో వివిధ ప్రాంతాలలో ఆయా కమతాల రకాలను అనుసరించి పంటల సాగు చేస్తారని విద్యార్థులకు వివరించడంతో పాటు గుల్లకోట గ్రామములో సాగు చేసిన వరి పత్తి మొక్కజొన్న పంటలను మరియు మామిడి తోట కూరగాయల సాగును విద్యార్థులకు వివరించి వారితో పరిశీలింప చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా వనభోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే 4 వ తరగతి విద్యార్థిని బుర్ర ఇందు ప్రియ జన్మదినం సందర్భంగా ఆమె తండ్రి బుర్ర విజయ్ విందు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది విందు భోజనం ఏర్పాటు చేసిన బుర్ర విజయ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎస్ రమాదేవి ఆర్ మాలతి వి ప్రశాంత్ ఎన్ నరేష్ కుమార్ కే కృష్ణారెడ్డి జి శిరీష తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య...

మల్లాపూర్ జనవరి 30 ( ప్రజా కలం ప్రతినిధి)

ఎలుకల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలం లోని సిర్ పూర్ గ్రామం లో చోటు చేసుకుంది.ఎస్సై కొసన రాజు తెలిపిన వివరాల ప్రకారం మహ్మహాద్ ఖలీల్ పాషా అను అతను గత నాలుగు సంవత్సరాలుగా గల్ఫ్ దేశానికి వెళుతూ అక్కడ పని సరిగా లేకపోవడం తో తిరిగి స్వగ్రామానికి వచ్చాడు.గల్ఫ్ దేశానికి వెళ్లడానికి చేసిన అప్పులు ఎక్కువ కావడం తో బాధతో మనస్థాపానికి గురై బుధవారం మధ్యాహ్నం సిర్ పూర్ గ్రామం శివారు లో ఎల్లమ్మ గుడి దగ్గర ఎలుకల మందు తాగడం తో స్థానికులు చికిత్స కొరకు హాస్పిటల్ తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మరణించాడని మృతుడి భార్య మహమ్మద్ రేష్మ పిర్యాదు



మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై కొసన రాజు తెలిపారు.

## మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి జనవరి 30

బుగ్గారం మండల కేంద్రంలోని కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి పూలతో ఘన నివాళులు అర్పించిన ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు ఈ సందర్భంగా కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు అందించిన మన జాతిపిత మహాత్మా గాంధీ అని తెలిపారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎండి అబ్దుల్ రహమాన్ ప్రిన్సిపాల్ బిసగోని రవి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## తెరాస నాయకుల నిరసన



బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి జనవరి 30: బుగ్గారం మండల కేంద్రంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు అనగా రైతు బంధు,రైతు భరోసా,రేషన్ కార్డ్,మరియు పెన్షన్ పెంపు లాంటి ఆరు గ్యారంటీల అమలు చేయకపోవడంతో ప్రజలకు మరియు రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నంది. దీంతో రైతులకు ప్రజలకు న్యాయం జరగాలని గురువారం రోజున బిఆర్ఎస్ పార్టీ బుగ్గారం మండల శాఖ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో నిరసన కార్యక్రమం చేపట్టి మహాత్మా గాంధీ చిత్రపటానికి వినతి పత్రం అందించారు.ఇట్టి కార్యక్రమంలో పార్టీ నాయకులు మండల అధ్యక్షులు గాలిపెల్లి మహేష్, చిర్నని మల్లేశం,పొన్నం సత్తన్న, దసర్తి చంద్రమోహన్, రహమాన్, కట్ట రాజేందేర్ యువజన అధ్యక్షులు, దొరగాండ్ల జగన్, చెనమాళ్ళ ప్రవీణ్, పాదం సత్తన్న, పొన్నం శంకర్, కొమ్మినేని విజయ్, పరుమల కొమురయ్య, నక్క నగేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్ట్ రాజశేఖర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే విజయరమణా రావు




కాల్వశ్రీరాంపూర్,జనవరి30:(ప్రజాకలం ప్రతినిధి)మండలంలోని చిన్న రాత్ పల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ బందెల రాజశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి.ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు.గురువారం రాజశేఖర్ ను ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పరామర్శించి ఆర్థిక సాయాన్ని అందించరు.అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.పరామర్శించిన వారిలో ఎమ్మెల్యే తో పాటు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి,మాజీ జడ్పీటీసీ లంక సదయ్య,మండల అధ్యక్షులు గజనవేన సదయ్య,సింగిల్ విండోచైర్మన్ చదువు రాంచంధర్ రెడ్డి,సబ్బానీ రాజమల్లు,తుల మనోహర్ రావు,ఎం డి మునీర్,పులి ఇంద్రకరణ్ రెడ్డి,సోనాయిటెంకం శివ,సునీల్ రావు,మాదాసు సతీష్,మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

### - చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు

జనవరి 30, ప్రజాకలం ప్రతినిధి.( వరంగల్/ పర్వతగిరి) గురువారం పర్వతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు. యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింసనే తన ఆయుధంగా మార్చుకొని తెల్లదొరలను భారతదేశ నుండి తరిమికొట్టిన మహోన్నతమైన వ్యక్తి మన మహాత్మా గాంధీ అని పేర్కొన్నారు. ఉప్పు సత్యాగ్రహంతో ప్రజలలో చైతన్య రగిలించి బ్రిటిష్ వారికి కంటిమీద కునుక్కు లేకుండా చేసిన మహాత్ముడు మనందరికీ ఆదర్శమన్నారు. మహాత్ముడి ఆశయ సాధనాల కోసం ప్రతి ఒక్క భారతీయ పౌరుడు పాటుపడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అయినవోలు దేవస్థానం డైరెక్టర్లు దారం పూర్ణచందర్, బందెల వెంకన్న, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, గోపనపల్లి దేవస్థానం డైరెక్టర్ బోట్ల వీరస్వామి, సీనియర్ నాయకులు పిన్నింటి సునీల్ రావు, మార్కొండయ్య, సురేందర్ రావు, మాజీ ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, జంగ సాంబయ్య, పోకల శంకర్, బోట్ల వెంకన్న తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సభ్యులు పాల్గొన్నారు.



### బిఆర్ఎస్ పార్టీ పక్షాన గాంధీ విగ్రహానికి

# వినతి పత్రం సమర్పణ



జనవరి 30, ప్రజాకలం ప్రతినిధి. ( వరంగల్/ పర్వతగిరి)

రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, మాజీ మంత్రి దయాకర్ రావు ఆదేశాల మేరకు పర్వతగిరి మండలంలో మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి విగ్రహానికి బిఆర్ఎస్ జిల్లా నాయకులు చింతపట్ల సోమేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీ మాదుగుల రాజు వినతి పత్రం సమర్పించారు. చింతపట్ల సోమేశ్వర్ రావు మాట్లాడుతూ, సాధారణ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన 420 హామీలను ఇస్తామని చెప్పి ఓట్లు దండుకొని ప్రభుత్వం గద్దెనెక్కి 420 రోజులు అవుతున్నా 6 గ్యారంటీల పథకాన్ని ప్రజలకు అందిస్తామని చెప్పి ఏ ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అందజేయలేక వైపల్యం చెందినాది కాంగ్రెస్ ప్రభుత్వం అని, రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా గ్రామ సభలు నిర్వహించి అందరి లబ్ధిదారులకు లబ్ధి పత్రాలు అందిస్తామని చెప్పి ఇవాళ కేవలం మండలంలో ఒక గ్రామానికి మాత్రమే పరిమితం చేయడం జరిగింది. వీరు చెప్పే మాటలకు చేసే చేతలకు పొంతన లేక విఫలమైన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అందరికి అందేలా చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఎక్కడికి అక్కడ ఎండా కడదామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మాజీ సర్పంచులు చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, ఏర్పుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మాదుగుల రాజు, మండల వైస్ ప్రెసిడెంట్ చింతల శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు బూర శ్యాము గౌడ్, మండల రైతు విభాగం అధ్యక్షులు. వెంకటరాజు, సోమారం గ్రామ పార్టీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జంగిలి యాకయ్య, మండల నాయకులు మహిళ నాయకురాలు శశిరేఖ, కుమార్ దేవా ఫర్టిలైజర్, నాగుల బాబు, సదానందం, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బద్రు నాయక్, సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల భాస్కర్, సి కె తండా మాజీ ఉపసర్పంచ్ రవీందర్ నాయక్, చిన్నపెల్లి అజయ్, రాములు, దబ్బెట నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

### - ఎల్లకొండలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.30,ఎంపీ నిధులు రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ..పనులు ప్రారంభించిన నాయకులు...!
### - రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పనిచేద్దాం..!
### - బీజేపీ పార్టీ వికారాబాద్ జిల్లా ఎస్సి మోర్చ అధ్యక్షులు బేగారి గాలయ్య,నవాబ్ పేట్ మండలాధ్యక్షులు చంద్రకాంత్...!



వికారాబాద్ జనవరి 30(ప్రజాకలం ప్రతినిధి )

ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వంతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని బీజేపీ పార్టీ వికారాబాద్ జిల్లా ఎస్సి మోర్చ అధ్యక్షులు బేగారి గాలయ్య,నవాబ్ పేట్ మండలాధ్యక్షులు చంద్రకాంత్ అన్నారు.గురువారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.30 లక్షలు,ఎంపీ నిధులు రూ.10 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు బీజేపీ పార్టీ వికారాబాద్ జిల్లా ఎస్సి మోర్చ అధ్యక్షులు బేగారి గాలయ్య,నవాబ్ పేట్ మండలాధ్యక్షులు చంద్రకాంత్,గ్రామస్తులు బీజేపీ సీనియర్ నాయకులు పులుగారి గోపాల్ రెడ్డితో కలిసి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు,డ్రైనేజీ,రైతువేదిక,పల్లె ప్రకృతి వనం మొదలైన అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరిగాయన్నారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని సంక్షేమాభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని చెప్పారు.పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ సాగించిన అవినీతి అక్రమాలు కాంగ్రెస్ పాలనలోనూ సాగుతున్నాయని విమర్శించారు. రేవంతరెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయటంలో విఫలమైందని ఎద్దేవా చేశారు.రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రజలే బుద్ధిచెప్పడం ఖాయమని అన్నారు.అభివృద్ధి పనుల విషయంలో ప్రజలే అధికారుల్లా వ్యవహరించి ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా నాణ్యమైన పనులు జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చ అధ్యక్షులు కావలి కర్ణాకర్ యాదవ్, మండల జనరల్ సెక్రెటరీ మల్లేశం,కార్యదర్శి మండల ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షులు అర్జున్,గ్రామ అధ్యక్షులు గోపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, సత్యనారాయణ, జగ్గయ్య, అర్జున్,పరమేష్,తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన

# మహాత్మా గాంధీ 77వ వర్ధంతి వేడుకలు



మధిర జనవరి 30( ప్రజాకలం న్యూస్)

మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అహింస,సత్యాగ్రహం అనే ఆయుధాలతో స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుకు నడిపించిన జాతిపిత మహాత్మా గాంధీ 77 వర్ధంతి సందర్భంగా భారతావనికి ఆ మహనీయుడు చేసిన సేవలను స్మరించుకుంటూ మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి వారికి ఘన నివాళు లు అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అహింసే ఆయుధంగా బ్రిటిషర్లతో పోరాడిన గొప్ప నాయకుడు మహాత్మా గాంధీ. ఆయన చూపిన పోరాట మార్గం ప్రపంచానికే ఆదర్శం. 250 ఏళ్లకుపైగా బ్రిటీష్ పాలనలో మగ్గిన భారతావని స్వేచ్ఛా వాయువులు పీల్చుకోవడానికి మహాత్ముడు చూపిన పోరాట పంథానే కారణం. గోపాల కృష్ణ గోఖలే పిలుపుతో గాంధీజీ 1915లో దక్షిణాఫ్రికా నుంచి భారత్ తిరిగి వచ్చారు. మిగతా స్వాతంత్రోద్యమ నాయకులతో కలిసి బ్రిటిషర్లు భారత్ వదిలి వెళ్లేంత వరకు పోరాటం చేశారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో మహాత్ముడు కీలక పాత్ర పోషించారు అన్నారు నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, కర్నాటి రామారావు, నిడమనూరి వంశీకృష్ణ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్ బాణావత్ వెంకటరమణ నాయక్ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆదిమూలం శ్రీనివాసరావు మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సాలిక సురేష్ డివిజన్ కమిటీ అధ్యక్షులు బోల్లెద్దు రాజేంద్ర, మోదుగు బాబు, రామారావు కోటా దేవిడ్ మైలవరపు చక్రి, ఎర్రగుంట రమేష్, దూదేకుల జానీ సింగర్ వెంకట్ మొదలగు వారు పాల్గొన్నారు.

# పలు శాఖల అధికారులకు సీపీఎస్ ఈయూ కాలమాని అందజేత



పాలేరు జనవరి 30 (ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండల కేంద్రంలోని గురువారం టీఎస్ సీపీఎస్ ఈయూ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో కూసుమంచి తహసిల్దార్ కరుణశ్రీ,ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి,సబ్ రిజిస్ట్రార్ ఎం.పద్మ,ఎంఈఓ రాయల వీరస్వామికి సీపీఎస్ యూనియన్ కాలమానిని జిల్లా బాధ్యులు వారి కార్యాలయాల్లో అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ మాట్లాడుతూ ఇటీవల కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన యూపీఎస్ విధానం అనేది సీపీఎస్ ఉద్యోగులకు ఉరిలాంటిదన్నారు.పాతపెన్షన్ విధానంలో ఉద్యోగి పదవీ విరమణ చేసిన అనంతరం ఉద్యోగి జీపీఎఫ్ లో దాచుకున్న డబ్బులు వందశాతం తిరిగి ఇచ్చేస్తారని,సీపీఎస్ విధానంలో అరవై శాతం ఇస్తారని,కానీ యూపీఎస్ విధానంలో మొత్తం సొమ్మును ప్రభుత్వమే తీసుకుంటూ మొండిచేయి చూపిస్తుందని ఆరోపించారు.దీనిలో భాగంగా కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన యూపీఎస్ గెజిట్ నోటిఫికేషన్ ను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ ఉద్యోగికి పెన్షన్ కల్పించడమనేది ప్రభుత్వాల బాధ్యత అని,ఉద్యోగికి పెన్షన్ అనేది డిమాండ్ గా మార్చడం బాధాకరమన్నారు.సీపీఎస్ ఉద్యోగులకు పాతపెన్షన్ పునరుద్ధరణ చేయాలనే ఆకాంక్షను వారు వెలిబుచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎ.బంగారయ్య,మండల బాధ్యులు మదనాచారి, నాగేంద్రబాబు,సందీప్,జి.మధు తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా

## మహాత్మ గాంధీ వర్ధంతి వేడుకలు



వికారాబాద్ జనవరి 30(ప్రజాకలం ప్రతినిధి )నవాబుపేట్ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి,పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మహాత్మా గాంధీ చేసిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు పూర్తి చేయనందుకు నిరసనగా నేడు నవాబుపేట బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు మహాత్మా గాంధీ ఫోటోకు వినతి పత్రము సమర్పి%శీ%చిన బీఆర్ఎస్ మండల నాయకులు.గౌరవ అధ్యక్షులు- పెట్లోళ్ల భరత్ రెడ్డి అధ్యక్షులు దయాకర్ రెడ్డి ముఖ్య సలహాదారు మహమ్మద్ గౌస్,ముఖ్య సలహాదారులు విజయ్ కుమార్, కార్యానిరాహావన అధ్యక్షులు శాంతి కుమార్ ప్రధాన కార్యదర్శి. మహేశ్వర్ రెడ్డి,కార్యానిర్వహణ కార్యదర్శి,మాణిక్ రెడ్డి ఎస్సి సెల్ ప్రెసిడెంట్ రాజు బీసీ సెల్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ గౌడ్ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి. సంతోష్ కుమార్ సోషల్ మీడియా అధ్యక్షులు తలారి శేఖర్ సోషల్ మీడియా ప్రధాన కార్య దర్శి కుమార్,సోషల్ మీడియా కన్వీనర్ వినోద్కార్య దర్శి,మహేష్ కార్యదర్శి ముకుంద్ రెడ్డి నాయకులు,ఊరడి బాలరాజు, మాణిక్ రెడ్డి,అల్లిపురం అంజయ్య, ఆనందం,భాగయ్య, లింగం, బి.ఆనంద్ కుమార్,పసుల రాజు,కే.అంజయ్య, రామ్ లక్ష్మణ్,జగదీష్ అన్న,పరమేష్,బీమ్ రావ్,భీమయ్య, పెంటయ్య, మల్లేశం,శేఖర్,నగేష్,మల్లేష్,జై కిష్టయ్య,ఫోన్ రాజు, గోవర్ధన్,ప్రభు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర ప్రిన్సిపల్ మందడి రవీంద్రారెడ్డి డాక్టరేట్



మధిర జనవరి 30( ప్రజా కలం న్యూస్) మధిర స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర ప్రిన్సిపల్ గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న చరిత్ర విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్ మందడి రవీంద్రారెడ్డికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటిస్తూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ విభాగం పత్రిక ప్రకటన విడుదల చేసింది. "ఆయిల్ సీడ్స్ కల్టివేషన్ ఇన్ హైదరాబాద్ స్టేట్ యాన్ ఎనలిటికల్ స్టడీ ఫ్రమ్ 1911-1948 అనే అంశంపై పరిశోధనా సిద్ధాంత గ్రంథాన్ని సార్వత్రిక విశ్వ విద్యాలయం చరిత్ర విభాగం సోషల్ సైన్సెస్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. దయాకర్ పర్యవేక్షణలో సమర్పించినందుకు డాక్టరేట్ డిగ్రీని ప్రకటించింది. డా. రవీంద్రారెడ్డి సూర్యాపేట జిల్లా మోతే మండలం సిరికొండ గ్రామానికి చెందినవారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవీంద్రారెడ్డి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ అరుణ, తెలుగు అధ్యాపకురాలు . ఇందిర, కామర్స్ అధ్యాపకురాలు సుజాత అధ్యాపకులు .అఫ్రోజ్ ,సురేష్ సుబ్బరాజు, ఫణీంద్ర కుమార్, శ్రీనివాసరావు, అనిత , వెంకటలక్ష్మి , జ్యోతి, హారిక, శివకుమారి మాధురి అధ్యాపకేతర సిబ్బంది అఫ్జల్ సునీల్ సత్యవతి, నాగలక్ష్మి, హరినాథ్ పాల్గొన్నారు.

### ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి

### బీజేవైఎం యువ నాయకులు పత్తేపురం మణికంఠరెడ్డి


వికారాబాద్ జనవరి 30(ప్రజాకలం ప్రతినిధి )



ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకంనీ సద్వినియోగం చేసుకోవాలని బీజేవైఎం యువనాయకులు పత్తేపురం మణికంఠరెడ్డి సూచించారు.ఇది కుల వృత్తికి సంబంధించిన వాళ్ళు అర్హులు మంగలి,చాకలి, కుమ్మరి,వడ్ల,కమ్మరి,వడ్డే,చెప్పులు కుట్టే వాళ్ళు,గంపలు అల్లేవాళ్ళు,తాపీ మేస్త్రి ( తాపీ మేస్త్రి కింద ఎవరైనా సరే పెట్టుకో వచ్చు) తాపీ మేస్త్రి పని చేసే వాళ్ళు. కులాలకు చెందిన వారు. దరఖాస్తు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇందుకు కావాల్సిన పత్రాలు ఆధార్ కార్డు,పాన్ కార్డు,అకౌంట్ బుక్ మొబైల్ నెంబర్ కి లింక్ ఉండాలి.దరఖాస్తు చేసుకున్న వెంటనే మీకు 5 నుంచి 7 రోజుల వరకు శిక్షణ ఇచ్చి బ్యాంక్ ద్వారా ఒక లక్ష రూపాయలు లోన్ ఇస్తారు. కేంద్ర ప్రభుత్వం నీరు పేదల కోసం ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## నేడువైరాలో మంత్రి పొంగులేటి పర్యటన

### - స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి పలు కుటుంబాలకు పరామర్శ.



ఖమ్మం జనవరి 30(ప్రజా కలం న్యూస్) ఖమ్మం గురువారం తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వైరా నియోజకవర్గంలో శుక్రవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5 గంటల నుంచి స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి పర్యటన కొనసాగుతుందని తెలిపారు. వైరా పట్టణంలో ఇటీవల మృతిచెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంపటి రంగారావు కుటుంబాన్ని, వైరా మండలంలోని విప్పలమడకలో రిపోర్టర్ మేడా సంపత్ మాతృమూర్తి మేడా రాణి మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా గరికపాడులో అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు తేళ్లూరి విజయరావును పరామర్శిస్తారని తెలిపారు. కావున స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

### సీడీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డికి
## దయాకర్ రెడ్డి ఘనంగా సత్కారం



ఖమ్మం జనవరి 30(ప్రజా కలం న్యూస్) ఖమ్మం నగరంలోని గురువారం కేన్ డెవలప్మెంట్ కౌన్సిల్ చైర్మన్ గా నియమితులైన యరబోలు సూర్యనారాయణ రెడ్డిని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కారించారు. నూతన కౌన్సిల్ బాధ్యులు దయాకర్ రెడ్డిని ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణతో పాటు కౌన్సిల్ సభ్యులను ఉద్దేశించి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ..మంత్రి పొంగులేటి సూచనల మేరకు చక్కెర కార్మాగార అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన యూత్ కాంగ్రెస్



పాలేరు జనవరి 30(ప్రజా కలం న్యూస్) పాలేరు గురువారం ఇందిరా గాంధీ, ప్రజా గాయకుడు గద్దర్ గార్ల పై భాజాపా కేంద్రమంత్రి బండి.సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి.శివ చరణ్ రెడ్డి, ఆదేశానుసారం పాలేరు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ మండలం, ఎదులాపురం మున్సిపాలిటీ,వరంగల్ క్రాస్ రోడ్డు సెంటర్ లో పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భానోత్.కిరణ్ కుమార్, ఆధ్వర్యంలో బండి.సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని డిమాండ్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి జిల్లా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల.అంజనీ,జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి కాస్థాల.క్రాంతి,పాలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇబ్రాహీం,ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కోటి.రమణ,రూరల్ మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్,బనోత్.హరి,రవీందర్, సాయి,నవీన్,మహేష్,శివ,సాంబ,మనోజ్,మహేష్,మున్న,సీనియర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు భూక్యా.సురేష్ నాయక్,ఎన్.పీ చారి,సీతారాములు,శేష్ రెడ్డి,రాజు, యువజన విభాగం నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

### కాంగ్రెస్ అసమర్ధ పాలన నిరసిస్తూ
## గాంధీ విగ్రహానికి వినతిపత్రం



మెదక్ జిల్లా, జనవరి 30 , పెద్ద శంకరంపేట ప్రతినిధి

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ పెద్ద శంకరంపేటలో గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా పేట మండల బి.ఆర్.ఎస్ నాయకులు గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాట్లాడుతూ 6 గ్యారంటీలు.. 420 హామీల అబద్ధపు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అన్ని విధాలుగా మోసం చేస్తుందని విమర్శించారు.. ఇప్పటికీ రైతులకు రైతు భరోసా వేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.. అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తూ పాలన కొనసాగిస్తుందన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మాణిక్ రెడ్డి.. సుభాష్.. అంజయ్య .. నరసింహులు.. అశోక్.. శ్రీనివాస్ వెంకట ..అశోక్.. దుర్గయ్య.. నాందేడ్ సాయిలు.. నగేష్.. శనిగరి సాయిలు ..బేతయ్య తదితరులు పాల్గొన్నారు...

## బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు హాలహత్ దేవ కుటుంబాన్ని పరామర్శించిన డిసిసిబి డైరెక్టర్ చావా వేణు

పాలేరు జనవరి 30 (ప్రజా కలం న్యూస్) తిరుమలాయపాలెం మండలం పరిధిలోని గురువారం సోలిపురం గ్రామ పంచాయతీ పరిధిలోని హాలవత్ తండాకు చెందిన హాలవత్ దేవ తండ్రి హాలవత్ వీర్యా అకాల మరణం చెందడంతో, సమాచారం తెలుసుకున్న డిసిసిబి డైరెక్టర్ చావా వేణు, మాజీ ఎంపిటిసి ధరావతు శంకర్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఆర్మీ రవి, హలవత్ తండాలోని వీర్య మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీర్యా కుటుంబ



సభ్యులకు అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తుల, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

### మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన
## భూ సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- నీటి వనరుల ఆక్రమణ, భూసేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం జనవరి 30( ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం నగరంలోని గురువారం ఫిబ్రవరి 12 లోపు నీటి వనరుల ఆక్రమణలు గుర్తించి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నీటి వనరుల ఆక్రమణ, భూసేకరణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ప్రతి 45 మీటర్లకు ఒక విభాగంగా పరిగణించి వాల్ నిర్మించడానికి ఒక బే యూనిట్ అంటారని, మొత్తం 17 కిలో మీటర్ల స్ట్రెచ్ లో 345 పైగా బే యూనిట్ లుగా నిర్మించాల్సి ఉంటుందని, వీటిలో 8.5 కిలో మీటర్ వరకు ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, మిగిలిన పట్టా భూమి సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ముందు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములలో పనులు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. వాల్ నిర్మాణానికి అవసరమైన పట్టా భూముల సేకరణకు పట్టాదారు వారీగా మ్యాపింగ్ చేసి వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. పట్టాదారులతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతూ భూ



సేకరణ వేగవంతంగా జరిగేలా చూడాలని, రాబోయే 15 రోజులలో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు. భూమి అప్పగించే కొద్ది భూ సార పరీక్షలు చేసి వాల్ నిర్మాణ పనులు చేపట్టాలని, అవసరమైతే అదనపు బృందాలను రంగంలోకి దింపి పనులు యుద్ధ ప్రాతిపదికన చేసి జూలై వరకు రెటైనింగ్ వాల్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని నీటి వనరుల వద్ద ఆక్రమణకు గురైన భూముల వివరాలను రెవెన్యూ మ్యాప్, నీటిపారుదల మ్యాప్, టౌన్ ప్లానింగ్ రికార్డులను పరిశీలించి సమన్వయంతో గుర్తించి ఫిబ్రవరి 12 లోపు వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఇరిగేషన్, రెవిన్యూ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదులో మాదిగల సాంస్కృతిక జాతర

**- ఫిబ్రవరి 7న లక్ష డప్పుల వెయ్యి గొంతుల మహత్తర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విస్తృత ప్రచారం**

**- ఎస్సీ బాయ్స్ హాస్టల్ నందు ప్రచారం నిర్వహించిన భద్రాచలం ఎమ్మార్పీఎస్ మండల నాయకులు**



ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం జనవరి 30

భద్రాచలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొక్క వినేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ బాయ్స్ హాస్టల్ నందు ఫిబ్రవరి 7న జరగబోయే లక్ష డప్పుల వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బొక్క వినేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షురాలు గుండె సుహాసిని మదిగ మాట్లాడుతూ.. మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ఫలితంగా సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పును విలువరించిందని ఆయన గుర్తు చేశారు. మడమ తిప్పని మహానేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వాన హైదరాబాదులో లక్ష డప్పులు వెయ్యి గొంతులు మహత్తర కార్యక్రమం తలపెట్టరని మాదిగ సోదరీ సోదరులు ఇంటికో డప్పు సంకనుపెట్టుకొని హైదరాబాద్ రావాలని వారు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసేంతవరకు పోరాటం కొనసాగుతుందని,వర్గీకరణ అయితేనే చదువుకుంటున్న యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆర్థిక అసమానతలు తొలగిపోతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంనకు విద్యార్థులు పెద్ద ఎత్తున హైదరాబాద్ నగరానికి తరలి రావాలని,బతుకులు మార్పు కోసం చదువుతూ జాతి ఉద్యమానికి సహకరిస్తే నే భవిష్యత్తు తరాలు తలరాతలు మారుతాయని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సూర్య వాణి మాదిగ మరియు భద్రాచలం మండల అధ్యక్షురలు గుండే సుహాసిని మాదిగ ఎమ్మార్పీఎస్ మహిళా మండల ఉపాధ్యక్షురాలు తిప్పనపల్లి సమ్మత మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క సీనియర్ నాయకులు బొక్క రాంబాబు మాదిగ మిరియాల రమాదేవి మాదిగ సీనియర్ నాయకులు బొక్క రాంబాబుమదిగ, కనుకు శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యుడు అరెస్ట్

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక జనవరి 30

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలో బుధవారం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ సమక్షంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు, వివరాల్లోకి వెళితే.... ఎటపాక మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని విస్సాపురం పంచాయతీ చెరువు గుంపు గ్రామ శివారి అటవీ ప్రాంతంలో కిష్టవరం ఏరియా కమిటీ, మావోయిస్టు పార్టీకి చెందిన సోడి.పొజ్జ అలియాస్ లలిత్ ను ఎటపాక పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు, పూర్తి వివరాలను జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మీడియా ముఖంగా తెలియజేశారు, సోడి.పొజ్జ చత్తీస్గఢ్ రాష్ట్ర, సుక్మా జిల్లా , గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగారం పంచాయతీ గుండిగూడ గ్రామానికి చెందిన వ్యక్తి అని తెలిపారు, అరెస్టు అయిన వ్యక్తి బాల్యం నుంచే గొల్లపల్లి ఏరియాలో బాలల సంఘంలో పనిచేశాడని అదేవిధంగా 2011 సంవత్సరం వరకు కొనసాగాడని తెలిపారు, అనంతరం 2011 సంవత్సరం నుంచి సింగారం ఆర్టిసి మిలిషియా కమాండర్ అయినటువంటి మడకం రాజు ఏ సి ఎం ఆధ్వర్యంలో నియమించబడి 2013 డిసెంబర్ నెల వరకు పనిచేసేయడమే తెలిపారు, 2017 సంవత్సరం మార్చి నెలలో ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని పిడమల అడవి ప్రాంతంలో భద్రతా సిబ్బందికి మరియు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పులలో పాల్గొన్నాడని ఈ ఘటనలో ఇద్దరు భద్రతా సిబ్బంది మరణించారని తెలిపారు, 2017 వ సంవత్సరం సెప్టెంబర్ నెలలో గొల్లపల్లి పోలీస్ స్టేషన్



పరిధిలోని ముసలిమడుగు ఇస్తాను వాగు మధ్య గల అడవి ప్రాంతంలో పోలీసులపై మావోయిస్టులు చేసిన దాడిలో కూడా ఉన్నాడని తెలిపారు, 2019 జూన్ నెలలో చత్తీస్గఢ్ రాష్ట్రంలోని మున్నార్ అటవీ ప్రాంతంలో భద్రతా సిబ్బందికి మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పులలో ఉన్నాడని ఈ ఘటనలో ఇతనికి బుల్లెట్ గాయం అయ్యిందని ఈ ఘటనలో ఇద్దరు మావోయిస్టులు కూడా మరణించారని తెలిపారు, అరెస్టు కార్యక్రమంలో భాగంగా పట్టుబడ్డ మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యుడు నుంచి గ్రానైట్ ఒకటి మరియు మావోయిస్టులకు చెందిన కరపత్రాలు వెయ్యి రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నమని తెలియజేశారు, పట్టుబడిన మావోయిస్టు సభ్యుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కె.ధీరజ్ (ఐపీఎస్) అడిషనల్ ఎస్పీ (అడ్మిన్), జగదీష్ ఆడహల్లి ఐపీఎస్, ఓ ఎస్ డి రంపచోడవరం, చౌరాసియా, ఇన్స్పెక్టర్ డిబై 141 బి ఎన్ సి ఆర్ పి ఎఫ్ మరియు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మీడియా ముసుగులో గంజాయి స్మగ్లింగ్

**- నిఘా వేసి పట్టుకున్న నార్కోటిక్ అధికారులు**




ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం జనవరి 30

మీడియా ముసుగులో నిషేధిత గంజాయి అక్రమ రవాణా చేస్తూ ఇద్దరు వ్యక్తులు నార్కోటిక్ పోలీసులకు పట్టుబడ్డారు. కారుకు ప్రెస్ స్టిక్కర్ తగిలించుకుని, గంజా యిని దర్జాగా దాటించేద్దాం అనుకున్నారు. అధికారులకు పక్కా సమాచారం అందడంతో నిఘా పెట్టిన అధికారులు పట్టణంలోని బ్రిడ్జి పాయింట్ చెక్ పోస్ట్ వద్ద భద్రాచలం నుండి బూర్గంపాడు వైపు వెళ్తున్న కారును తనిఖీ చేశారు. ఈ కారులో 80 కేజీల గంజాయి లభ్యమైంది. అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా, మరొక వ్యక్తి అధికారులను చూసి పారిపోయినట్లు సమాచారం. పట్టుబడిన వ్యక్తులు బూర్గంపహాడ్ మండలంలో పత్రికా విలేకరులు కావడం గమనార్హం. పట్టుబడిన గంజాయి విలువ రు. 40 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

## పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పర్యాటక ప్రదేశాల అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం జనవరి 30( ప్రజా కలం న్యూస్)

జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై సంబంధిత అధికారులతో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సమీక్షించారు. నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా, పులిగుండాల ప్రాజెక్ట్, వెలుగుమట్ల అర్బన్ పార్క్ వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రణాళికల గురించి, ఎకో టూరిజంపై సమీక్షలో సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాలోని పలు పర్యాటక ప్రాంతాల వద్ద తలపెట్టిన అభివృద్ధి పనులు, ప్రస్తుత స్థితిగతులను వివరిస్తూ జిల్లా అటవీ అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పర్యాటకంగా జిల్లా అభివృద్ధికి, ప్రత్యేకంగా ఖమ్మం జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ వద్ద 40 ఫీట్ల రోడ్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్కింగ్ ఏరియా ఉండాలని, లోపల ఎటువంటి ప్లాస్టిక్ అనుమతించడానికి వీలులేదని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను ప్లాస్టిక్ ఫ్రీ చేయాలని, లోపల క్యాంటీన్ లో కూడా ప్లాస్టిక్ ఉండవద్దని అన్నారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ లో చిన్న పిల్లల ప్లే ఏరియా, బోటింగ్ ఏరియా అభివృద్ధికి చర్యలు చేపట్టాలని అన్నారు. పార్క్ లోపల రోడ్డు నిర్మాణం చేయాలని అన్నారు. పులిగొండలో క్యాంప్ సైట్ క్రియేట్ చేసుకునే విధంగా పనులు పూర్తి చేసి ఏకో టూరిజం ట్రిప్ నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్, పులిగొండ పర్యాటక ప్రాంతాల వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, వీటికి వచ్చే మార్గాలను వివరిస్తూ కూడా బోర్డులు ఏర్పాటు చేయాలని, విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఖమ్మం జిల్లా పర్యాటక ప్రాంతాలు, ఎకో టూరిజం కు బ్రాండింగ్ వచ్చేలా నూతన లోగో, ట్యాగ్ లైన్ తయారు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అటవీ పార్క్, కాటేజీ అభివృద్ధి పనులు డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పాలేరు లేక్ వద్ద పిక్నిక్ స్పాట్ అభివృద్ధి చేయాలని, ఇక్కడ ప్రజలు అధికంగా వచ్చేలా జాతీయ రహదారి దగ్గర ప్రచార హోర్డింగులు ఏర్పాటు కావాలని అన్నారు. పాలేరు లేక్ వద్ద బోటింగ్, క్యాంటీన్, పిక్నిక్ స్పాట్, పిల్లలు ఆడుకునేందుకు ప్లే ఏరియా, బర్డ్ వాచింగ్ సౌకర్యం సిద్ధం చేయాలని, దీని నిర్వహణకు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి పర్యాటక ప్రాంతం వద్ద టాయిలెట్స్ శుభ్రంగా మెయింటేన్ చేయాలని అన్నారు. పురావస్తు శాఖ పరిధిలో ప్రదేశాలు శుభ్రంగా ఉంచుకోవాలని, అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని, సెల్ఫీ పాయింట్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఖమ్మం ఖిల్లా వద్ద రోప్ వే నిర్మాణ పనులకు ప్రజలతో చర్చించి, చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రోప్ వే కు 500 కిలోమీటర్ల దూరంలో పార్కింగ్ ఏరియాను గుర్తించాలని అన్నారు.ఖమ్మం ఖిల్లా వద్ద పురావస్తు శాఖ సమన్వయంతో ముందుగా అవసరమైన మరమత్తులు చేపట్టి పర్యాటకులను ఆకర్షించాలని, స్కూల్ విద్యార్థులు, జర్నలిస్టులు, జిల్లా అధికారులతో ఖిల్లాకు హిస్టరీ వాక్ ప్లాన్ చేసుకోవాలని, జాఫర్ బావి వద్ద మార్చి నెలలో సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించేలా ప్లాన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్, డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, టూరిజం జిల్లా అధికారి సుమన్ చక్రవర్తి, ఇరిగేషన్, దేవాదాయ, అటవీ, రెవిన్యూ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగను కలిసిన నారపోగు వెంకట్


**పద్మశ్రీ అవార్డు గ్రహీత కృష్ణ మాదిగకు శుభాకాంక్షలు తెలిపిన నారపోగు - వేయి గొంతులు లక్ష డప్పులు ఒక సంచలనాత్మక నిర్ణయం**

**అధినేతను శాలువాతో సన్మానించి సంపూర్ణ మద్దతు ప్రకటన - అధినాయకుని ఆశీర్వాదం తీసుకున్న నారపోగు**

తల్లాడ జనవరి 30, ప్రజాకలం న్యూస్

పద్మశ్రీ అవార్డు గ్రహీత, సామాజిక ఉద్యమాల పితామహుడు, అభినవ అంబేద్కర్ మందా కృష్ణ మాదిగను కాంగ్రెస్ పార్టీ యువనేత,రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్ కలిశారు. గురువారం హైదరాబాదులోని కృష్ణ మాదిగ క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.సామాజిక ప్రజా సంబంధాలలో భారతదేశంలో ఉన్నతమైన అవార్డు పద్మశ్రీ కి కృష్ణ మాదిగ ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయన తన అనుచరులతో మరియు కొంతమంది ఎమ్మార్పీఎస్ సహచరులతో కలిసి అవార్డు గ్రహీత కృష్ణ మాదిగకు ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. వేల గొంతులు.. లక్ష డప్పుల బహిరంగ సభకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.వేల గొంతులు లక్ష డప్పులు అన్న నినాదం ఒక అసమాన్యమైన, చారిత్రాత్మకమై నినాద మని అటువంటి మహోత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అణగారిన వర్గాల ఆత్మీయ బంధువు ఇటువంటి వినూత్న కార్యక్రమాలు తలపెట్టడం ఒక్క కృష్ణ మాదిగకే సొంతమని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు,ఈ వర్గీకరణ లక్ష్యసాధనలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అనుకూలంగా ఉందని, వర్గీకరణ కోసం ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రుల ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.పద్మశ్రీ అవార్డు రావడంతో ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి, ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇశ్నేపల్లి అశోక్ మాదిగ,జిల్లా నాయకులు దారెల్లి వెంకటేశ్వరరావు మాదిగ తదితరులు ఉన్నారు.

**హైదరాబాద్ దద్దరిల్లేలా సభ – మందా కృష్ణ మాదిగ..** ఫిబ్రవరి 7న తలపెట్టిన వేల గొంతులు..లక్ష డప్పుల బహిరంగ సభ హైదరాబాద్ దద్దరిల్లేలా ఉండాలని మందకృష్ణ మాదిగ ఆయనను కలిసిన



నాయకులకు సూచించారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ సభ వైపే చూసేలా జన సమీకరణ జరగాలన్నారు. కుంభమేళాను తలపించేలా ఉండాలని వెనకబడిన వర్గాల కోసం వర్గీకరణ ఆవశ్యకతను తెలియజేసేలా సిద్ధం చేయాలన్నారు. సోదరుడు నారపోగు వెంకట్ సభకు మద్దతు ప్రకటించడం పట్ల అభినందించారు.



## మానవత్వానికి మారు పేరుగా నిలుస్తున్న డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్

### -పేద ప్రజలకు తక్కువ ఖర్చు తో వైద్య సేవలు అందిస్తున్న పవన్ సాయి హాస్పిటల్ అధినేత

అడ్డగూడూర్/జనవరి30(ప్రజాకలం ప్రతినిధి)

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కడారి లలిత కుమారస్వామి దంపతులు చాలా నిరుపేదలు ఉండటానికి ఇల్లు కూడా లేని పరిస్థితి జీవన ఉపాధి కోసం గొర్రెలు కాపు కాసుకుంటూ జీవనం సాగిస్తున్నారు బుధవారం రోజున సాయంత్రం వేరే ఊరు నుండి ఇంటికి వస్తుండగా పెరిక కొండారం దగ్గర యాక్సిడెంట్ అయ్యింది కడారి లలిత కి కాలు విరిగి నుజ్జు నుజ్జు అయ్యింది వారి భర్త కుమారస్వామికి తీవ్ర గాయాలు అయినాయి చికిత్స కోసం హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లగా చాలా పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుందని చెప్పగా డబ్బులు కట్టలేని పరిస్థితులు ఉ ఒడడంతో వారు మళ్లీ పవన్ సాయి హాస్పిటల్ కి రావడంతో నిరుపేదలను చూసి చలించిపోయి చాలా తక్కువ ఖర్చుతో వైద్యం చేసి కుటుంబానికి అండగా నిలిచిన మనసున్న మహారాజు పవన్ సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆలెట్ శ్రీనివాస్ గౌడ్.. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాకు దేవుడులా ఆదుకున్నాడని జీవితాంతం రుణపడి ఉంటామని డాక్టర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## అడ్డగూడూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డ్రోన్ సహాయంతో బ్లడ్ శాంపిల్స్ తరలింపు

అడ్డగూడూరు/జనవరి 30(ప్రజాకలం ప్రతినిధి)

అడ్డగూడూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ లక్షణాలు వున్నా వ్యక్తుల 16 మంది వ్యక్తుల నుండి శాంపిల్స్ తీసి డ్రోన్ ద్వారా రామన్నపేట ఏరియా ఆసుపత్రికి పంపి అక్కడినుండి బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా అడ్డగూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భరత్ రాథోడ్ మాట్లాడుతూ ఈ డ్రోన్ సేవల ద్వారా ప్రతి ఒక్క మారుమూల గ్రామాలకు వెళ్లి అక్కడున్నటువంటి టీ బి లక్షణాలు కలిగిన వారి నుంచి శాంపిల్స్ తీసి త్వరగా ఆస్పత్రులకు పంపించడం వల్ల వారికి టీబీ ఉన్నట్లయితే వారికి మెరుగైన వైద్యంతో పాటు తక్కువ సమయంలో వారికి మందులు అందించడం ఈ డ్రోన్ చాలా ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో పబ్లిక్ హెల్త్ నర్స్ శారద,సూపర్వైజర్ సరోజినమ్మ,ఎయిమ్స్ సిబ్బంది విద్యాసాగర్. నందాకిశోర్. డ్రోన్ పైలెట్స్. ఏఎన్ఎం మరియా రాణి, ఆశలు స్వరూప, సునీత, కవిత, మగ్దలీల తదితరులు పాల్గొన్నారు

## చేనేత కళాకారుల పనితీరు అద్భుతం

### నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ విద్యార్థుల బృందం

భూదాన్ పోచంపల్లి :జనవరి 30,(ప్రజా కలం ప్రతినిధి)

చేనేత కళాకారుల పనితీరు అద్భుతం అని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ విద్యార్థుల బృందం అభిప్రాయపడ్డారు .పట్టణ కేంద్రంలోని చేనేత సహకార సంఘాన్ని సందర్శించి చేనేత వస్త్రాలను పరిశీలించారు అనంతరం పునర్వి కళా హ్యాండ్లూమ్స్ సందర్శించారు సాయిని భరత్ విద్యార్థులకు చేనేత వస్త్రాల తయారీని డిజైన్లను వివరించారు. చేనేత మగ్గం పై కళాకారులు నేస్తున్న చీరలను స్వయంగా పరిశీలించారు .చేనేత కళాకారుల పనితీరు అద్భుతంగా ఉందని ఫ్యాషన్ రంగానికి చేనేత వస్త్రాలు ఎంతో ఉపకరిస్తాయని అన్నారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on X@SCRailwayIndia
ద.మ.రైల్వే యొక్క టెండరు ప్రకటన వివరాలను మా వెబ్సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును

**టెండరు ప్రకటన**

PUB/0087

ఈ దిగువ పనుల కోసం భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ డివిజన్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు **24.02.2025**న **11.30 గం.ల** వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఓపెన్ టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.1. టెండరు నెం. వై/ఎస్‌జి/36/2024-25/18 తేది 28.01.2025. పని పేరు: హైదరాబాద్ డివిజన్: (1) పిసిఎంఇ కార్యాలయం, మొదటి అంతస్తు, 'బి' బ్లాక్, రెయిల్ నిలయం లోని పిసిఎంఇ ఛాంబర్, కాన్ఫరెన్స్ హాల్ అధికారుల మరియు సిబ్బంది టాయిలెట్లు మరియు ఎంట్రెన్స్ పోర్టికో పునరుద్ధరణ. (2) జడ్‌సిఇటిఐ/నార్త్ లాలా గూడ వద్ద శిక్షణ సదుపాయములు పెంపుదల ఫేజ్-II పనులు & (3) ఏడవ బెటాలియన్/ఆర్‌పిఎస్ఎఫ్ / మౌలాలి/ హైదరాబాద్ వద్ద స్టోర్ రూంలతో యూనిట్ డ్రైవ్ మరియు వెట్ క్యాంటీన్ కోసం రెండంతస్తుల భవనం నిర్మాణం. (4) కాచిగూడ - కాచిగూడ వద్ద ఫ్లోర్ వీల్ లేత్ క్రింద సిఎన్‌సి స్థాపన మరియు పనిచేయించు పనికి సంబంధించి టెలికాం ఏర్పాట్లు - టెలికాం ఏర్పాట్లు. సుమారు విలువ (రూ.) 16521485.64. ఇఎండి (రూ.) 232600.

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, హైదరాబాద్

A0115

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి


## నేటి నుండి శ్రీ మార్కండేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

భూదాన్ పోచంపల్లి, జనవరి 30,(ప్రజా కలం ప్రతినిధి:)

పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయం 48వ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభం కానున్నట్లు దేవాలయ అధ్యక్షుడు సీత సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈనెల 31న పవిత్ర ఉత్సవాలు, ఫిబ్రవరి 1న శ్రీ మార్కండేశ్వర స్వామి బ్రహ్మోత్సవం, లక్ష పుష్పార్చన, 2న విఘ్నేశ్వర స్వామి పూజ, ధ్వజారోహణం, 3న శివపంచాయత యజ్ఞం, లక్ష బిల్వార్చన, శ్రీ రామచంద్ర స్వామి కళ్యాణం, 4న లక్ష గాయత్రి మహాయజ్ఞం, శ్రీ భద్రావతి భావనా రుషి స్వామి కళ్యాణోత్సవం, 5న శ్రీ పార్వతీ పరమేశ్వర స్వామి కళ్యాణోత్సవం, 6న సహస్ర ఘటాభిషేకం, సాంస్కృతిక కార్యక్రమాలు, 7న రథోత్సవ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షుడు భారత ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి ఇంజమూరి యాదగిరి, ధర్మకర్తలు చిక్క వెంకటేశం, వనం కృష్ణ, జిట్ట చంద్రమౌళి, మెరుగు యతీనందం, నక్క రామచంద్రం, ఆటిపాముల నగేష్, పెండెం పాండు, బడుగు బాలామణి, గుండు జయలక్ష్మి, దునుక పద్మావతి, పొట్ట బత్తిని శిరీష ఉన్నారు.



## ముంబై గంగపుత్ర మహిళల పసుపు కుంకుమ వేడుకలు



ముంబై,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 30:ముంబై మహానగరంలో ఇంచుమించు 50ఏళ్ల నుంచి నివసిస్తున్న జిల్లా మంచిర్యాల మండలం దండపెల్లి పెద్దపేట్ గ్రామ వాస్తవ్యులున్నారు.

ఐతే "పెద్దపేట్ గంగపుత్ర సంఘం" గోరేగావ్ వెస్ట్ మహిళ మండల్ ఆధ్వర్యంలో "పసుపు కుంకుమ" కార్యక్రమం పశ్చిమ గోరేగావ్ లోని గణేష్ నగర్ సొసైటీ హాల్లో జరిపారు. దీనిని గ్రామస్తులైన బొల్లు మల్లేష్, రణవేని నర్సింగ్, రణవేని లక్ష్మణ్, నర్మల సతీష్, కల్లూరి వెంకటేష్ ల చొరవతో గత 4ఏండ్ల నుంచి తమ జాతి మహిళ లోకం కోసం ఏర్పాటు చేస్తున్నట్లు తెల్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శివసేన ఉద్ధవ్ ఠాక్రే పార్టీ మహిళ శాఖ సంఘటక్ లక్ష్మి బాటియా, ఉద్యమ జర్నలిస్ట్ మూలనివాని మాలజీ, కార్మిక నేత చౌవల్ రమేష్ లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మి బాటియా మాట్లాడుతూ తెలుగు మహిళలాంటే తనకు చాలా అభిమాన మని, చాలా శ్రమజీవులని కొనియాడారు.

తమకు అన్ని రకాల చేదోడు వాదోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. త్వరలో మద్య పానీయాల నిషేధం కోసం తమ పార్టీ తరఫున ఉద్యమం చేపట్టనున్నామని తెల్పారు. చౌవల్ రమేష్ మాట్లాడుతూ పురుషులు సారా సేవించడం వల్ల తమ కనిష్ఠ మధ్యతరగతి ప్రజల జీవితాలు ఎలా నాశనం అవుతున్నాయో చక్కగా వివరిస్తూ, దాని నుంచి విముక్తి పొందే మార్గాలు తెల్పారు. అనంతరం స్త్రీలు తమ సంప్రదాయ పద్ధతిలో పసుపు కుంకుమ కార్యక్రమాన్ని ఆనందంతో జరిపారు. ఇందులో బొల్లు రాజేశ్వరి, రణవేని మల్లీక, పర్రే సత్తవ్వ, రణవేని గంగాభవాని, నర్మల సరస్వతి, రణబోయిన గంగవ్వ, కల్లూరి లక్ష్మి, నర్మల స్వప్న, నర్మల సత్తక్క తదితర్లు విజయవంతం చేశారు.

## మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళికి ఘన సన్మానం



గజ్వేల్:30 జనవరి

( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 18 వ వార్డు లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వార్డు ప్రజల ఆధ్వర్యంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళికి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వార్డు ప్రముఖులు మాట్లాడుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ గా ఐదు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా మా వార్డు ప్రజల ఆధ్వర్యంలో రాజమౌళికి ఘన సన్మానం చేయడం జరిగిందని మా వార్డు కౌన్సిలర్ గా ఎన్నికై వార్డ్ అభివృద్ధికి విశేష కృషి చేసిన రాజమౌళి సేవలు అభినందనీయమని ఒక ప్రభుత్వ ఉద్యోగిగా మంచి గుర్తింపు పొంది రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకొని, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిం చారు. అనంతరం మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ 18 వ వార్డు ప్రజలకు రుణపడి ఉంటానని నాకు సేవ చేయడానికి అవ కాశం ఇచ్చిన 18వ వార్డు ప్రజలకు పదవి ఉన్న లేకున్నా ఎల్లప్పుడూ ప్రజల సేవకే అంకితం అని నాకు అభినందన సభ ఏర్పాటు చేసిన 18 వ వార్డు ఆత్మీయులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు రాజారామ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మల్లేశం, పి ఆర్ టి యు, రాష్ట్ర సహాయ అధ్యక్షులు రామకృష్ణ, పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుదేవ్,వెంకటేశ్వర ఆలయ బాద్యులు లక్ష్మణ్, వెంకటేశ్వర ఆలయ, నలంద విద్యాలయ బాద్యులు నాగులు, వినాయక కమిటీ బాద్యులు అత్తెల్లి రవి, విధ్యాకర్,సాయి మానస రవి, ఆశోక్, సంపత్,వార్డ్ మహిళా అధ్యక్షులు బాలమణి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు మమతా, వార్డ్ యూత్ అధ్యక్షులు వెంకటేష్, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సి సంతోష్, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు, ఆర్య వైశ్య నాయకులు, వార్డు ప్రముఖులు, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కమిటీ సభ్యులు, వివిధ రంగాల్లో పేరు పొందిన 18 వ వార్డు సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## 15 వ వార్డు లో రోడ్డుపై కృంగిన మోరి కల్వర్టుకు మరమ్మతుల పనులు ప్రారంభం

### -హార్షం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు

గజ్వేల్:30 జనవరి

(ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 15 వ వార్డులో మోరి కల్వర్టు కూలిపోవడంతో 15 వ వార్డ్ కాలనీ వాసులు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఇట్టి విషయము కాలనీవాసులు మున్సిపల్ అధికారుల దృష్టికి ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిన, ఎవరు పట్టించుకొక పోవడంతో దీన్ని గమనించిన అయ్యప్ప నగర్ కాలనీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, 15 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జంగం రమేష్ గౌడ్ ద్వారా మాజీ ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వారి యొక్క చెరువతో కాలనీ వాసులకు ఇబ్బంది కాకూడదని మోరి కల్వర్టు పని చేయడానికి పనులను గురువారం రోజు ప్రారంభించినారు. ఇట్టి పనులపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో అయ్యప్ప నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి మోతె వీరారెడ్డి, కోశాధికారి దుర్గం వేణు గోపాల్, సహాయ కోశాధికారి అలివేలు నారాయణ రెడ్డి, జంగం బలరాం గౌడ్, అభి, శరణప్ప, లు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే దృష్టికి రైతుల సమస్యలు

తుర్కపల్లి, జనవరి 30(ప్రజా కలం ప్రతినిధి)

తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామం నుండి రైతులు కెనాల్ వాటర్ వద్ద రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దృష్టికి గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ తీసుకొని వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన స్పందించి ఎనిమిది పైపులను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు . ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కలకుంట్ల శ్రీకాంత్ ,నాగాయపల్లి మల్లేష్, బూరుగు యాదగిరి ,గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ కుకుట్ల ఇస్తారి, జక్కుల వెంకటేశం ,జక్కుల కొమరయ్య, రుద్ర పాండు, రుద్ర కనకయ్య, రుద్ర మల్లయ్య ,రావుల వెంకటేశం పాల్గొన్నారు

## బాలికల విద్యతోనే సమాజాభివృద్ధి

తుర్కపల్లి, జనవరి 30(ప్రజాకలం ప్రతినిధి)

తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో




జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారిక కేంద్రం జిల్లా జెండర్ స్పెషలిస్ట్ నికిత, భార్గవి లు మాట్లాడుతూబాలికల విద్యతోనే సమాజాభివృద్ధి చెందుతుందని..బాలికలకు నెలసరి రుతుక్రమంలో వచ్చే సమస్యలు సంబంధించిన పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. అనంతరం సానిటరీ ఫ్యాట్స్ ను బాలికలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్, పిడి ధనలక్ష్మి,బాలికలు పాల్గొన్నారు




## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

ఇబ్రహీంపట్నం,జనవరి30(ప్రజా కలం )

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు సెంట్ పాల్స్ తుర్కయంజాల్ స్కూల్లో నిర్వహించిన అండర్ 14 అండర్ 17 క్రికెట్ లో లక్ష్య స్కూల్ తొర్రూర్ విద్యార్థులు అండర్ 14 మొదటి బహుమతి,అండర్ 17 రెండో బహుమతి గెలిచారు. ఈ సందర్భంగా కోచ్ సంతోష్ మాట్లాడుతూ.. మొదటి, రెండవ బహుమతులు తమ పాఠశాల విద్యార్థులు గెలవడం సంతోషించతగ్గ విషయమని అన్నారు. క్రీడలో మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదపడతాయని, పిల్లలందరూ క్రీడలలో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు పిల్లలను క్రీడలకు ప్రోత్సహించాలని కోరారు.గెలిచిన వారికి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు మెడల్స్,సర్టిఫికెట్ అందజేశారు.

## మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ కు ముంబై "వలసజీవుల బందు" డిమాండ్ పత్రం

ముంబై,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 30: తెలంగాణలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఉన్న భారత రాష్ట్ర సమితి మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ బుధవారం చైత్యభూమిని సందర్శించారు. ముంబై దాదర్లలో గల అంబేద్కర్ సమాధి సాక్షిగా పలు ఎస్సీ ఎస్టీ బీసీలకు చెందిన సంఘాలు మాజీమంత్రికి తమ గోడును వినిపించి, వారు ఎదుర్కొంటున్న సమస్యల్ని ఎం.టీ.బి.ఎఫ్ రాత పూర్వకంగా నివేదికిచ్చారు. అందులో "రైతుబందు" వలే "వలసజీవుల బందు" పథకం కోసం కృషి చేయాలి. కారోనా సాకుతో బంద్ చేసిన ముంబై ఎల్.టీ.టి నుంచి ఖాజీపేట్ వెళ్ళే "ఆనంద వన్" ఎక్స్ప్రెస్ తిరిగి ప్రారంభించాలి. అజంతా ఎక్స్ప్రెస్ మన్మాడ్ నుంచి ముంబైకి పొడగించాలి, నందిగ్రామ్ రైలును నాందేడ్ నుంచి ఖాజీపేట్ వరకు పొడగించాలి, నక్రేకల్ నార్కట్ పల్లి నుంచి బొరివలి ముంబైకి నడిచే టి.ఎస్.అర్.టి.సి బసులను తిరిగి ప్రారంభించాలి. ఎస్సీ ఎస్టీ బీసీలకు కులధ్రువ పత్రాలు సులభంగా పొందేటట్లు మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చించాలి. "లోకల్ నాన్ లోకల్" సమస్యల్ని పరిష్కరించాలి. ముంబైలో "తెలంగాణ కార్మిక భవనం" ఏర్పాటుకు అక్కడి ఇక్కడి ప్రభుత్వాలతో కృషి చేయాలని ముంబై తెలంగాణ బహుజన ఫోరం (ఎంటీబిఎఫ్) పేర డిమాండ్ పత్రం అందజేశారు. ఇందులో కురుమ సంఘం నేతలు బోరోలి శ్రీనివాస్, బట్టు శ్రీనివాస్, అనిల్ కురుమ, కార్మిక నేత రమేష్ చౌవల్, నరపాక లక్ష్మణ్, గోల్కొండ శంకర్ మహారాజ్, యాదవ సంఘం నేతలు పులిగిల్ల అశోక్ యాదవ్, బత్తుల లింగరాజు యాదవ్, రజక సంఘం నేత అక్కినపెల్లి దుర్గేష్, బంజారా జాతి నేత బందు రత్నావత్, రాజు గౌడ్, కె.సందీప్ నాయి, మూలనివాసి మాలజీ ఉన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా హామీలు నెరవేర్చకపోవడం సిగ్గుచేటు

### - మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించిన బీఆర్ఎస్ నాయకులు...



ఎల్లారెడ్డి జనవరి 30 ప్రజా కలం ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 426 లు అధికారంలోకి వచ్చినా కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని బిఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఈ మేరకు గురువారం వారు పట్టణంలోని గాంధీ చౌక్ లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి, ప్రస్తుతం వాటిని నెరవేర్చకపోవడం శోచనీయమన్నారు. మోసపూరిత హామీలతో కేవలం ఓట్ల కోసం ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చాక వాటిని మర్చిపోవ డం కాంగ్రెస్ పార్టీకే చెల్లిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేసేలా జ్ఞానోదయం ప్రసాదించాలని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షుడు అదిమూలం సతీష్ కుమార్, ఎల్లారెడ్డి, వెల్లుట్ల సొసైటీల చైర్మన్ లు ఎగుల నర్సింలు, పటేల్ సాయిలు, మునిసిపల్ సభ్యులు ఎరుకల సాయిలు, నాయకులు శ్రవణ్ కుమార్, నాగం సురేందర్, ఇమ్రాన్, నాగం రాజయ్య, రాము, బబ్లూ, కాశిరాం, దయాకర్, అబ్దుల్ అలీ, శివనంది, రవి, నెల్లి గోపాల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండ

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 30.

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు కొండంత అండగా నిలుస్తుందని రాయపోల్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పట్నం యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జీడిపల్లి జనార్దన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు రాయపోలు మండల పరిధిలోని మంతూర్ గ్రామానికి చెందిన మంకాల కల్యాణికి 22,500 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బందరం ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఈరమైన యాదగిరి, చందు బండారు సతీష్, కుంటి భిక్షపతి, కోతి నరసింహులు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆస్పత్రిలో విద్యార్థులను పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు....



ఎల్లారెడ్డి జనవరి 30 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజనం వికటించి అస్వస్థతకు గురైన విద్యార్థులను గురువారం బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్ గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి వైద్యులను సిబ్బందిని అడిగి తెలుసుకు న్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆయన వైద్యులను కోరారు. అలాగే మధ్యాహ్న భోజనం నాణ్యంగా అందించాలని, దీనిపై పాఠశాల ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకుడు పడమటి దయాకర్ ఉన్నారు.

# గద్దర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేద్దాం

## అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆస శ్రీరాములు



**సిద్దిపేట జిల్లా ప్రజా కలం ప్రతినిధి జనవరి 30.**

ప్రపంచ వాగ్గేయకారుడు తాత్విక వేత్త ప్రజాయుద్ధనౌక గద్దర్ 77 వ జయంతి ఉత్సవాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఈ వేడుకలను లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని అంబేద్కర్ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆస శ్రీరాములు అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 31 శుక్రవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించే జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గద్దర్ సామాజిక న్యాయం కోసం, అణగారుల వర్గాల ఆత్మగౌరవం కోసం అణచివేత, దోపిడి, బానిసత్వం, వెట్టి చాకిరి నిర్మూలన కోసం తన ఆట పాట మాట ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసిన వ్యక్తి గద్దర్ అన్నారు. భారత ప్రజల సాంస్కృతిక ఆటపాటలకు చైతన్యం కలిగించిన వ్యక్తిగా గత 50 సంవత్సరాలు అనేక రూపాలలో ప్రతి ఉద్యమాలకు ఊపిరి పోసిన వ్యక్తి అందరికీ ఆదర్శప్రాయుడు గద్దర్ అని అభిప్రాయపడ్డారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన రచనల ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేస్తే గద్దర్ తన ఆట పాట మాట ద్వారా ప్రజలను చైతన్యవంతం చేశారని చెప్పారు. సుమారు 15 సంవత్సరాలు పాటు భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని రాజ్యాంగానికి చిల్లులు పొడుస్తున్నారని ప్రభుత్వాలు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని రాజ్యాంగం భారతదేశ ప్రజల ప్రాథమిక హక్కుని, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గద్దర్ అన్న విస్తృతంగా ప్రచారం చేశారు. తాను స్వయంగా ఓటు హక్కు వినియోగించుకోవడంతోపాటు ప్రతి ఒక్కరూ తమ ఓటును వెయ్యాలని ఓట్ల విప్లవం రావాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి సమానమైన ఓటు హక్కు కల్పించారని దాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తన మాట పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేశారు. గద్దర్ పోరాట పటిమను నేటి యువతరానికి తెలియజేసి ప్రతి ఒక్కరు ముందుకు సాగే విధంగా ప్రచారం చేయవలసిన బాధ్యత అనుసరించవలసిన బాధ్యత ఉందని ఆస శ్రీరాములు పేర్కొన్నారు. అలాగే శుక్రవారం జరిగే గద్దర్ జయంతి ఉత్సవాలను గద్దర్ అభిమానులు, అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### - జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో ఎస్ఐ మహేష్

ఎల్లారెడ్డి జనవరి 30 ప్రజా కలం ప్రతినిధి : వాహన దారులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత



మాసోత్సవాల సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సూచించారు. అలాగే వాహనానికి సంబంధించిన పత్రాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మండలంలోని అన్నసాగర్ గ్రామ శివారులో ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రయాణిస్తున్న పలువురు వాహనదారులను ఆపి వారికి పుష్పాలు ఇచ్చి అభినందించారు. అలాగే ట్రాఫిక్ నియమ నిబంధనలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు కానిస్టేబుళ్లు, వాహనదారులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ వర్ధంతి నిర్వహించిన పోలీసులు

ఎల్లారెడ్డి జనవరి 30 ప్రజా కలం ప్రతినిధి : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో గురువారం ఎస్సై బొజ్జ మహేష్ ఆధ్వర్యంలో పోలీసులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఎస్సై తో పాటు పోలీసు కానిస్టేబుళ్లు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ



గంగారెడ్డి తో పాటు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# మోర్తాడ్ లో గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ దిష్టి బొమ్మ దహనం

**నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 30:**


నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం ఎన్.హెచ్ 63వ జాతీయ రహదారి పైన గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బహుజన నాయకులు మాట్లాడుతూ యుద్ధ నౌక పై పార్లమెంట్ ఎంపి బండి సంజయ్ గద్దర్ ఒక హంతకుడు గద్దర్ కు మేము పద్మశ్రీ అవార్డు ఇవ్వము అని అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ ను పార్లమెంటు నుండి బర్తరాఫ్ చేసి పార్టీ సభ్యత్వం నుండి తీసివేయాలని పార్లమెంట్ సభ్యత్వముకు తగిన వ్యక్తి కాదు. రౌడీలను,గూండాలను మనము పార్లమెంట్ గాని అసెంబ్లీ గాని పంపిస్తే ఇలాంటి సంఘటనలు రోజు జరుగుతూనే ఉంటాయి ఇప్పటికైనా బహుజనులు నిద్ర లేవాలి ఒక పాట ద్వారా ప్రజలను చైతన్యపరిచి ఒక పాట ద్వారా తెలంగాణను తెచ్చిన విప్లవ వీరుడు అన్నారు. తెలంగాణ వచ్చేందుకు నిద్ర యాగారాలు లేక నిరంతరం ఉద్యమాలు నడిపిన ఒక సూర్యుడిని అవమానించడం సినిమా వాళ్ళు మాకు పాటలు రాయు అంటే నేను డబ్బులు సంపాదించుకునేందుకు పుట్టలేదు సమాజంలో ప్రజలందరూ సమానులే అని నినదించిన గద్దర్ కు నివాళులర్పిస్తున్నాం అని అన్నారు . ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లూరి రాజారాం,ఉపాధ్యక్షులు జాంబవ చామర్, ప్రధాన కార్యదర్శి మామిడి గంగాధర్,ధర్మ సమాజ్ పార్టీ మోర్తాడ్ మండల అధ్యక్షులు ఉమేష్ మహారాజ్, అంబేద్కర్ యువజన సంఘం మోర్తాడ్ మండల అధ్యక్షులు అంగులీ మాలజీ, పులి శేఖర్ బండి సాగర్, బోడ గణేష్, మామిడి రాజేందర్, కుందేన రాజు,సిరికొండ భూమన్న తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య అమరవీరులకు ఘన నివాళులు

నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి)జనవరి 30:

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను స్మరించుకుంటూ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘన నివాళు



లర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గురువారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామనే సంకల్పాన్ని చాటుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# 2 నిమిషాలు మౌనం పాటించిన అదనపు డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)జనవరి 30 :

నిజామాబాద్ ఇంచార్జి పోలీస్ కమిషనర్ సింధు శర్మ, ఐపీఎస్ ఆదేశాల మేరకు గురువారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అదనపు డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ (అడ్మిన్) జి.బస్వా రెడ్డి ఆధ్వర్యంలో 2 నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు డిప్యూటి కమీషనర్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం మహనియులు తమ అమూల్యమైన ప్రాణాలను సైతం పణంగా పెట్టి ,పోరాడి ప్రాణ త్యాగం చేసి అసువులు బాసిన అమరవీరుల జ్ఞాపకార్థం కోసం స్మరించుకొనుటకు గాను 2 నిమిషాల మౌనం పాటించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంటులు, శంకర్, అమీద్ అబ్దుల్ బషీర్, వనజ రాణి, పోలీస్ కార్యాలయం సిబ్బంది, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది, సి.సి.ఆర్.బి, సి.ఐ. ఎస్.ఐ,సిబ్బంది, రిజర్వ్ ఇన్స్పెక్టర్, స్పెషల్ పార్టీ, మహిళా సిబ్బంది, హోమ్ గార్డ్ సిబ్బంది , తదితరులు హాజరయ్యారు.



# అభివృద్ధిపై ప్రశ్నిస్తే కేసులు పెడతారా

## - కార్పొరేటర్ రోజాదేవి రంగారావు

కూకట్ పల్లి, జనవరి 30, ప్రజా కలం ప్రతినిధి:

జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో అభివృద్ధి మరియు సమస్యల గురించి మేయర్ ను నిలదీసినందుకు మేయర్ సమాధానం చెప్పకుండా బిఆర్ఎస్ కార్పొరేటర్లు అందరినీ అరెస్టు చేయించి రాంగోపాల్ పేట పోలీస్ స్టేషన్ కు తరలించిన మేయర్ గద్వాల విజయలక్ష్మి. ఈ సందర్భంగా కూకట్ పల్లి వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి మాట్లాడుతూ మేయర్ గద్వాల విజయలక్ష్మి బిఆర్ఎస్ పార్టీ ద్వారా ఎన్నికై అధికార పార్టీలో ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీలో జాయిన్ అయి ఈరోజు



మమ్మల్ని సస్పెండ్ చేయడం ఆమెకు తగదని, కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన తర్వాత మేయర్ గా పార్టీ మారి ఈ 14 నెలల కాలంలో జిహెచ్ఎంసి అభివృద్ధి గురించి ఎన్ని కోట్ల రూపాయలు మంజూరు చేశారని ప్రశ్నించారు.

గత 14 నెలల కాలంలో స్ట్రీట్ లైట్స్ రాకపోవడం ,శానిటేషన్ సరిగా చేయకపోవడం, కొత్తగా అభివృద్ధికి నిధులు మంజూరు చేయకపోవడం ఇలాంటి దారుణ పరిస్థితిలు జిహెచ్ఎంసి ఏర్పడినప్పటి నుండి ఎప్పుడు లేవని బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు జిహెచ్ఎంసి కి శానిటేషన్ విషయంలో ఎన్నో అవార్డులు వచ్చాయని, నాళాలు కానీ వంతెనలు గాని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఇప్పటికైనా సమస్యలపై చర్చించి బడ్జెట్ మీటింగ్ పెట్టాలని అడిగినందుకు సస్పెండ్ చేసి అరెస్టు చేయడం కాంగ్రెస్ పార్టీ కక్షపూరితంగా వ్యవహరిస్తుందని అన్నారు.

# చెబర్తి లో మహాత్మా గాంధీకి ఘన నివాళి

## మహాత్మా గాంధీ చిరస్మరణీయుడు -రాందాస్ గౌడ్



**గజ్వేల్ నియోజకవర్గం: 30 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )**

మహాత్మా గాంధీ చిరస్మరణీయుడు అని వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్ అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం గజ్వేల్ నియోజకవర్గం లోని మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో గ్రామపంచాయతీ తాజా మాజీ పాలకవర్గం, సారధి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్త ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమా లలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాందాస్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ అశోక్, తాజా మాజీ ఉప సర్పంచ్ స్వామి, ఎమ్మార్పీస్ రాష్ట్ర నాయకుడు జాలని యాదగిరి,

సిద్దిపేట జిల్లా స్వేరోస్ నెట్వర్క్ అధ్యక్షులు చిన్ని కృష్ణ మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి, మాట్లాడు తూ భారత దేశానికి శాంతి యుత మార్గంగా స్వాతంత్రం రావడానికి ముఖ్య భూమిక పోషించిన మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ సిద్దేశ్వర్, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం నర్సింలు సార్, మాజీ కో అప్షన్ సభ్యుడు నయిం షరీఫ్, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బబ్బురి రాములు గౌడ్, మాజీ ఫ్యాక్స్ డైరెక్టర్ సంజీవ్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గ్యార మల్లేశం, జయరాం, తోట బాలకృష్ణ, గంధమల్ల తిరుపతి, తోట ఆంజనేయులు, సత్యం, నరేష్, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు


# మహాత్మా... బూటకపు హామీలతో ప్రజలను మోసం చేస్తున్న ఈ కాంగ్రెస్ పాలకులకు సద్బుద్ధిని ప్రసాదించు: ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ.

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

తెలంగాణలోని అమాయక ప్రజలను 420 బూటకపు హామీలతో మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేటికీ 420 రోజులు పూర్తయినందున ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా ఈ పాలకులకు బుద్ధిని ప్రసాదించు మహాత్మ అంటూ.... బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు బిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో గురువారం జీడిమెట్ల గ్రామ చౌరస్తా వద్ద నిర్వహించిన మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేత కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, నాయకులు, కార్యకర్తలతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... అధికారమే లక్ష్యంగా, ప్రజలు ఏమైపోతే మాకేంటి అనే రీతిలో అమలుకు సాధ్యం కానీ హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అభయహస్తం అంటూ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే తెలంగాణ ప్రజల పాలిట బస్మాసుర హస్తంగా కాంగ్రెస్ పాలన తయారయింది. బతుకమ్మ చీరలతో తెలంగాణ ఆడపడుచులకు గౌరవం కల్పిస్తూనే, మరోపక్క చేనేత కార్మికుల సంక్షేమ నాయకుడిగా కెసిఆర్ నిలిస్తే.... ఈ పాలకులు మాత్రం బతుకమ్మ చీరల పంపిణీని బంద్ చేసి 30 మంది చేనేత కార్మికుల ఆత్మహత్యలతో నేతన్నల పాలిట యమకింకరులుగా మారారని తెలిపారు. మూసీ ప్రక్షాళన అంటూ పేద ప్రజలు ఎంతో ఇష్టంగా కట్టుకున్న ఇండ్లను కూల్చివేస్తూనే



అభివృద్ధి పేరుతో తెలంగాణ ప్రజలను సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు అదే మూసీలో కలపడం ఖాయం, మార్పు పేరుతో అమాయక ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకుల్లారా.... మీ అనాలోచిత నిర్ణయాలతో గత 420 రోజుల మీ పాలనలో వందమంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకోవడమేనా మీరు కోరుకున్న ఈ మార్పు. ఇదేనా మీరు చూపిస్తామన్న అసలైన మార్పు. గురుకులాలలో పౌష్టికాహారాన్ని అందిస్తూ ఉన్నత చదువులు అభ్యసించాలన్న నిరుపేద విద్యార్థుల కలను నెరవేర్చిన ఘనత మాదన్నారు. పురుగులన్నంతో 55మంది విద్యార్థులను పొట్టన పెట్టుకున్న ఘనకీర్తి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతే దేశానికి వెన్నుముక అని నమ్మి గత పాలకుల పాలనలో దండగగా మారిన వ్యవసాయాన్ని మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలతో పండగగా మార్చిన గొప్ప దార్శనికులు, తెలంగాణ రాష్ట్ర సాధకులు కెసిఆర్, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అధికారమే లక్ష్యంగా మేము అధికారంలోకి వస్తే రైతు భరోసాకు 15 వేలు, రైతు కూలీలకు 12 వేలు ఇస్తామని రైతులను నమ్మించి గొంతు కోసిందన్నారు. రైతు భరోసాను పెంచే విషయం పక్కకు పెడితే ఉన్న 12 వేలకు అర్హతల పేరిట అడ్డగోలు కొర్రీలను పెడుతూ ఒకసారి సంక్రాంతి, మరోసారి జనవరి 26, ఇంకొకసారి మార్చి 31 అంటూ రైతులను బూటకపు మాటలతో మోసం చేస్తున్నారే తప్పా రైతు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుంది అన్న నమ్మకం రైతన్నకు ఇసుమంతైనా లేదన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పేరుతో మరో కొత్త నాటకానికి తెర లేపుతూ ఇదొక చారిత్రాత్మక కార్యక్రమం, గతంలో ఎప్పుడూ లేదు అనే విధంగా చెబుతున్న ముఖ్యమంత్రి భావదారిద్రాన్నీ తెలంగాణ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. 2021 లోనే మా కేసీఆర్ ప్రభుత్వం, గరిష్టంగా కుటుంబానికి 20 కిలోలు అన్న పరిమితిని ఎత్తివేసి ఒక్కొక్క రికి ఆరు కిలోల లెక్కన ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి రేషన్ ను అందజేశా మన్నారు. ఈ కాంగ్రెస్ పాలకులు మాత్రం గ్రామసభలు, వార్డు సభల పేరుతో నానా హైరాన చేస్తూ జాబితాలను ప్రకటిస్తూ మరో సారి తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అసలు వాళ్లు వెల్లడించే జాబితా అర్హుల జాబితానా...? దరఖాస్తుదా రుల జాబితానా...? అనేది వారికే స్పష్టం లేదు. సంక్షేమ పథకాల విషయంలో మంత్రుల మాట ఎవరికి వారే... యమునా తీరే అన్నట్టుగా తయారైంది. ప్రభుత్వం సంక్షేమం విషయంలో తెలంగాణ ప్రజలను మోసం చేయకుండా ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఆడలేక గజ్జులు బాలేవు అన్నట్టుగా మీకు పాలన చేతకాక బిఆర్ఎస్ పార్టీపై నిందలు వేయడం సరికాదు. మహాత్మా గాంధీ పేరుతో గద్దెనెక్కిన ఈ డూప్లికేట్ గాంధీలకు, దద్దమ్మ కాంగ్రెస్ సర్కారుకు 420 హామీలు అమలు చేసే విధంగా ఆ మహాత్ముడు మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరుకుంటున్నమని వివరించారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్ , పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, బిఆర్ఎస్వి ప్రెసిడెంట్ దండుగుల అఖిల్, ఉపాధ్యక్షులు కొర్ర ప్రవీణ్ నాయక్, మహేష్, రతన్, రవి కిరణ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# జగదాంబ అమ్మవారి సేవలో జనహృదయనేత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

129 – సూరారం డివిజన్ న్యూ శివాలయనగర్ లోని శ్రీశ్రీశ్రీ జగదాంబ దేవి సేవాలాల్ మహారాజ్, రామ్ రావ్ మహారాజ్ మందిర 18వ వార్షికోత్సవ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, శేఖర్ మహారాజ్ ముఖ్య అతిథులుగా హాజరై జగదాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ....జగదాంబ అమ్మవారి దయతో ప్రజలంతా పిల్లాపాపలతో సంతోషంగా ఉండాలని అన్నారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేగా నన్ను ఆశీర్వదించి అఖండ మెజారిటీతో గెలిపించిన బంజారా సోదరులకు ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, నాయకులు మన్నె బాలేష్, దొడ్ల ఆంజనేయులు, సూరారం డివిజన్ బంజారా ప్రెసిడెంట్ గోపాల్ నాయక్, ఆలయ పూజారి దుర్గాదాస్ మహారాజ్, ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మణ్ పవార్, శంకర్ పవార్, ఛత్రు నాయక్, బాల్ సింగ్ పవార్, రాజునాయక్, ప్రసాద్ నాయక్, సీరాలాల్, విఠల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ ముత్యాలమ్మ దేవి నాల్గవ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సుచిత్ర, హెచ్.ఎ.ఎల్, రాఘవేంద్ర కాలనీలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ ముత్యాలమ్మ దేవి నాల్గవ వార్షికోత్సవంలో పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈసందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ ముత్యాలమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ౧ అనంతరం అమ్మవారి సన్నిధిలో వేద పండితుల ఆశీస్సులు తీసుకున్నారు... ౧ అన్నదాన కార్యక్రమంలో వారి చేతుల మీదుగా భక్తులకు వడ్డించారు.. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కుంట సిద్ధి రాములు,జనరల్ సెక్రెటరీ తోకల నగేష్ రెడ్డి, ఆచార్యులు, బాలప్ప, బేక్ శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, పుల్లంరాజు గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు...

# మహాత్ముడి బాటలో ప్రతి ఒక్కరూ నడవాలి



మల్కాజిగిరి,జనవరి30, (ప్రజా కలం ప్రతినిధి):

ప్రతి ఒక్కరూ మహాత్ముడి బాటలో నడవాలని మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి పిలుపునిచ్చారు.గాంధీ వర్ధంతిని నాచారంలో ఎస్ఎస్ఎస్ యువ సేన మరియు మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాజి సైనికుడు మామిడాల సంతోష్ రెడ్డి మాట్లాడుతూ మహాత్ముడి ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని,గాంధీజీ చూపిన అహింసా మార్గంలో అంతా నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాచారం డివిజన్ ప్రెసిడెంట్ బండారం శ్రీకాంత్, సీనియర్ నాయకులు గుంటుక కృష్ణా రెడ్డి, మామిడాల రాజా రెడ్డి, హెచ్ ఆర్ మోహన్,కాంగ్రెస్ పార్టీ నేతలు నూతలకంటి రాజు, రాకేష్,గడ్డ క్రాంతి కిషోర్, అబ్రహం,జావీద్,లీలావతి ఎస్ ఎస్ ఎస్ యువసేన సభ్యులు కిషోర్ రెడ్డి, రమాకాంత్ లోకే,మహేష్, ఆలేటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముడి ఘన నివాళి

కూకట్ పల్లి, జనవరి 30, ప్రజా కలం ప్రతినిధి:

శాంతి అహింసలనే ఆయుధాలుగా చేసుకొని దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధి మొత్తం భారతదేశానికే జాతిపితగా మారారని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి



రమేష్ పేర్కొన్నారు. గాంధీజీ వర్ధంతి సందర్భంగా బాలా నగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్ముడి ఫోటోకు రమేష్ స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో గాంధీజీ పాత్ర మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అద్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్ సి సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ సాయిబాబా ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి గురువారం రోజున నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని తెలిపారు. నిరంతరం అన్నదానంతో ఆకలి తీర్చే బాధ్యత తీసుకున్న మీ అందరికీ అభినందనలు అన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుధీర్ రెడ్డి, అరవింద్ నాయుడు, రాములు నాయక్, ఇంద్రజిత్, సల్మాన్ రాజ్, రంగయ్య, మల్లికార్జున్, రవీందర్, తులసిదాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఆరు గ్యారెంటీలు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## కార్పొరేటర్ మేకల సునీత యాదవ్



మల్కాజిగిరి,జనవరి30, (ప్రజా కలం ప్రతినిధి)

గాంధీ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఇందిరా నెహ్రూ నగర్ లోగల మహాత్మా గాంధీ విగ్రహానికి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మరియు బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యాలరీలు ఇస్తానని అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు క్యారెంటీలను ప్రజలకు ఇవ్వకుండా విస్మయించింది అని తెలిపారు.ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి ప్రభుత్వ వైఫల్యాల పైన వినతిపత్రం సమర్పించారు.

# అక్షయ్ సీడ్స్ కళింగ టమాట క్షేత్ర ప్రదర్శన

గజ్వేల్: 30 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర రైతు సేవ కేంద్రం ప్రొప్రైటర్ గోలి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం జాలిగామ గ్రామంలో అక్షయ్ సీడ్స్ వారి టమాట కళింగ రకంపై జి.స్వామి వ్యవసాయ పొలంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. అక్షయ్ సీడ్స్ కంపెనీ ప్రతినిధి సుమిత్ మాట్లాడుతూ అక్షయ్ సీడ్స్ వారి టమాట అను రకం కాపు ఏపుగా దగ్గర, దగ్గరగా వచ్చి కాయ బరువుగా ఉండి, కాయ రవాణాకు అనుకూలంగా ఉండడమే కాకుండా అధిక దిగుబడి రావడం జరుగుతుందని తెలియజేశారు. రైతు స్వామి మాట్లాడుతూ, అక్షయ్ సీడ్స్ వారి టమాట కళింగ తక్కువ రోజులలో కోతకు వచ్చి, ఆకర్షణీయమైన రంగుని ఆకారాన్ని కలిగి, మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. మార్కెట్లో ఉన్న ఇతర కంపెనీ టమాటల కంటే అక్షయ్ సీడ్స్ వారి కళింగ టమాట అధిక దిగుబడును రావడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ కర్ణాకర్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.





# చౌళ్ళగూడెం పాఠశాల లో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

అడ్డగూడూరు/జనవరి30( ప్రజాకలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా చౌళ్ళగూడెం(వెల్దేవి)పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పి. జానయ్య ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వేడులలో ప్రధానోపాధ్యాయుడు పి జానయ్య,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలను పాటించి గమ్య స్థానాలు చేరుకోవాలి

## -18 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు.

## తొగుట సిఐ షేక్ లతీఫ్.

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 30.

వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని తొగుట సిఐ షేక్ లతీఫ్, రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో రోడ్డు భద్రత వారోత్సవాలు ముగింపు సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జాతీయ భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఆటో డ్రైవర్లు ఆర్టీవో జారీచేసిన చట్ట ప్రకారమే వాహనాల్లో పరిమితికిమించి ప్రయాణికులను ఎక్కించవద్దని, డ్రైవర్ ముందు సీటులో కుడి ఎడమ పక్కన ఎవరిని కూర్చోపెట్టరాదని తెలిపినారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, అర్.సి. ఇన్సూరెన్స్, పొల్యూషన్ పత్రలు కలిగివుండాలని, వాహనానికి సంబందించిన సర్టిఫికెట్లు లేకుండా ఎవరైనా వాహనం నడిపితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటోలను రోడ్డుపై నిలపడం వల్ల ఇతర వాహనాలు రోడ్డుపై నిలిచి ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. 18 సంవత్సరాలలోపు పిల్లలు వాహనాలు నడపరాదని, అలా నడిపితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సెల్ ఫోన్ లో మాట్లాడుతూ ఆటోలో పెద్ద శబ్దంతో మ్యూజిక్ పెట్టుకొని ప్రయాణించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎవరైనా సెల్ ఫోనులో మాట్లాడుతూ వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్



ధరించాలన్నారు. రాంగ్ రూట్ లో ప్రయాణించడం వల్ల ట్రాఫిక్ సమస్యతో పాటు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్న వారికి జరిమానా విధిస్తామని, ఆటో ముందు సీట్లో డ్రైవర్ పక్కన ఎవరినైనా కూర్చున్నపెట్టుకున్నచో ఈ-చాలన్ ద్వారా జరిమానా విధిస్తామని తెలిపినారు. విద్యార్థులు ఉన్నతంగా ఉన్నత ఆశయాలతో చదువుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలపై మీ తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఎస్ఐ రఘుపతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రవీందర్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కిష్టారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నవీన్ గౌడ్, కనకయ్య, పోలీస్ సిబ్బంది, గ్రామ యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రజాయుద్ధ నౌక గద్దర్ జయంతి వేడుకలు

## ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

## 64 రకాల ఆర్ట్స్ క్రాఫ్ట్ లో సత్తాచాటిన విద్యార్థులు

కంటోన్మెంట్ జనవరి 30 ప్రజాకలం ప్రతినిధి

విద్యార్థులను మొబైల్,టీవీలకు దూరం పెట్టాలంటే ఆర్ట్స్ క్రాఫ్ట్ వారికి పరిచయం చేయాల్సిన అవసరం ఉందని మహాబోధి విద్యాలయం నిర్వాహకులు వెన్నెల గద్దరు పిలుపునిచ్చారు. దివంగత ప్రజాయుద్ధ నౌక గద్దర్ జయంతి సందర్భంగా మహా బోది విద్యాలయలో జయంతి వేడుకలను నిర్వహించారు. కంటోన్మెంట్ నియోజికవర్గం వెంకటాపురం రోడ్డులోని మహా బోదివిద్యాలయలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ



సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన ఆర్ట్స్, క్రాఫ్ట్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మరోవైపు విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, ఆర్ట్స్ , క్రాఫ్ట్ లను కూడా రాణించేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఆర్ట్స్ తో పిల్లల్లో సృజిమాత్మకత పెరుగుతుందని, వారి మేదస్సు చురుకుగా పనిచేసేందుకు దోహదపడనుందని వివరణ ఇచ్చారు. కంప్యూటర్ యుగంలో ఆర్ట్స్,క్రాఫ్ట్ కు డిమాండ్ తగ్గలేదని వివరణ ఇచ్చారు. అందులో భాగంగా గద్దర్ తన ఆట,పాటతో తెలంగాణ ప్రజలుతోపాటు ప్రపంచాన్ని తనతట్టు తిప్పుకున్నారని ఆ సందర్భంగా స్పష్టం చేశారు. విద్యార్థులు సైతం ఆటపాటల్లో రాణిస్తే వారి భవిష్యత్తు బంగారు బాటులు వేసినవారవుతామన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాద్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

# రోహిత్ చౌదరి నిబద్ధతగల నేత

- ఢిల్లీ సార్వత్రిక ఎన్నికల్లో బీపీ నాయక్ ప్రచారం
- దేశ రాజధాని అయిన ఢిల్లీ ఈరోజు యాచించే స్థితిలో ఉంది.
- ఢిల్లీకి పూర్వ వైభవం రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావాలి.
- నరేంద్ర మోడీ, కేజ్రీవాల్ అబద్దాలు అందంగా చెప్పడంలో దిట్ట.
- ఢిల్లీని గాడిలో పెట్టడం, అభివృద్ధి చేయడమే లక్ష్యం, ఇది రాహుల్ గాంధీ గ్యారెంటీ.
- ఢిల్లీ ప్రజల ఆయుషు సగటున 12 సంవత్సరాల తగ్గుతుంది.
- ఢిల్లీ ప్రజలు ఆలోచించి ఓటు వేయండి: బీపీ నాయక్



న్యూఢిల్లీ/బోనకల్ జనవరి 30 (ప్రజాకలం ప్రతినిధి):

కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి రోహిత్ చౌదరి నాంగులోయి నియోజకవర్గము నుండి పోటీ చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. శ్రీ రోహిత్ చౌదరి విజయాన్ని కాంక్షిస్తూ మద్దతుగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బీపీ నాయక్ గురువారం నిహాల్ విహార్ ప్రాంతంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలను ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఢిల్లీ నేడు యాచించే స్థాయికి దిగజారి పోవడం నిజంగా బాధాకరమని వ్యక్తపరిచారు. త్రాగడానికి స్వచ్ఛమైన నీరు లేక పొరుగు రాష్ట్రాల నుండి యాచిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతుందని ఆయన అన్నారు. ఢిల్లీ పట్టణానికి షీలా దీక్షిత్ సమయంలో అత్యంత ఆదరణ పేరు ప్రఖ్యాతలు వచ్చాయని తిరిగి ఢిల్లీ పునర్ వైభవాన్ని తీసుకురావడం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఇది సరైన సమయమని కార్యకర్తలందరూ నిబద్ధతతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావాలని పిలుపునిచ్చారు. మోసపూరిత వాగ్దానాలు చేయడంలో నరేంద్ర మోడీ, కేజ్రీవాలు కవల పిల్లల వలే పోటీ పడుతున్నా రని, ప్రజా అవసరాలు, అభివృద్ధిని మరిచి బూటకపు వాగ్దానాలు ఇవ్వడంలో ముందున్నా రని ఎద్దేవా చేశారు. ఢిల్లీ దేశానికి రాజధాని కాక ఒక ప్రత్యేకమైన రాష్ట్రంగా సరైన గుర్తింపు లేదని ఆయన ఆవేదనకు వెల్లడించా రు. ఢిల్లీ ప్రజలు పెరిగిన కాలుష్యం కారణంగా సగటున 10 నుండి 12 సంవత్సరాల ఆయుష్ ను కోల్పోతున్నారని. కాలుష్యాన్ని నివారించడంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం రెండు విఫలమయ్యాయని. ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని ఇవ్వడానికి దీర్ఘకాలిక ప్రణాళికలు గత దశాబ్ద కాలంగా ఏమీ జరగలేదని, కోటి ఉద్యోగాలు ఇస్తామన్న నరేంద్ర మోడీ, నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు అని కేజ్రీవాల్ తప్పుడు వాగ్దానాలతో నిరుద్యోగుల మనోభావాలతో ఆటలాడుతున్నారని, ఇలాంటివారిని తప్పకుండా ఓడించాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ, కేజ్రీవాల్ ఇద్దరూ రిజర్వేషన్లకు వ్యతిరేకమని, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని నినాదానికి వ్యతిరేకమని, అట్టడుగున జీవిస్తున్న పేదలకు, మైనార్టీలకు, పీడిత వర్గాల ప్రజలకు వ్యతిరేకమని. నరేంద్ర మోడీ, కేజ్రీవాల్ నిర్ణయాలు అంబానీ ఆదానీలు లాంటి ధనవం తులను ధనవంతులుగా చేయడమే, పేదలను అత్యంత పేదలుగా మార్చడమే వాళ్ళ ధ్యేయమని అన్నారు. శ్రీ రాహుల్ గాంధీ నిబద్ధతగల నాయకుడని చెప్పిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే, కులగణన చేసి ప్రజల పట్ల అంకితభావాన్ని నిరూపించారని అన్నారు. నరేంద్ర మోడీ, కేజ్రీవాల్ వారి కుర్చీలను కాపాడుకోవడం కోసమే రాజకీయాలు చేస్తున్నారని దుయపడ్డారు.

ఢిల్లీ ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని, కాంగ్రెస్ పార్టీకి మరల అవకాశాన్ని ఇవ్వాలని అభ్యర్థించారు. శ్రీ రోహిత్ చౌదరి ఒక నిబద్ధత గల నాయకుడని, నాంగులోయి ప్రజల బాధలు తెలిసిన వ్యక్తిగా, అనేక సమస్యలకు ఒకే ఒక్క జవాబుగా రోహిత్ చౌదరి ఉన్నారని. నాంగ్లోయి ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే, ప్రజలందరికీ స్వచ్ఛమైన నీరు అందాలంటే, మౌలిక సదుపాయాలు సక్రమంగా జరగాలంటే, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలంటే, పట్టణం అభివృద్ధి చెందాలంటే, మహిళలకు మేలు జరగాలంటే, ఉద్యోగాలు రావాలంటే రోహిత్ చౌదరి లాంటి వారు కచ్చితంగా గెలవాలి వారిని గెలిపించాలని రెండు చేతులు జోడించి అభ్యర్థించారు. రాష్ట్రాన్ని ద్వేషం పేరుతో, నాటకాల పేరుతో ధ్వంసం చేసేవారు ఒకవైపు అని, రాష్ట్రాన్ని పూర్వ వైభవం తీసుకురావాలని అభివృద్ధి చేయాలన్న కాంగ్రెస్ మరోవైపు అని. ప్రజలు ఆలోచన చేసి కాంగ్రెస్ వైపే నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదిగ జాతికే గర్వకారణం మంద కృష్ణ మాదిగ

## అణగారిన బిడ్డల గొంతుక,సిద్ధాంతం, ఆశయం కోసం పోరాడిన యోదుడు :ఎంపీ ఈటల రాజేందర్

**సోమాజిగూడ జనవరి 30 ప్రజాకలం ప్రతినిధి**

లక్ష్య సాధనలో ఎన్ని అవాంతరాలు, ఒడిదొడుకులు ఎదురైనా వెనతిరుగని యోదుడు. అనుకున్నది సాధించాలన్న తపన ఆయనలో కనిపిస్తుంది. తాను ఒక వ్యకిగా మాత్రమే కనిపించినా ఆయన వెనకాల లక్షలాది మంది గొంతులు, చేతులు అండగా నిలిచాయి. 30ఏళ్లుగు జాతికోసం పోరాటం చేస్తున్నారు. ఆశయ సాధనలో ఎదురైన సవాళ్లను స్వీకరించి వాటి నుంచి పరిష్కారం చేసుకుంటు ముందుకు సాగారు. అసమానతలను సైతం లెక్కచేయకుండా తన ఆశయం కోసం పోరాటం చేస్తూనే జీవితాన్ని జాతికోసం అంకితం చేశారు. అనుకున్నది సాధించే వరకు వెనక్కి తిరిగి చూడని జాతి ముద్దుబిడ్డ, ఆయనే మంద కృష్ణమాదిగి.

**ముప్పై ఏళ్ల శాంతియుత పోరాటం**

30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ప్రాణాలు అర్పించమే తెలుసని, మరొకరి ప్రాణాలకు చీమకుట్టకుండా ఉద్యమాన్ని నడిపి చరిత్ర పుటల్లో నిలిచారు. ఆయన చేసిన పోరాటంతో దేశంలో ఉన్న మాదిగలకు ఐక్యం చేసిన ఒక్కతాటిపైకి తీసుకువచ్చారు. రాజ్యాంగం అందించిన పలాలను జనాభాప్రాతిపదికన అందరికి అందించాలన్న అంశాన్ని తెరమీదికి తీసుకువచ్చారు. ఆయన పోరాటన్ని గుర్తించిన



కేంద్ర ప్రభుత్వం మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డును ప్రకటించింది. అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా శాలువాను కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మాదిగ జాతి కృషిని ఈటల కొనియాడారు. రక్తాన్ని చెమటగా మార్చి దేశానికి అన్నంపెట్టి ప్రజలకు అండగా నిలిచిన జాతిని గుర్తు చేశారు.

**జాతి కోసం శక్తివంచన లేని పోరాటం**

శక్తినంతా ధారపోసిన జాతని, సంపదను సృష్టించి అన్నిటికీ దూరమైన జాతి మాదిగలన్నారు. చివరికి అణచివేతకు గురైన జాతి కూడా మాదిగే అన్నారు. అటువంటి జాతిని ఉన్నత స్థాయికి తీసుకురావాలని కృతనిశ్చయంతో మంద కృష్ణ ముందుకు సాగారని వివరించారు. నమ్ముకున్న జాతిని, నమ్ముకున్న ఆశయాన్ని గమ్యాన్ని ముద్దాడే వరకు ఎన్ని నిర్బంధాలు పెట్టినా వెరవని వ్యక్తి మందకృష్ణ మాదిగని పేర్కొన్నారు. ఉద్యమాన్ని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తించారనని తెలిపారు. ఈ సందర్భంగా భారత దేశ అత్యున్నత పురస్కారం పద్మశ్రీ ను ప్రకటించారని స్పష్టం చేశారు. జాతి గౌరవం ఐక్యత నిలబెట్టారు. జాతికోసం సుదీర్ఘంగా నెల్సన్ మండేలా ఏవిధంగా పోరాటం చేశారో అదే విధానంలో మందకృష్ణ కొట్లాడారని పేర్కొన్నారు. మందకృష్ణ అణగారిన బిడ్డల గొంతుకయ్యారని,జాతి గౌరవం నిలబెట్టారని, జాతికే గర్వకారణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు, రాజకీయ నేతలు, తదిరులు పాల్గొన్నారు.

## జర్నలిజం వృత్తిని అపవిత్రం చేస్తే

# ఊరుకునేది లేదు

- టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఖాజా విరాహత్ అలీ హెచ్చరిక





గజ్వేల్ 30 జనవరి (ప్రజా కలం ప్రతినిధి )

సమాజ జ్ఞానం, జర్నలిజం విలువల పట్ల అవగాహనా లేకుండా, జర్నలిస్టుల పేరుతో సంచరిస్తూ, దోపిడికి పాల్పడుతూ పవిత్రమైన జర్నలిజం వృత్తికి మచ్చ తెస్తున్న నకిలీ ముఠాలకు తగినరీతిలో బుద్ధి చెప్పక తప్పదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు ఖాజావిరాహత్ అలీ హెచ్చరించారు. గురువారం నాడు గజ్వేల్ ప్రెస్ క్లబ్ లో జరిగిన గజ్వేల్ నియోజకవర్గ జర్నలిస్టుల సమావేశం, యూనియన్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి విరాహాత్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఇటీవల కాలంలో జర్నలిస్టుల పేరుతో కొన్ని అసాంఘిక శక్తుల ఆగడాలు మితిమీరి పోతున్నాయని, ప్రజలను, అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తూ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి ముఠాల కదలికలపై తమ సంఘం కన్నేసి పెట్టిందని, ప్రజాకోర్టులో వారికి శిక్ష పడేలా చర్యలు చేపడుతున్నట్లు విరాహత్ అలీ స్పష్టం చేశారు. సుదీర్ఘ సామాజిక చరిత్ర కలిగి ఉన్న గజ్వేల్ ప్రెస్ క్లబ్ ను స్థాపించి 25 యేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా రజతోత్సవాలు జరిపేందుకు నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి టీయూడబ్ల్యూజే అవిశ్రాంతంగా కృషి చేస్తుందన్నారు. ప్రధాన సమస్యలైన ఇంటి స్థలాలు, ఇండ్లు, ఆరోగ్య పథకం, అక్రెడిటేషన్ కార్డుల మంజూరీ తదితర సంక్షేమ చర్యల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎన్నెల్లి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది 420 హామీలు

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నగేష్ ముదిరాజ్

హైదరాబాద్,జనవరి30, (ప్రజా కలం ప్రతినిధి)

మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా,ముషీరాబాద్ గాంధీ నగర్ లలో బి



ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నాగేష్ ముదిరాజ్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో.. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా, కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు పూర్తి చేయనందుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీ నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ నాయకులు నాగ సాయి, శ్రీహరి,సురేష్,శ్రీనివాస్,కానయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఐఈపీఐడి లో 30వ స్పెషల్ ఎంప్లాయిస్ మీట్

## మనోధైర్యంతో జీవితంలో ఎదుగుతున్న ఛాలెంజ్ పీపుల్

## నియామక పత్రాలు అందించిన గవర్నర్ జిష్ణ దేవ్ వర్మ

**కాంటోన్మెంట్ జనవరి 30 ప్రజాకలం**

చాలెంజ్ పీపుల్ అన్ని రంగాల్లో రాణిస్తే ఆర్థికంగా ఇదిగొచ్చని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ స్పష్టం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గం బోయినపల్లిలోని ఎన్ ఐ ఈ పి ఐ డి ఏర్పాటుచేసిన 30వ స్పెషల్ ఎంప్లాయిస్ నేషనల్ మీట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చాలెంజ్ పీపుల్స్ ఆగి ఉన్న సృజనాత్మకతను చూసిన ఆయన ఆశ్చర్యపోయారు. సాధారణ ప్రజలు ఏ విధంగ పనిచేయగలరో అదే విధానంగా చాలెంజ్ పీపుల్స్ కూడా పనిచేయగలరని కొనియాడారు. ఈరెండు రోజుల పాటు జరిగిన కార్యక్రమంలో మొదటి రోజు జాబ్ ఫెయిర్,ఎబిలిటీ ఫెయిర్,సక్సెస్ స్టోరీ ఇలా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. జాబ్ ఫెయిర్ లో ఎంపికైన వారికి నియామక పత్రాలను అందించారు. ప్రధాని మోడీ సాబ్ కా సాస్,సాబ్ కా వికాస్ పేరు తో ప్రతి ఒక్కరు ఎదగాలని ప్రత్యేక కార్యక్రమం చేపట్టారని, దివ్యంగులు ఎదిగేందుకు ఈ కార్యక్రమం దోహద పడుతుందన్నారు. మానసిక దృఢత్వంతో జీవితాన్ని కొనసాగించాలని, ఆర్థిక సవాలంబన




వైపు సాగాలని సూచించారు. 220 మందికి శిక్షణ అందిచగా అందరికి ఉపాధి లభించిందని డైరెక్టర్ రామ్ కుమార్ తెలిపారు. సాధారణ వ్యక్తులకు దీటుగా పని చేస్తారని స్పష్టం చేశారు. సీఎస్సార్, ఎస్ ఆర్డి,సీ పీ,ఆర్టీజంలో ఉపాధి కల్పిస్తున్నాం అన్నారు. సెల్ఫ్ ఎంప్లాయి కోసం మహిళలకు కంప్యూటర్ విభాగంలో శిక్షణ కలిపించి ఉపాధి అందిస్తున్నామని పేర్కొన్నారు. దివ్యంగులు,ఛాలెంజ్ పెపుల్ కు ట్రై సైకిల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ రెడ్డి,శ్రీనివాస్,గణేష్ ,శేఖర్ తది తరులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com